ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త


epaper.vaartha.com WWW.VAARTHA.COM

PUBLISHED FROM KADAPA, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

కడప : fb.com/vaartha

23-11-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 293, పేజీలు : 10+4 వెల : 6.50

**విశాఖలో ఆటోను ఢీకొన్న లారీ**
8 మంది విద్యార్థులకు గాయాలు
ఒకరి పరిస్థితి విషమం
ఆటో డ్రైవర్ తప్పిదమే ప్రమాదానికి కారణం!
దర్యాప్తు చేస్తున్న పోలీసులు 3లో



### లిక్కర్, ఇసుక కేసులు
### చంద్రబాబు ముందస్తు బెయిలుపై హైకోర్టు
# విచారణ వాయిదా

**విజయవాడ, నవంబరు22, ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం, ఇసుక కేసుల్లో టిడిపి అధినేత చంద్ర బాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. ఇరువైపుల వాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం కేసుల విచారణను వాయిదా వేసింది. మద్యం కేసుల్లో చంద్రబాబు కొల్లు రవీంద్ర ముందస్తు బెయిల్ పిటిషన్లపై విచారణను 23వ తేదికి వాయిదా వేసింది. ఇసుక పాలసీ కేసులో చంద్ర బాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారాణను ఈ నెల24కి వాయిదా వేసింది, ఈ కేసులో ప్రజా సేవకునిగా ఉంటూ చంద్రబాబు అధికార దుర్వినియోగం చేసారని మద్యం కేసులో సిఐడి వాదనలు విన్పిస్తూ మంత్రి మండలి నిర్ణయానికి విరుద్దంగా విధాన నిర్ణయం తీసుకున్నారని కోర్టులో తెలిపింది. అందు వలన ప్రభుత్వ ఆదాయానికి భారీగా ≫2

# వైద్యంలో భారీ సంస్కరణలు

### జగనన్న సురక్ష హెల్త్‌క్యాంప్‌లో తక్షణ సాయం
### ప్రభుత్వ ఆస్పత్రుల్లో సేవలపై పూర్తి నిఘా
### ప్రతి ఆసుపత్రిలో సిసి కెమెరాలు: సిఎం జగన్



**విజయవాడ,నవంబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** వైద్యరంగంలో ప్రభుత్వం తీసుకుని వచ్చిన ప్రతి సంస్కరణ కచ్చితంగా అమలు జరిగి తీరాలని ఎపి సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారుల కీలకాదేశాలు జారీ చేసారు. జగనన్న ఆరోగ్య సురక్షణ హెల్త్ క్యాంపుల్లో గుర్తించి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తు లకు వెంటనే తగిన వైద్య సాయం అందాలన్నారు. ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా పరిధిలో లబ్ధిదారులకు పూర్తి ప్రయోజనం జరగావిలేజి క్లినిక్ నుంచి బోధనాస్పత్రి వరకు రోగులకు వైద్యసేవలను అందించడంలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ, ఐఅండ్‌పీఆర్ అధికార యంత్రాంగం ద్వారా సమాచారాన్ని అనుసరించి విలేజీక్లినిక్కుల్లో అత్యవసరంగా అందించే మందులు 26కు తగ్గకుండా ఉండాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు కీలకంగా ఆదేశించారు.. ప్రతి ఆస్పత్రి జిఎంపి ప్రమాణాలు పాటించాలన్నారు. ఈ విషయంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కోసం నిరంతరతనిఖీలు కొనసాగాలని అధికారులను ఆదేశించారు. ఆస్పత్రుల్లో నాడు–నేడు పనులను వేగంగా ముందుకు తీసుకెళ్లాలని చెప్పారు, పీడియాట్రిక్ సింప్టమ్స్‌ను గుర్తించడానికి ఆశావర్కర్లు. ఆరోగ్యకార్యకర్తలకు శిక్ష ణను ఇవ్వాలన్నారు. ఇందుకు అనుగుణంగా తక్షణం చర్యలను చేప ≫2



బుధవారం విశాఖలో జరిగిన సాధికార బస్సు యాత్రలో మాట్లాడుతున్న స్పీకర్ తమ్మినేని

## సామాజిక సాధికారతకు
# ఇది నిదర్శనం

**బస్సుయాత్రలో స్పీకర్ తమ్మినేని**

**విశాఖపట్నం, నవంబరు 22, ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ దక్షిణ నియోజకవర్గంలో వైఎస్సార్సీ చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర ఉవ్వెత్తున ఎగిసి ఉత్సాహంగా సాగింది. విశాఖ నగరంలోని డైమండ్ పార్కు నుంచి డాబాగార్డెన్స్, జగదాంబ, పూర్ణామార్కెట్ మీదుగా టౌన్ కొత్తరోడ్డుకు జనసందోహం మధ్య బైక్ ర్యాలీ స్వాగత యాత్రతో సామాజిక సాధికార బస్సు చేరుకుంది. అంతకు ముందు నియోజకవర్గంలో ఇటీవల చేపట్టిన పలు సంక్షేమ పథకాల లబ్ధిదారులతో ముచ్చటించి, అభివృద్ధి, పనులను పరిశీలించారు. అనంతరం టౌన్ కొత్త రోడ్డులో జరిగిన ≫7

## 26న తిరుమలకు ప్రధాని
### మర్నాడు శ్రీనివాసుని దర్శనం



**తిరుమల,నవంబరు 22ప్రభాతవార్తప్రతినిధి:** భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈనెల 26వతేదీ ఆదివారం సాయంత్రం శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనానికి తిరుమలకు వస్తున్నారు. 27వతేదీ సోమవారం ఉదయం స్వామివారినిదర్శించుకుని ఆశీస్సులందుకోనున్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఆ తరువాత దేవుని ఆశీస్సులకోసం వస్తున్నారు. అయితే మోదీ పూర్తికార్యక్రమాల వివరాలు ప్రధాని కార్యాలయం నుండి టిటిడికి అధికారికంగా అందాల్సి వుంది. ప్రధాని మోడీ ఈ వారంలో తిరుమలకు రానుండటంతో టిటిడి అధికారులు, జిల్లా యంత్రాంగం ఏర్పాట్లపై నిమగ్నమైంది. ప్రధాని పర్యటనను అత్యంత భద్రత నడుమ విజయవంతం చేయడానికి చూస్తున్నారు. గతంలోనూ పలు దఫాలుగా ప్రధాని మోడీ తిరుమలకు రావడం, దేవదేవుని ఆశీస్సులందుకున్నారు.


చదువులకు మరింత ఊతమిస్తూ..



శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి



వైఎస్సార్ కళ్యాణమస్తు
వైఎస్సార్ షాదీ తోఫా

జూలై- సెప్టెంబర్, 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన 10,511 జంటలకు "వైఎస్సార్ కళ్యాణమస్తు", "వైఎస్సార్ షాదీ తోఫా" క్రింద రూ. 81.64 కోట్ల ఆర్థిక సాయాన్ని నేడే సీఎం క్యాంపు ఆఫీస్ నుండి బటన్ నొక్కి వధువుల తల్లుల ఖాతాల్లో జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

పేద తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించి, వారి వివాహాన్ని గౌరవ ప్రదంగా జరిపించే తమ సామాజిక బాధ్యత నిర్వర్తించేందుకు అండగా నిలుస్తూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లోని ఆడపిల్లలకు "వైఎస్సార్ కళ్యాణమస్తు" ద్వారా, మైనార్టీ వర్గాల ఆడపిల్లలకు "వైఎస్సార్ షాదీ తోఫా" ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..

వైఎస్సార్ కళ్యాణమస్తు/ వైఎస్సార్ షాదీ తోఫా.. ఈ పథకం ప్రారంభించినప్పటి నుండి ఏ త్రైమాసికానికి ఆ త్రైమాసికం పూర్తయిన వెంటనే చెల్లిస్తూ, ఇప్పుడు అందిస్తున్న సాయంతో కలిపి, ఇప్పటి వరకు రూ. 348.84 కోట్లను 46,062 మంది లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసిన జగనన్న ప్రభుత్వం..

తేడా గమనించండి..!

| క్రమ సంఖ్య | కేటగిరీ | గత ప్రభుత్వం ఇస్తామన్న సాయం (రూ.లలో) | మనందరి ప్రభుత్వం అందిస్తున్న సాయం (రూ. లలో) |
|---|---|---|---|
| 1 | ఎస్సీ | 40,000 | 1,00,000 |
| 2 | ఎస్సీ (కులాంతర వివాహం) | 75,000 | 1,20,000 |
| 3 | ఎస్టీ | 50,000 | 1,00,000 |
| 4 | ఎస్టీ (కులాంతర వివాహం) | 75,000 | 1,20,000 |
| 5 | బీసీ | 35,000 | 50,000 |
| 6 | బీసీ(కులాంతర వివాహం) | 50,000 | 75,000 |
| 7 | మైనార్టీలు, దూదేకుల, నూర్ బాషా | 50,000 | 1,00,000 |
| 8 | విభిన్న ప్రతిభావంతులు | 1,00,000 | 1,50,000 |
| 9 | భవన, ఇతర నిర్మాణ కార్మికులు | 20,000 | 40,000 |

గత ప్రభుత్వం 17,709 మంది లబ్ధిదారులకు ఇస్తామని చెప్పి రూ. 68.68 కోట్లు ఎగ్గొట్టింది..

మరి మనందరి ప్రభుత్వం వివిధ కేటగిరీలలో ఆర్థిక సాయాన్ని దాదాపు రెండింతలు పెంచి అందిస్తోంది..

పిల్లలు పెద్ద చదువులు చదవాలన్న తపనతో..

వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫాలకు అర్హత సాధించాలంటే వధూవరులిద్దరికీ 10th క్లాస్ ఉత్తీర్ణతతో పాటు పెళ్లి నాటికి అమ్మాయి వయస్సు 18 ఏళ్లు, అబ్బాయి వయస్సు 21 సంవత్సరాలు దాటి ఉండాలన్న నిబంధన వల్ల బాల్య వివాహాల నివారణతో పాటు వారు ఇంటర్ వరకు చదివేందుకు జగనన్న అమ్మ ఒడి సాయం ఉండడం, ఆ పై చదువులకు జగనన్న విద్యా దీవెన ద్వారా పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్, భోజన, వసతి ఖర్చులకు సైతం జగనన్న వసతి దీవెన ద్వారా లబ్ధి ఉండడంతో వారు ఉన్నత విద్యావంతులు, గ్రాడ్యుయేట్లు అవుతారన్న తపన, తాపత్రయంతో పనిచేస్తున్న జగనన్న ప్రభుత్వం..

| వివాహం జరిగిన త్రైమాసికం | జమ చేసిన తేదీ | లబ్ధిదారులు | అందించిన మొత్తం (రూ. కోట్లలో) |
|---|---|---|---|
| అక్టోబర్ - డిసెంబర్, 2022 | 10-02-2023 | 4,536 | 38.28 |
| జనవరి - మార్చి, 2023 | 05-05-2023 | 12,132 | 87.32 |
| ఏప్రిల్ - జూన్, 2023 | 09-08-2023 | 18,883 | 141.60 |
| జూలై - సెప్టెంబర్, 2023 | 23-11-2023 | 10,511 | 81.64 |
| మొత్తం | | 46,062 | 348.84 |

జగనన్నకు చెబుదాం 1902 టోల్ ఫ్రీ నంబర్

పూర్తి వివరాలు నవశకం బెనిఫిషియరీ మేనేజ్‌మెంట్ పోర్టల్ https//gsws-nbm.ap.gov.in/ వెబ్ సైట్ లో పొందవచ్చు..

శ్రీ. మేరుగు నాగార్జున, సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు

గమనిక : రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి "వైఎస్సార్ కళ్యాణమస్తు", "వైఎస్సార్ షాదీ తోఫా" ఆర్థిక సాయాన్ని 23 నవంబర్, 2023 నాడు ఉదయం 11 గంటలకు సీఎం క్యాంపు కార్యాలయం నుండి బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు...

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



బుధవారం సత్యసాయి వర్సిటీ స్నాతకోత్సవంలో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము. చిత్రంలో గవర్నర్ నజీర్ తదితరులు

# ప్రపంచంలో మేటి సత్యసాయి విద్యాలయాలు

## మానవాళికి సాయి సేవలు ఆదర్శం: రాష్ట్రపతి ముర్ము

**శ్రీసత్యసాయి జిల్లా, నవంబరు22, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచంలోని మేటి విద్యాసంస్థల సరసన భగవాన్ సత్యసాయి విద్యాలయాలు నిలుస్తాయని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. భగవాన్ సత్యసాయి బాబా 98వ జయంతి ఉత్సవాలలో భాగంగా శ్రీసత్యసాయి యూనివర్శిటీ 42వ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బుధవారం ప్రశాంతి నిలయంలోని సాయిహీరా గ్లోబల్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన స్నాతకోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. తొలుత వివిధ విభాగాలలో అత్యుత్తమ ప్రతిభకనబరచిన శ్రీసత్యసాయి విద్యాసంస్థల విద్యార్థులకు పట్టాలతో పాటు బంగారు పతకాలను రాష్ట్రపతి చేతుల మీదుగా అందజేశారు. రాష్ట్రపతి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి మరింత ఉన్నత శిఖరాలకుచేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ, బాబా చేపట్టిన సేవలు ప్రపంచ మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు. విద్యార్థులు సాయి చూపిన మార్గంలో నడిచి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. సత్యసాయి విద్యాసంస్థలు, నేటి విద్యావ్యవస్థకు మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. మానవతా విలువలు, ఆధ్యాత్మికతల కలబోతే ఈ అధునాతన సత్యసాయి విద్యాసంస్థలు అన్నారు. సత్య, ధర్మ, శాంతి, ప్రేమలైన బాబా బోధనలను అలవర్చుకొని విద్యార్థులు నిజజీవితంలో అలవర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అందరం ఆధ్యాత్మిక చింతన, కరుణ, పరోపకారం కలిగి బాబా అడుగుజాడల్లో నడిచి భారతీయ విద్యావిధానంలో అనాదిగా అమలౌతున్న గురుకుల విద్యావిధానానికి మెరుగులు దిద్దుతూ నేటి సమాజ అవసరాల మేరకు మార్పులుచేసి నూతన గురుకుల విద్యావిధానాన్ని శ్రీసత్యసాయి విద్యాసంస్థలు రూపొందించబడ్డాయన్నారు. ఈ విద్యాసంస్థలు ఉత్తమ ప్రమాణాలతోఆదర్శ విద్యను అందించడం హర్షణీయమన్నారు. అందుకే సత్యసాయి విద్యాసంస్థలు మానవతా విలువల నిలయాలుగా ఉన్నాయన్నారు. భగవాన్ సత్యసాయి బాబా ప్రజలకు విద్య, వైద్యం, మంచినీరు వంటి ఎన్నో సేవలు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతితో పాటు రాష్ట్ర గవర్నర్‌నజీర్, శ్రీసత్యసాయి విద్యాసంస్థల ఛాన్స్‌లర్ చక్రవర్తి, రిటైర్డ్ ఐఎఎస్, సత్యసాయి వర్శిటీ వైస్ ఛాన్స్‌లర్ ప్రొ.బి.రాఘవేంద్రప్రసాద్, రాష్ట్ర స్త్రీ,శిశు,వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్, సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు ఎస్.నాగనందలతో పాటు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి, ఎంపి గోరంట్ల మాధవ్, ఎమ్మెల్యేలు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, తిప్పేస్వామి, కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వైద్యంలో భారీ సంస్కరణలు

≫ ట్టాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్రంలో అన్ని బోధనాస్పత్రుల్లో పిల్లలవైద్యచికిత్సను అందించేందుకు ప్రత్యేకంగా వార్డులు అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు.పిల్లలకు అత్యుత్తమ వైద్యం అందించే విధంగా వాటిని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.జాతీయ ప్రమాణాలను అనుసరించి పీడియాట్రిక్ వార్డులను ఏర్పాటు చేయాలన్నారు. ప్రాథమిక,సామాజిక,ప్రాంతీయ వైద్యకేంద్రాలను పరిశీలించి అవకాశం ఉన్న చోట పిల్లలకు చికిత్సను అందించాలన్నారు.పాఠశాలలు తెరిచిన నేపథ్యంలో ఉపాధ్యాయులందరికి వ్యాక్సినేషన్ జరిగిందా!,లేదా అనే అంశంపై పర్యవేక్షణ జరగాలన్నారు. రాష్ట్రంలోని ఆస్పత్రుల్లో వైద్యసేవలను అత్యంత పారదర్శకంగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది,నాడు,నేడు కింద ప్రభుత్వ ఆస్పత్రుల్లో పూర్తిగా రూపురేఖలు మారుస్తోంది, వైద్యసహాయంతో ఆయా రక్త, ఇతర పరీక్షలకు విలుగా ఆధునిక ల్యాబ్‌లు,స్కానింగ్, క్యాన్సర్ స్కినింగ్, దయాలసిస్ తదితర సేవలు అందుబాటులోకి తీసుకుని వచ్చింది.

ముఖ్యమంత్రి ఆదేశాలకనుగుణంగా ప్రతి ఆస్పత్రిలో సేవల తీరుపై నిఘా ఉంచింది.సిసి కేమేరాలను ఏర్పాటు చేస్తోంది. ఫార్మసీల్లో సిసి కెమేరాలను తప్పని సరిచేస్తోంది. ఆస్పత్రుల్లో నాణ్యమైన మందులను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది,దాదాపు 550 రకాలమందులను వివిధ రకాల రుగ్మతల నివారణ దిశలో మందులను ప్రభుత్వాస్పత్రుల ఫార్మసీలో అందుబాటులోకి తీసుకుని వచ్చింది.విలేజీ క్లినిక్‌లనుంచి బోధనాస్పత్రుల వరకు పూర్తిస్థాయిలో మందులను వినియోగంలో ఉంచింది. దాదాపు అన్ని ఆస్పత్రుల్లో నిర్దేశిత వ్యవధిలో కేటాయించిన మందుల బడ్జెట్‌ను అందజేయాలని సీఎం జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. వైద్యసేవలు అందడంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకూడదన్నారు. ఇక ఆస్పత్రుల్లో సమర్థవంతమైన ఔషధ నియంత్రణ కోసం,పరిపాలన కోసం రెండు కొత్త వెబ్ సైట్లును అందుబాటులోకి తీసుకుని రానున్నట్లు తెలిపారు.ప్రజా సంబంధాలుండేఉద్యోగులు, సిబ్బందికి అధిక ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో విధిగా ఆక్సిజన్ కాన్‌సన్‌ట్రేటర్లు అందుబాటులో ఉంచాలన్నారు.కోవిడ్ నివారణ చర్యల్లో భాగంగా కొనుగోలు చేసిన కాన్‌సన్‌ట్రేటర్లు. డీ-టైప్ సిలెండర్లు, ఆక్సిజన్ జనరేషన్(పీఎస్‌ఏ) ప్లాంట్ల నిర్వహణ కోసం ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.దీని కోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆక్సిజన్ ప్లాంటు నిర్వహణ, ఎలక్ట్రికల్,ఏసీరీపేర్,ప్లంబింగ్‌తో పాటు ఇతర అనుబంధ వైద్య విభాగాల్లో నైపుణ్యాలను అభివృద్ధి చేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 2023డిసెంబరునాటికి నాడు,నేడు పనులన్ని పూర్తి చేయాలన్నారు.2023 డిసెంబరు నాటికి ఏరియా ఆస్పత్రులు, కమ్యూనిటి హెల్త్ సెంటరుల్లో పనులు పూర్తి చేస్తామని అధికారులు చెప్పారు.జాతీయ స్థాయి ప్రమాణాలతో ఆస్పత్రులను నడపాలన్నారు,.వీటితో పాటుగా ప్రతి 104 సంచార వైద్యశాలల్లోను మందులను అందుబాటులోకి తీసుకుని రావాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు. ప్రభుత్వ ఆస్పత్రులంటే అక్కడ వినియోగించే మందుల నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీవుండదనే నమ్మకం ప్రజల్లో కలగాలన్నారు.ఎప్పటికప్పుడు మందుల ప్రామాణికత, నాణ్యతపై నివేదికలుండాలని అధికారులను సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.ఏయే ఆస్పత్రుల్లో ఏయే సేవలు అందుబాటులో ఉంటాయో వివరించే సమాచారాన్ని గ్రామ సచివాలయాల్లో అందుబాటులో ఉంచాలని ఈ సందర్భంగా జగన్ అన్నారు. విలేజ్ క్లినిక్‌లో ప్రాథమికంగా అందుబాటులో ఉండే సేవలు,మందులు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉండే సేవలు,అక్కడ కనీసంగా ఉండే ఇద్దరు డాక్టర్ల ద్వారా లభించే సేవలు,ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థ, సామాజిక ఆరోగ్యకేంద్రాలు,ప్రాంతీయ వైద్యఆరోగ్యకేంద్రాలు, జిల్లా ఆస్పత్రులు జీజీహెచ్‌లు, బోధనాస్పత్రుల్లో అక్కడ లభించే ఆధునీక,మెరుగైన వైద్యం గురించి తెలియచేయాలన్నారు. మన ఆస్పత్రుల్లో ఎటువంటి సేవలు అందుబాటులో ఉన్నాయో ప్రతి గ్రామ సచివాలయం, ప్రభుత్వ కార్యాలయాల్లో డిస్ప్లే ఉండాలన్నారు. ఆరోగ్యశ్రీ అమలు తీరును సీఎం జగన్ సమీక్షించారు.ఆరోగ్యశ్రీ బిల్లులు పెండింగ్‌లో లేకుండా తీసుకుంటున్న చర్యలపై ఆయన అధికారులను ఆరా తీసారు.ఆరోగ్య ఆసరా కింద ఇప్పటి వరకు 836 ప్రోసీజర్లుకు ఆర్థికసాయం చేస్తున్నామన్నారు. ఆరోగ్యశ్రీ ఇప్పుడు రమారమీ ప్రోసీజర్లుకు సాయంపై చర్యలు తీసుకుంటున్నామన్నారు.చికిత్స అనంతరం రోగి డిశ్చార్జ్ అయ్యేసమయానికి ఆరోగ్య ఆసరా అందుతుందన్నారు.

నెట్ వర్కు ఆస్పత్రుల్లో ఆరోగ్య మిత్రలతో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసి నట్లు ఈ సందర్భంగా అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.అన్ని ఆస్పత్రుల్లో సిసి కేమేరాలు తప్పని సరిగ్గా ఏర్పాటు కావాలని సిఎం జగన్ ఆదేశించారు. ఆరోగ్యశ్రీ కింద రోగుల నుంచి డబ్బు వసూలు చేస్తే చర్యలు తీసుకోవాలన్నారు. ఆరోగ్యశ్రీకింద చికిత్స అందించే ఆస్పత్రులపై రోగికి అవగాహన కల్పించా లన్నారు. అంబులెన్స్‌ల నిర్వాహణ పూర్తి సమర్ధవంతంగా ఉండాలన్నారు.



డంప్‌లో బయటపడ్డ పేలుడు పదార్ధాలతో పోలీసులు

# సరిహద్దులో భారీగా మావోల డంప్

## పక్కా సమాచారంతో వెలికి తీసిన ఒడిశా పోలీసులు

**చింతూరు నవంబరు 22 ప్రభాతవార్త:** పోలీసు బలగాలు లక్ష్యంగా మందుపాతరలు పేల్చటంలో మూవోయిస్టులది అందెవేసిన చెయ్యి.వారి అవసరాలను దృష్టిలో పెట్టుకోని డంప్‌ల రూపంలో మూవోయిస్టులు పేలుడు పదార్ధాలను భద్రపర్చుకుంటారు.వాటిలో ఎక్కడో ,ఎప్పుడో ఒకసారి ఒకటి అర బయటపడుతుంటాయి. అటువంటిదే ఒక భారీ డంప్‌ను ఒరిస్సాలోని మల్కన్‌గిరి జిల్లా పోలీసులు తాజాగా వెలికితీశారు.

ఒరిస్సాలోని మల్కన్‌గిరి జిల్లాలోని దండకారణ్య ప్రాంతం ఎపి,ఛత్తీస్‌ఘడ్ సరిహద్దులను ఆనుకోని ఉంటుంది.అయితె ఛత్తీస్ ఘడ్ సరిహద్దులను ఆనుకోని ఉన్న దండకారణ్యం లోని మథిలి పోలీసు స్టేషన్‌పరిధిలోని తులసి-కిమిటి అటవి ప్రాంతంలో గతకొంతకాలంగా డివియఫ్- యస్‌వోజి భద్రత బలగాలు తీవ్ర స్థాయిలో గాలింపు చేపడుతున్నారు. ఈ ప్రాంతంలో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటి కార్యకలాపాలు (డికెయస్‌జెడ్‌సి) ఉన్నట్టు పసిగట్టిన పోలీసులు మావోయిస్టుల కదలికలను అదుపుచేయటంతో పాటు ఏరియా డ్యామినేషన్‌లో భాగంగా గాలింపు చేపడుతున్నారు.దాంతో అదే ప్రాంతంలో మావో యిస్టులు పెద్ద ఎత్తున పేలుడు పదార్ధాలు భద్రపర్చినట్టు పోలీసు బలగాలకు పక్కా సమాచారం ఉండటంతో తనిఖిలను ముమ్మరం చేశారు. అందులో భాగంగా దండకారణ్య ప్రాంతంలో మూవోయిస్టులు దాచిన భారీడంప్‌ను పోలీసులు వెలికితీశారు. భద్రతబలగాలే లక్ష్యంగా మందు పాతరలు అమర్చ టానికి ముందస్తుగానే పేలుడు పదార్ధాలు మావోలు భద్రపర్చినట్టు పోలీసులు పేర్కొన్నారు.

# విచారణ వాయిదా

≫ నష్టం వచ్చిందని సిఐడి తన వాదనలో విన్పించింది. మంత్రిమండలి నిర్ణయం ప్రకారం వెళ్లాలి, అలా జరగని పక్షంలో సవరించి ముందుకు వెళ్ళాలని సిఐడి న్యాయవాది వాదించారు.అలా కాకుండా మరో మార్గంలో వెళ్తే అవినీతి విస్తృతం అవుతుందని సిఐడి న్యాయవాదులు వాదించారు. ఎక్సైజ్ పాలసీని 5 నుంచి 10శాతానికి ఉద్దేశపూర్వకంగా మార్చారని సిఐడి స్పష్టం చేసింది. కొంత మందికే లబ్ధికలిగేలా మార్పులు చేసి లైసెన్స్ ఇచ్చారని సిఐడి తరపు న్యాయవాదులు వాదించారు. సిఐడి అభియోగాలపై ఆధారాలు లేవని వారు వాదించారు.రాజకీయ కక్షతోనే వరుసకేసులు నమోదు చేస్తున్నారంటూ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.17-ఏ నిబంధన చంద్రబాబుకు వర్తిస్తుందని పేర్కొన్నారు.అభియోగాలు నమోదు గవర్నర్ అనుమతి తీసుకోలేదన్నారు.ప్రభుత్వం నిర్ణయాన్ని క్రిమినల్ కేసు ద్వారా విచారణ జరపకూడదని చంద్రబాబు తరపున్యాయవాదులు వాదించారు.ఉచితంగా ఇసుకను ఇచ్చారు.కాబట్టి ఖజానా నష్టం జరిగిందని అనడానికి వీల్లేదన్నారు. అది ప్రభుత్వం నిర్ణయం,సామాన్యులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో చేసిన నిర్ణయంగానే చూడాలని విన్నవించారు. ప్రభుత్వం విధానపరంగా తీసుకున్న నిర్ణయాన్ని తప్పు పట్టేందుకు ఏముంటుందని ప్రశ్నించారు. ఇసుకధరలు ఆకాశాన్ని అంటుతున్న సమయంలో పేదలకు ,భవన నిర్మాణ పనులకు అందుబాటులో ఉండేలా అప్పటి ప్రభుత్వం ఉచితంగా ఇవ్వాలని ఈ విధానపరమైన నిర్ణయం తీసుకుందని కోర్టుకు తెలిపారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:22/11/23

| DAY - SINGAM SERIES Dr No:214 | DAY - KUIL SERIES Dr No:214 |
|---|---|
| 1st Prize Rs.100000/- 221573 | 1st Prize Rs.100000/- 448192 |
| 2nd Prize Rs.7000/- 46988 | 2nd Prize Rs.7000/- 80341 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 35305 39972 49663 67771 74889 | 08670 17177 25830 30972 36939 |
| 76427 83614 84159 90220 91324 | 70332 78059 94422 97458 97978 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0955 1219 2366 2861 3394 4049 6903 | 2149 5143 5152 6375 6590 7849 8171 |
| 7072 8030 9229 | 8251 8509 9004 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0103 0998 1627 3983 4501 5173 6728 | 1355 3901 4461 5628 5805 5821 6476 |
| 7086 8802 9845 | 7508 8303 8514 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0193 2011 3482 4406 5638 7018 8533 | 0021 1471 2897 4709 5954 7271 8328 |
| 0214 2054 3538 4561 5817 7052 9026 | 0251 1519 2943 4876 5962 7274 8899 |
| 0657 2321 3580 4627 5870 7310 9283 | 0303 1649 2961 4902 5969 7407 8917 |
| 0725 2433 3686 4672 5910 7354 9287 | 0401 1733 2967 4974 6068 7503 9069 |
| 0745 2442 3823 4679 6017 7503 9312 | 0440 1792 3019 5035 6203 7509 9197 |
| 0761 2489 3903 4752 6058 7605 9575 | 0811 1845 3123 5122 6249 7557 9407 |
| 0777 2507 3913 4846 6132 7619 9695 | 0851 1861 3375 5136 6392 7572 9422 |
| 1008 2595 4048 4915 6171 7883 9723 | 0898 1921 3470 5339 6454 7592 9442 |
| 1012 2625 4092 4931 6183 7945 9729 | 0903 2041 3505 5361 6626 7614 9494 |
| 1286 2849 4110 5066 6295 7949 9906 | 0943 2049 3727 5368 6682 7895 9602 |
| 1695 2987 4114 5106 6322 8173 | 0967 2272 3827 5468 6796 7970 |
| 1718 3057 4148 5161 6347 8303 | 0987 2274 4118 5609 6859 8012 |
| 1755 3163 4212 5328 6431 8328 | 1015 2421 4263 5693 6930 8131 |
| 1955 3365 4216 5429 6644 8446 | 1094 2511 4267 5854 7164 8291 |
| 1999 3395 4310 5478 6850 8457 | 1399 2736 4281 5877 7215 8324 |

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:22/11/23

| DAY - ROSA SERIES Dr No:214 | DAY - DEAR SERIES Dr No:214 |
|---|---|
| 1st Prize Rs.100000/- 821285 | 1st Prize Rs.100000/- 567237 |
| 2nd Prize Rs.7000/- 29228 | 2nd Prize Rs.7000/- 38086 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06351 12462 26082 48674 56153 | 07554 10786 16441 29448 32222 |
| 62015 88186 90635 91781 93777 | 48898 67921 76981 89923 98426 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2563 4125 4969 5107 6789 7024 7180 | 0509 2096 2487 2595 3648 3803 4939 |
| 7248 7968 8544 | 5499 5893 9127 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0690 1735 1860 5157 7247 7542 8167 | 3868 3922 4581 4614 5239 5730 7795 |
| 8941 9514 9948 | 7887 8802 9707 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0043 1647 2928 4085 5812 7202 8976 | 0000 2005 4135 5247 6212 8114 9139 |
| 0131 1772 3170 4119 5849 7214 8991 | 0101 2205 4200 5321 6276 8349 9315 |
| 0180 1845 3194 4520 5916 7348 9017 | 0265 2279 4203 5381 6311 8359 9333 |
| 0594 1982 3318 4645 5919 7462 9078 | 0690 2379 4240 5388 6323 8452 9384 |
| 1011 2172 3495 4686 6045 7527 9129 | 0876 2813 4366 5597 6346 8465 9619 |
| 1064 2272 3562 4719 6221 7547 9153 | 0921 2828 4436 5599 6618 8470 9624 |
| 1104 2307 3570 4941 6294 7588 9222 | 1088 2892 4509 5670 6818 8478 9725 |
| 1106 2341 3596 4970 6477 7706 9536 | 1236 3259 4535 5682 7363 8512 9738 |
| 1179 2357 3724 5143 6500 8050 9595 | 1312 3361 4583 5688 7700 8558 9797 |
| 1352 2390 3730 5204 6530 8136 9986 | 1393 3481 4675 5697 7720 8579 9995 |
| 1537 2583 3781 5223 6586 8396 | 1495 3693 4728 5944 7800 8658 |
| 1556 2632 3797 5347 6625 8472 | 1824 3732 4940 6033 7815 8746 |
| 1572 2650 3807 5558 7034 8538 | 1829 3747 4999 6095 7843 8840 |
| 1580 2736 3966 5561 7040 8550 | 1851 3948 5187 6194 7900 8899 |
| 1582 2784 3976 5637 7177 8885 | 1993 4050 5228 6199 8026 8945 |

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:22/11/23

| DAY - THANGAM SERIES Dr No:214 | DAY - VAIRAM SERIES Dr No:73 |
|---|---|
| 1st Prize Rs.100000/- 378624 | 1st Prize Rs.50000/- 768748 |
| 2nd Prize Rs.7000/- 81739 | 2nd Prize Rs.7000/- 30430 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13285 22271 26978 44640 46664 | 16994 24242 32083 35632 46815 |
| 55628 70369 73820 75134 89715 | 48136 52178 67918 75400 86125 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0891 3275 3791 4941 5155 5366 5852 | 0100 1193 2639 3442 3929 5102 6087 |
| 6604 7766 9023 | 6863 8582 9460 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0305 1344 3004 4778 5534 5598 5947 | 0164 2252 2966 4239 4618 4959 5296 |
| 7365 8549 9241 | 5544 6897 9046 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0013 1893 2982 4234 6306 7834 9365 | 0016 1050 2611 4580 6157 7576 8749 |
| 0058 2118 3012 4439 6319 7952 9421 | 0163 1074 2670 4795 6329 7733 8779 |
| 0220 2131 3026 4483 6325 8017 9472 | 0172 1115 2696 5180 6392 7734 9079 |
| 0320 2277 3028 4571 6408 8148 9515 | 0230 1207 2865 5194 6398 7783 9080 |
| 0324 2297 3032 4750 6442 8262 9561 | 0254 1297 3084 5197 6399 7802 9311 |
| 0553 2525 3090 4837 6536 8275 9627 | 0509 1314 3301 5236 6402 7871 9501 |
| 0620 2541 3195 5084 6606 8449 9815 | 0573 1325 3646 5442 6459 7876 9723 |
| 0792 2622 3473 5171 6619 8663 9844 | 0600 1369 3737 5472 6663 8053 9817 |
| 1363 2836 3603 5357 6658 8842 9851 | 0675 1914 3756 5475 6759 8150 9887 |
| 1466 2844 3766 5521 6709 8966 9975 | 0733 1935 3772 5670 7026 8183 9951 |
| 1484 2855 3933 5666 6795 9115 | 0741 1996 3778 5712 7049 8237 |
| 1512 2876 4102 5938 7232 9167 | 0837 2254 4122 5766 7308 8508 |
| 1526 2896 4142 6013 7281 9223 | 0848 2255 4235 5985 7464 8531 |
| 1655 2959 4159 6215 7542 9224 | 0859 2277 4359 5986 7506 8602 |
| 1842 2972 4187 6302 7548 9344 | 1009 2331 4408 6061 7561 8680 |

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:22/11/23

| DAY - NALLANERAM SERIES Dr No:214 | DAY - MANI SERIES Dr No:73 |
|---|---|
| 1st Prize Rs.50000/- 172395 | 1st Prize Rs.50000/- 843512 |
| 2nd Prize Rs.7000/- 36149 | 2nd Prize Rs.7000/- 85219 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07112 08277 11633 22841 61958 | 13524 34608 40236 40642 46084 |
| 67314 67485 76525 95777 96017 | 51676 64154 69387 70123 72446 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0043 0509 1007 2098 2295 3808 4834 | 0282 1063 3291 3561 3911 5415 5764 |
| 4900 8244 8877 | 6047 7134 7881 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1451 2268 3043 3759 5914 7310 7814 | 0073 1264 1692 1909 3144 3445 4066 |
| 8555 8917 9489 | 4828 7119 8567 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0112 1510 3526 5473 6947 8125 9275 | 0110 0793 2554 4198 5545 6864 8351 |
| 0384 1531 3858 5627 7098 8231 9302 | 0221 0978 2571 4299 5564 7007 8971 |
| 0414 1651 3997 5664 7121 8284 9392 | 0381 1027 2799 4305 5665 7059 9062 |
| 0636 1664 4036 5758 7215 8285 9418 | 0388 1257 2858 4320 5760 7150 9263 |
| 0650 1792 4125 5873 7242 8340 9457 | 0399 1283 2915 4455 5807 7259 9268 |
| 0668 2150 4297 5916 7289 8393 9490 | 0421 1467 2959 4533 5960 7566 9339 |
| 0753 2384 4536 5996 7440 8411 9609 | 0453 1503 3111 4540 5980 7591 9575 |
| 0824 2432 4544 6098 7446 8514 9610 | 0483 1522 3293 4834 6271 7709 9652 |
| 0891 2640 4627 6131 7460 8533 9623 | 0518 1775 3435 4843 6285 7719 9716 |
| 0967 2861 4649 6316 7545 8591 9757 | 0625 1850 3650 4915 6478 7757 9935 |
| 1050 2866 4680 6446 7626 8751 | 0719 2064 3684 4986 6630 7930 |
| 1136 3177 4844 6594 7700 8889 | 0729 2076 3786 5015 6666 8017 |
| 1211 3275 4856 6605 7743 9005 | 0751 2132 4045 5098 6790 8107 |
| 1213 3290 5236 6637 7774 9175 | 0773 2198 4076 5247 6799 8162 |
| 1485 3520 5254 6810 8024 9202 | 0790 2456 4143 5393 6820 8219 |

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:22/11/23

| DAY - KUMARAN SERIES Dr No:214 | DAY - VISHNU SERIES Dr No:214 |
|---|---|
| 1st Prize Rs.50000/- 342432 | 1st Prize Rs.50000/- 658834 |
| 2nd Prize Rs.7000/- 83178 | 2nd Prize Rs.7000/- 43856 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01908 03327 06631 10713 20966 | 09503 25567 32538 35941 51441 |
| 41537 46951 48230 56545 97563 | 59504 75563 88949 92499 93981 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0551 0763 1898 3384 3979 4165 6328 | 0356 1485 4288 4488 4864 5944 5995 |
| 7754 7828 9890 | 8040 9047 9217 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0670 0938 1850 5100 5651 8664 8734 | 2549 3444 4083 4757 7184 7440 7981 |
| 8738 9100 9430 | 8215 8892 9486 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0064 1551 3232 4478 5832 7312 8652 | 0064 1763 3529 4898 6166 7304 8881 |
| 0105 1568 3271 4717 5948 7644 8673 | 0135 1881 3545 4994 6349 7476 8931 |
| 0180 1664 3276 4786 6011 7720 9090 | 0386 1930 3661 5014 6377 7681 9026 |
| 0263 1709 3337 4922 6213 7768 9420 | 0508 1950 3864 5293 6505 7759 9120 |
| 0509 1725 3366 4924 6265 7797 9528 | 0518 1955 3893 5294 6535 7861 9283 |
| 0652 1792 3373 5065 6388 8079 9564 | 0559 2231 4021 5523 6548 7994 9458 |
| 0669 1868 3455 5090 6624 8098 9568 | 0753 2315 4146 5620 6583 8042 9644 |
| 0847 2088 3509 5220 6736 8216 9785 | 0974 2377 4249 5692 6775 8182 9663 |
| 1120 2289 3602 5269 6821 8231 9840 | 0989 2386 4265 5701 6861 8283 9832 |
| 1134 2488 3692 5302 6857 8432 9921 | 0992 2602 4354 5823 6872 8460 9961 |
| 1173 2508 3731 5365 6958 8438 | 1309 2806 4417 5826 6891 8568 |
| 1284 2513 3800 5428 7096 8475 | 1511 2872 4423 5895 7064 8586 |
| 1323 2539 4109 5498 7148 8512 | 1550 2934 4745 5922 7125 8740 |
| 1389 2784 4182 5581 7177 8539 | 1716 3311 4801 5992 7131 8768 |
| 1412 3114 4444 5693 7194 8603 | 1755 3366 4802 6125 7195 8795 |

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:22/11/23

| SWARNALAXMI SERIES Dr No:214 | DAY - LION SERIES Dr No:73 |
|---|---|
| 1st Prize Rs.50000/- 258769 | 1st Prize Rs.50000/- 681427 |
| 2nd Prize Rs.7000/- 14181 | 2nd Prize Rs.7000/- 92143 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 28586 32760 39674 48593 54894 | 24523 29476 35869 46589 57694 |
| 68305 74938 75563 84638 91478 | 64949 71355 83764 94637 95749 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0123 0748 1663 1827 1953 2466 6462 | 0182 0981 1855 1870 4759 5373 6323 |
| 7151 8347 8424 | 6802 9311 9894 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0496 1111 2988 3677 3897 4852 5315 | 0375 1429 2122 2845 4341 5627 7079 |
| 7249 9300 9621 | 8093 8307 9323 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0184 2348 2953 4315 5718 7341 9325 | 0262 1322 3094 4430 5883 7064 8112 |
| 0236 2367 3003 4385 5779 7550 9357 | 0318 1488 3140 4493 5985 7082 8313 |
| 0255 2372 3260 4507 5850 7730 9367 | 0482 1576 3150 4844 6063 7129 8488 |
| 0285 2417 3301 4652 5954 7845 9441 | 0559 1747 3289 4889 6081 7142 8528 |
| 0438 2468 3432 4653 6061 7871 9459 | 0576 1952 3596 4894 6135 7172 8632 |
| 0774 2486 3522 4663 6063 8101 9588 | 0581 1973 3615 4913 6166 7334 8853 |
| 1076 2602 3563 4692 6078 8117 9714 | 0587 1980 3640 4986 6277 7491 8866 |
| 1255 2636 3571 4843 6172 8126 9834 | 0838 2414 3994 5143 6614 7643 8999 |
| 1291 2660 3728 4864 6600 8256 9861 | 0840 2419 3996 5146 6659 7659 9313 |
| 1393 2673 3744 4895 6974 8280 9955 | 0962 2427 4005 5264 6698 7748 9811 |
| 1476 2798 3804 5220 7040 8335 | 1126 2472 4087 5304 6817 7807 |
| 1555 2833 3862 5270 7091 8726 | 1187 2617 4139 5351 6822 7908 |
| 2048 2869 4027 5358 7100 8798 | 1279 2771 4203 5367 6927 7975 |
| 2262 2871 4111 5399 7224 8841 | 1309 2810 4248 5420 6941 8012 |
| 2328 2936 4183 5613 7303 9174 | 1311 3063 4403 5655 6944 8056 |

# అడవులను పర్యాటక సందర్శనా క్షేత్రాలుగా మారుస్తాం

## మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**విజయవాడ,నవంబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని జూ పార్క్‌లను మరింత అభివృద్ధి చేసేందుకవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయాలని అటవీశాఖ అధికారులను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశించారు.అడవులలోని సుందర ప్రాంతాలు, అంతర్గత జలాశయాలు, ఇతర ఆకర్షణీయక అంశాలను గమనించి అభివృద్ధి చేస్తామన్నారు.తిరుమలకు కాలినడకన వెళ్ళే ప్రయాణికులకు చిరుతల నుంచి ఇబ్బంది లేకుండా పలు చర్యలు తీసుకున్నామన్నారు.

దేవాలయాల సందర్శకులను మరింతగా ఆకర్షించేలా తిరుపతి,వి శాఖ జూపార్క్‌లను తీర్చిదిద్దాలని కోరారు. దేశం లోని పలు జంవతు సందర్శనశాలల్లో అదనంగా ఉన్న జంతువులను తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అటవీ శాఖ అధికారులు ఇచ్చిన సమాచారాన్ని అనుసరించి మంత్రి పెద్దరెడ్డి అడవుల అభివృద్ధిపై పలు విషయాలు వెల్లడించారు.మన వద్ద ఎక్కువ సంఖ్యలో ఉన్న జంతువులను ఇతర జూలకు ఇచ్చి,వారి వద్ద ఉన్న జంతువులను మనం తెచ్చుకొనే విధానం ఉందని, దీనిపై అధికారులు కసరత్తు చేయాలని కోరారు. అలాగే జామ్‌నగర్ లోని ప్రైవేటు జూలో ఉన్న జంతువులను కూడ ఎక్స్ఛేంజ్,లేదా కొనుగోలు ద్వారా కూడ సమీకరించుకోవచ్చని సూచించారు. దీనిపై వన్యప్రాణి విభాగం అధికారులు డిపిఆర్‌లు సిద్ధం చేయాలని నిర్థిష్ట సమయం లోగా వాటిని అమలు లోకి తీసుకురావాలని ఆదేశించారు.

తిరుపతిలో కపిలతీర్థం నుండి జూ పార్క్ వరకు మెమో ట్రైన్‌ను ఏర్పాటు చేయడం ద్వారా జూ పార్క్‌కు సందర్శకుల సంఖ్య పెరిగేలా చేయచ్చన్నారు. వివిధ పరిశ్రమ నుండి సిఎస్ఆర్ నిధుల ద్వారా సహకారాన్ని పొందాలన్నారు.తిరుపతి జూ పార్క్‌లో వైట్ టైగర్ సఫారీపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో అటవీ శాఖ నర్సరీల ద్వారా మేలుజాతి మొక్కలను రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు.

తిరుపతి,రాజమండ్రి లోని రీసెర్చ్ సెంటర్ల ద్వారా అధిక ఫలసాయం,కలపను అందించే మేలు జాతి మొక్కలను అభివృద్ధి చేయాలన్నారు. తిరుపతి లోని బయోట్రిమ్ ద్వారా ఎర్రచందనంపై పరిశోధనలు చేసి,మేలు జాతి మొక్కలను రైతులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. రైతుల నుండి ఎర్రచందనంపై డిమాండ్ ఎక్కువగా ఉందని, ప్రైవేటు నర్సరీలు ఎక్కువ రేట్లకు మొక్కలను విక్రయిస్తున్నాయన్నారు. అటవీ శాఖ నర్సరీల ద్వారా అందుబాటు ధరలోనే ఎర్రచందనం మొక్కలను అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే వెదురు,జీడిమామిడి,నేరేడు,ఉసిరి,చింత,యూకలిప్టస్ వంటి మొక్కలను నర్సరీల ద్వారా అందిస్తున్నామని వీటిలో కూడ మరింత మేలైన జాతులను అభివృద్ధి చేయాలని సూచించారు.

రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ కొత్తగా అవటీ అధికారుల శిక్షణకు అకాడమీని ఏర్పాటు చేసుకోవాల్సి వచ్చిందన్నారు. ఈ అకాడమీ ద్వారా అటవీశాఖ ఉద్యోగులు,అధికారుల్లో వృత్తి నైపుణ్యాలను మెరుగుపర్చాల్సి ఉందని, అకాడమీకి అవసరమైన చేయూతనందిస్తామని తెలిపారు. రాష్ట్రంలో అంతరించి పోతున్న అరుదైన జీవ జంతుజాలాన్ని పరిరక్షించుకునేందుకు బయోడైవర్సిటీ బోర్డ్ ద్వారా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్న నగరవనాల్లో అరుదైన మొక్కల పెంపకం కోసం ప్రత్యేక ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అటవీశాఖతో సమన్వయం చేసుకుంటూ జీవవైవిధ్య పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకోవాలని బోర్డ్ అధికారులను ఆదేశించారు.

# అంతర్జాతీయ తెలుగు మహాసభలకు విశాఖ శారదా పీఠాధిపతి

## గజల్ శ్రీనివాస్ వెల్లడి



బుధవారం స్వరూపానందస్వామిని ఆహ్వానిస్తున్న గజల్ శ్రీనివాస్, చైతన్య రాజు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 22, ప్రభాతవార్త:** ఆంధ్ర సారస్వత పరిషత్ సంస్థ, చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఆంధ్రమేవ జయతే ! అన్న నినాదంతో తెలుగు భాషా వైభవాన్ని విశ్వవ్యాప్తం చేసే దిశగా 2024 జనవరి 5, 6, 7 తేదీల్లో అంతర్జాతీయ తెలుగు మహాసభలు జరగనున్నాయి. శ్రీ రాజరాజ నరేంద్రుల వారి పట్టాభిషేక మహోత్సవ సహస్రాబ్ది సందర్భంగా సాంస్కృతిక రాజధాని రాజమహేంద్రవరం, గైట్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో అంతర్జాతీయ తెలుగు మహాసభలు నిర్వహిస్తున్న సందర్భంగా 5 జనవరి 2024 ఉదయం 9గంటలకు జరిగే ప్రారంభోత్సవ సభకు దివ్యాశీస్సులు అందించేందుకు విశాఖ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి విచ్చేయనున్నారని పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్, చైతన్య విద్యా సంస్థల వ్యవస్థాపకులు చైతన్య రాజు తెలిపారు. వారిని విశాఖ శారదా పీఠంలో కలిసి ఆహ్వాని స్తున్నట్లు గజల్ శ్రీనివాస్ తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 23-11-2023, గురువారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం
ఏకాదశి రా.9.02, ఉత్తరాభాద్ర
సా.5.16, వ.తె.4.38-6.09,
దు.ఉ.10.01-10.46, 2) మ.2.31-3.16
శుభసమయం ఉ.5.00-5.50 అనురాధ కార్తె
రాహుకాలం మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** బ్యాంకింగ్ వ్యవహారాలు అనుకూలిస్తాయి. చిరకాల పరిచితుల సలహాలను అమలు చేస్తారు.

**వృషభం:** వివాదాస్పద అంశాలు ప్రతికూలం కాకుండా జాగ్రత్త వహిస్తారు. కార్యదక్షతను కనబరుస్తారు.

**మిథునం:** మొండి వైఖరిని కనబరుస్తారు. మూలకు పడిన పనులు కొంతవరకు పూర్తవుతాయి.

**కర్కాటకం:** ఊహాలోకాలకు తెరదించి వాస్తవికత ప్రామాణికగా అడుగులు ముందుకు వేస్తారు.

**సింహం:** కుటుంబంలో ఒకరికి నూతన ఆదాయ మార్గం లభిస్తుంది. గోప్యంగా వ్యవహరిస్తారు.

**కన్య:** ప్రయోజనాలను పదిల పరచుకోవడానికి గాను ఒదిగి ఉంటారు. ధనలాభ సూచన.

**తుల:** స్థాయికి మించి వ్యాపార వ్యవహారాలను నేర్పుగా సర్దుబాటు చేస్తారు. వాహన యోగ సూచన.

**వృశ్చికం:** కాలహరణం కాకుండా జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. మీలోని కొత్త కోణం వెలుగు చూస్తుంది.

**ధనుస్సు:** నమ్మకమే పునాదిగా ఆత్మ విశ్వాసంతో శ్రమించి మంచి ఫలితాలను సాధిస్తారు.

**మకరం:** సంతకాల విషయంలో జాగ్రత్తలు అవసరం. మంచి అవకాశాలు లభిస్తాయి.

**కుంభం:** సొంత విషయాలలో ఇతరుల మితిమీరిన జోక్యానికి అడ్డుకట్టవేస్తారు. ధనలాభం.

**మీనం:** నూతనోత్సాహాన్ని కలిగి ఉంటారు. ఇతరులు చెప్పేది ఓర్పుగా వింటారు. వస్తులాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# విశాఖలో స్కూల్ ఆటో ప్రమాదాలు



**బడికి వెళ్తుండగా ఘోరం**
**ఆటోను ఢీ కొట్టిన లారీ**
**ఎనిమిది మందికి గాయాలు, ఒకరి పరిస్థితి విషమం**
**మధురవాడ-నగరంపాలెం రోడ్డులో బోల్తా పడిన స్కూల్ ఆటో, డ్రైవర్తో పాటు ఏడుగురు విద్యార్థులకు స్వల్ప గాయాలు**
**బడి ఆటో ప్రమాదాలపై దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

**విశాఖ క్రైం- ప్రభాతవార్త** ఉదయం దాదాపు రోడ్లన్నీ బడులు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు సంబంధించిన ఆటోలు, బస్సుల రాకపోకలతో హడావిడిగిగా ఉన్నాయి. సరిగ్గా ఉదయం 7.25 ని. సమయంలో ఓ స్కూల్ ఆటోను లారీ ఢీకొట్టింది. దీంతో స్కూల్ ఆటో పల్టీలు కొట్టింది. ఆటోలో ఉన్న విద్యార్థులు రోడ్డుపై పడిపోయారు. ఆటో నుజ్జు నుజ్జు అయిపోయింది. ప్రమాదం దృశ్యాలు చాలా హృదయ విదారకంగా ఉన్నాయి. పిల్లలు బోరున ఏడుస్తూ రక్తం కారుతున్న గాయాలతో రోడ్డుపై పడి ఉండడం చూసిన వారి హృదయాలు చలించి పోయాయి. ఈ ఘటన విశాఖ నగరంలో సంగం శరత్ థియేటర్ సమీపంలో జరి గింది. వివరా ల్లోకి వెళ్తే విశాఖలోని ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి సంగం శరత్ థియేటర్ సమీపంలో బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బేతని స్కూల్ విద్యార్థులు ఆటోలో ప్రయాణిస్తున్నారు. ఆ సమయంలో అతి వేగంగా ఓ లారీ వచ్చి స్కూల్ ఆటోను ఢీకొనడంతో



ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో గాయపడ్డ విద్యార్థులకు రక్త స్రావం కావడంతో స్థానికులు హుటాహుటిన పిల్లలను స్థానిక సెవెన్ హిల్స్ ఆసుపత్రికి తరలించారు. లారీ డ్రైవర్ పరారవ్వగా స్థానికులు క్లీనర్‌ను పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఈ ప్రమాదంలో విద్యార్థులు హాసిని ప్రియా, గాయత్రీ వాణీ జయ రమ్య,, భవేష్, లక్ష్య, చార్విక్, కుశాల్ కేజీ, కేయాష్ తీవ్రంగా గాయపడ్డారు. కాగా వీరిలో పదో తరగతి విద్యార్థిని హాసిని పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదం విషయాన్ని తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు పరుగుపరుగున ఆసుపత్రికి చేరుకున్నారు. రక్తపు గాయాలతో పడి ఉన్న తమ చిన్నారులను చూసుకుని కన్నీరు మున్నీరుగా విలపించారు. ఆటో డ్రైవర్ తప్పిదం వలనే ప్రమాదం జరిగిందనేది స్పష్టంగా సీసీ టీవీ ఫుటేజ్‌లో కనిపించిందని పోలీసులు తెలిపారు. డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. రెడ్ సిగ్నల్ పడినప్పటికీ హైస్పీడ్‌లో లారీ దూసుకువచ్చి ఆటోను ఢీకొన్నట్లు పేర్కొంటున్నారు. హెవీ వెహికల్స్‌కి నిషేధం ఉన్న టైమ్‌లో సిటీలోకి లారీ రావడం చర్చనీయాంశంగా మారింది.

**మధురవాడలో మరో స్కూల్ ఆటో బోల్తా**

విశాఖ నగరంలో పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో స్కూల్ ఆటో ప్రమాదం జరిగింది. మధురవాడ, నగరంపాలెం రోడ్డు పై వెళ్తున్న స్కూల్ ఆటోకి పంది అడ్డురావడంతో డ్రైవర్ అదుపు చేసుకోలేకపోయాడు. దీంతో ఒక్కసారి ఆటో బోల్తా పడింది. ఈ మేరకు ఆటోలో ప్రయాణిస్తున్న ఏడుగురు విద్యార్థులతో పాటుగా డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి.
వెంటనే స్థానికులు అప్రమత్తమై పిల్లలను చికిత్స నిమిత్తం గాయత్రీ ఆసుపత్రికి తరలించారు.



## బాబు బెయిల్ రద్దు చేయాలని పురందేశ్వరి లేఖ రాయొచ్చుగా

### బాబుకే లేదు ష్యూరిటీ మరి ప్రజల భవిష్యత్తుకు ఆయనెలా గ్యారెంటీ ?

### ఎంపి విజయసాయి రెడ్డి

**విశాఖపట్నం, నవంబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధి** ఎవరికీ బెయిల్ వచ్చినా పురంధేశ్వరి సంతోషిస్తారని, కొందరికీ మాత్రమే బెయిల్ రద్దు చేయాలని కోరుకుంటారని, లేఖలు రాస్తుంటారని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి వ్యాఖ్యానించారు. బుధవారం సోషల్ మీడియా వేదికగా పలు అంశాలను ప్రస్తావించారు. దోచుకున్న దాంట్లో తనకు వాటా ఇచ్చే చంద్రబాబుకు బెయిల్ వచ్చిందన్న ఆనందంలో పురంధేశ్వరి తేలిపోతున్నారన్నారు. అలాంటిది ఏమీ లేదంటే చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాయగలరా అని పురంధేశ్వరిని ప్రశ్నించారు. చంద్రబాబు బెయిల్‌కే ష్యూరిటీ లేదని మరి ఆయన ప్రజల భవిష్యత్తుకు ఎలా గ్యారెంటీ ఇస్తారని ఆయన ప్రశ్నించారు. బాబు వస్తే ఇంటింటికీ లక్షలు వచ్చి పడతాయని పచ్చ వర్గం ప్రజలకు మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందని, మరి 14 ఏళ్ల సీఎంగా ఉండి ఆయన ప్రజలకు చేసిందేంటని ప్రశ్నించారు. ప్రజల చెందాల్సిన దాన్ని తాను దోచుకున్నాడో తన వాళ్లకు దోచిపెట్టాడో చెప్పాలని డిమాండ్ చేశారు. మత్స్యకారులకు ఆదుకోవడంలో జగన్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని, వారి సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తూ ఉంటుందని అన్నారు. ఓఎన్‌జీసీ పైప్ లైనుతో నష్టపోతున్న మత్స్యకారులకు ఇప్పటికే మూడు విడతల్లో 323.72 కోట్ల ఇచ్చారని నాలగవ విడతగా 161.86 కోట్ల ఆర్థిక సాయం చేస్తున్నట్లు తెలిపారు. ఆపద వేళ ఆదుకోవడంలో జగన్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని, విశాఖ హార్బర్ ఘటనలో ప్రభుత్వం స్పందించిన తీరే ఇందుకు నిదర్శనమన్నారు. ఆధునిక వైద్యం ప్రజలకు అందుబాటులోకి తెచ్చే సంకల్పంతో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రభుత్వాసుపత్రుల్లో గుండె చికిత్సకు సంబంధించి అత్యాధునికి వైద్య సదుపాయాలు కల్పిస్తోందనాన్నరు. ప్రభుత్వ బోధనాసుపత్రుల్లో గుండె చికిత్స కొరకు రాష్ట్ర ప్రభుత్వం అత్యాధునిక వైద్య సదుపాయాలు కల్పిస్తోందన్నారు. కాకినాడ, కర్నూలు జీజీహెచ్‌లలో క్యాథ్ ల్యాబ్స్ అందుబాటులోకి తెచ్చామన్నారు. ఒక్కో ఆసుపత్రిలో ఆరు కోట్లతో అత్యాధునిక యూనిట్ ఏర్పాటు చేశారన్నారు. కార్పోరేట్ ఆసుపత్రులకు ధీటుగా సీఎం జగన్ ప్రభుత్వం ఆసుపత్రుల్లో వైద్య సేవలు అభివృద్ధి చేస్తున్నారని విజయసాయి రెడ్డి తెలిపారు.

## నేటి నుండి శ్రీనివాస దివ్యానుగ్రహ హోమం



**తిరుమల,నవంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి పాదాలచెంత తిరుపతి అలిపిరిలోని సప్తగోప్రదక్షిణ మందిరంలో గురువారం నుండి నిరంతరాయంగా శ్రీనివాస దివ్యానుగ్రహహోమం నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి వెల్లడించారు. నేటి ఉదయం 9గంటలకు ఈ హోమం ప్రారంభించి,ప్రతిరోజూ సామాన్యభక్తులకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఆఫ్‌లైన్‌లో50 టిక్కెట్లు, ఆన్‌లైన్‌లో 50 టిక్కెట్లు ఇస్తున్నామని, శాశ్వత భవనం నిర్మించిన తరువాత స్లాట్‌ల విధానంలో టిక్కెట్లసంఖ్య పెంచుతామని చెప్పారు. ప్రతిరోజూ ఉదయం 9గంటల నుండి 11గంటల వరకు ఈ హోమకార్యక్రమాలు నిర్వహిస్తారు. టిటిడి ఇంజనీరింగ్ విభాగంలో 60 పోస్టులు భర్తీచేసేందుకు టిటిడి ధర్మకర్తలమండలినిర్ణయం తీసుకుందన్నారు. ఈనెల 26వతేదీ ప్రధాని నరేంద్రమోదీ తిరుమలకు వస్తున్నారని తెలిపారు.ఈ అంశాలపై బుధవారం సాయంత్రం తిరుపతి పద్మావతివిశ్రాంతి భవనంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, టిటిడి పిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి మీడియాప్రతినిధుల సమావేశం నిర్వహించారు. చాలా సంవత్సరాల తరువాత టిటిడిలో ఇంజనీరింగ్ విభాగంలో సివిల్, ఎలక్ట్రికల్ ఇంజనీర్ల 60 పోస్టులు శాశ్వత ప్రాతిపదికన నియమించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు కరుణాకర్‌రెడ్డి తెలిపారు. పారదర్శకంగా పోస్టుల భర్తీ జరుగుతుందని, ఎలాంటి సిఫార్సులకు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా జరుగుతుందన్నారు. ఛైర్మన్‌కు, బోర్డు సభ్యులకు, అధికారులకు ఎలాంటి ప్రమేయం ఉండదన్నారు. దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని అభ్యర్థులను కోరారు. చెన్నై ఐఐటి ఆధ్వర్యంలో పూర్తి పారదర్శకంగా మెరిట్ ప్రాతిపదికన ఈ నియామకాలు జరుగుతాయని వివరించారు. త్వరలో నోటిఫికేషన్ ఇవ్వబోతున్న ఉద్యోగ నియామకాల ప్రక్రియ కూడా ఇదే తరహాలో పూర్తి పారదర్శకంగా మెరిట్ ఆధారంగానే నిర్వహిస్తామని ఆయన తెలిపారు. టిటిడిలోఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను కూడా భర్తీ చేస్తామన్నారు.
తిరుపతి అలిపిరిలో దేవదేవుని పాదాలచెంత నిర్వహించతలపెట్టిన శ్రీనివాస దివ్యానుగ్రహ హోమం నిరంతరాయంగా ప్రతిరోజూ ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం వేదపండితుల ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. ఈ హోమంలో పాల్గొనేందుకు భక్తులు వెయ్యిరూపాయలు టిక్కెట్ కొనుగోలుచేసి ఇద్దరు పాల్గొనవచ్చున్నారు. పెళ్ళిరోజు, పుట్టినరోజు ,ఇతర విశేషాల రోజుల సందర్భంగా భక్తులు ఎవరైనా ఇక్కడకువచ్చి హోమం చేసుకోవచ్చని ఛైర్మన్ భూమన తెలిపారు.



## మధ్యాహ్న భోజనంలో బల్లి అస్వస్థతకు గురైన చిన్నారులు

**మదనపల్లెక్రైం, నవంబర్ 22 ప్రభాతవార్త :** పాఠశాల విద్యార్థులకు తయారు చేసిన మధ్యాహ్న భోజనంలో బల్లి పడి విద్యార్థులు అస్వస్థతకు గురైయ్యారు. సుమారు 50 మంది విద్యార్థులు ఒకేసారి అస్వస్థతకు గురికావటంతో గమనించిన పాఠశాల ఉపాధ్యాయులు చిన్నారులను ప్రైవేటు వాహనాల్లో జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఈ సంఘటన మదనపల్లె రూరల్ మండలం టేకులపాళెం పాఠశాలలో బుధవారం జరిగింది. వివరాలిలా వున్నాయి. టేకులపాళెం ప్రాథమిక పాఠశాలలో చదివే విద్యార్థులకు మధ్యాహ్నాం భోజనం నిమిత్తం ఫ్రైడ్‌రైస్, ఎగ్‌క్రరీ తయారు చేశారు. భోజన విరామంలో పిల్లలకు భోజనం వడ్డిస్తుండగా సడన్‌గా బల్లి వున్నట్లు పిల్లలు గుర్తించి గట్టిగా కేకలు వేయటంతో మిగిలిన విద్యార్థులు తింటున్న అన్నంను కిందపడేశారు. కొందరూ పిల్లలు వాంతులు వస్తున్నట్లు చేప్పటంతో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు 50 మంది విద్యార్థులను ప్రైవేటు వాహనాల్లో జిల్లా ఆస్పత్రికి తరలించారు.
వైద్యులు చిన్నారులకు వైద్యచికిత్సలు చేశారు. ఎవరికి ఎటువంటి ప్రమాదంలేదని వైద్యులు సూచించారు. చిన్నారులను ఆస్పత్రికి తీసుకొచ్చిన వెంటనే చికిత్సలు చేయకుండా ఆలస్యం చేయటంపై తల్లిదండ్రులు కొంత సేపు వైద్యులతో వాగ్వివాదం చేశారు. భోజనంతో బల్లిపడిన విషయం తెలుసుకున్న ఎంఈఓ రాజగోపాల్ ఆస్పత్రికి చేరుకుని పరిస్థితిని ఆరా తీశారు. విద్యార్థులకు ఎవరరికి ఎటువంటి ప్రమాదం లేదని తెలియటంతో అందరూ ఊపిరీ పీల్చుకున్నారు. చిన్నారులకు వైద్యం చేయించి ఇళ్లకు పంపించారు. భోజనంలో బల్లి పడి చిన్నారులు ఆస్వస్థతకు గురి అయిన విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే నవాజ్‌బాషా, ఆర్డీవో మురళీలు పరామర్శించారు. విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. జరిగిన సంఘటనపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి బాధ్యలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనంపై నిర్లక్ష్యం వద్దన్నారు. ఎవరైన తప్పుచేస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు.

## సీమలో రైల్వే కారిడార్ పనులు

### పలు రైళ్ల రద్దు - కొన్ని దారి మళ్లింపు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 22 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు, డివిజన్‌లో జరుగుతున్న రోలింగ్ కారిడార్ బ్లాక్ సాంకేతిక పనుల కారణంగా ఈ నెల 27 నుంచి డిసెంబర్ 03 వరకు వారం రోజులపాటు రైళ్లను రద్దు చేసి యుద్ధ ప్రాతిపదికన పనులు చేస్తుండటంతో రైళ్ల రాకపోకలు నిర్వహణకు అంతరాయం ఏర్పడింది. తిరుపతి-కాట్పాడి-తిరుపతి మధ్య తిరిగే నెంబర్ 07659/07582 ప్రత్యేక మెమో ఎక్స్‌ప్రెస్ రైళ్లను, కాట్పాడి-జోలార్‌పేట-కాట్పాడిల మధ్య తిరిగే నెంబర్ 06417/18 ప్రత్యేక మెమో ఎక్స్‌ప్రెస్ రైళ్లను, ఆర్కోణం-కడప-ఆర్కోణంల మధ్య తిరిగే నెంబర్ 06401/02ప్రత్యేక మెమో ఎక్స్‌ప్రెస్‌రైలు సర్వీసులను ఈ నెల 27 నుంచి డిసెంబర్ 03 వరకు రద్దు.విల్లుపురం-తిరుపతి-విల్లుపురంల మధ్య తిరిగే నెంబర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను కాట్పాడి- తిరుపతి- కాట్పాడిల మధ్య పాక్షికంగా రద్దు చేసామన్నారు. పూణే-కన్యాకుమారి-పూణేల మధ్య తిరిగే నెంబర్ 16381/82 జయంతి ఎక్స్‌ప్రెస్ రైళ్లను ధర్మవరంల మీదుగా మళ్లించారు.

## విశాఖ ఘటన షాక్‌కు గురిచేసింది: లోకేష్

**అమరావతి, నవంబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖలో జరిగిన పిల్లల ఆటో ప్రమాదం తనను షాక్‌కు గురిచేసిందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తెలిపారు. తన గుండెలను పిండేసిందన్నారు. పసిబిడ్డలకు ఏమీ కాకూడదని, తిరిగి ఆడుతూ పాడుతూ స్కూలుకు వెళ్లే రోజు రావాలని దేవుడ్ని ప్రార్థిస్తున్నానని, ధైర్యంగా ఉండాలని తల్లిదండ్రులను కోరుతున్నానన్నారు.

## జాతీయస్థాయి క్రీడల్లో ఎస్ఆర్ఎం వర్సిటీ ప్రతిభ



విజేతలైన క్రీడాకారులతో విసి మనోజ్‌కుమార్

**మంగళగిరి,నవంబర్ 22,ప్రభాతవార్త :** కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ సిల్వర్ జూబ్లి వేడుకల సందర్భంగా ఈనెల 18నుంచి 20వ తేది వరకు జరిగిన నేషనల్ లెవల్ ఇంటర ఇంజనీరింగ్ కళాశాలల క్రీడా పోటీల్లో ఏపి ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం విద్యార్థులు విశేషమైన క్రీడా పటిమను చాటి బహుమతులు గెల్చుకున్నారు.విజేతల వివరాలు ఈ విధంగా ఉన్నాయి.రోప్ స్కిప్పింగ్ సింగిల్స్ బౌన్స్ పోటీల్లో ఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ విద్యార్థి పి.విష్ణువర్ధన్‌రెడ్డి మొదటి బహుమతిని గెల్చుకున్నాడు.అదేవిధంగా రోప్ స్కిప్పింగ్ స్పీడ్ స్ప్రింట్‌లో ఇతను థర్డ్ ప్లేస్‌ను దక్కించుకున్నారు.స్పీడ్ స్ప్రింట్ రిలే,డబుల్ డచ్ పోటీల్లో ఎస్ఆర్ఎం జట్లు రన్నర్స్‌గా నిలిచాయి.టెన్నిస్ సింగిల్స్ వి.ప్రీతమ్ అద్భుతంగా ఆడి ద్వితీయ స్థానాన్ని దక్కించుకున్నాడు. మహిళల వాలీబాల్ పోటీల్లో ఏపి ఎస్ఆర్ఎం జట్టు గుడ్లవల్లేరు జట్టుతో తలపడి రన్నర్స్‌గా నిలిచింది. మహిళల బాస్కెట్‌బాల్ పోటీల్లో ఎస్ఆర్ఎం జట్టుకు రెండో స్థానం లభించింది.వాలీబాల్ జట్టుకు భవిష్య, బాస్కెట్‌బాల్ జట్టుకు రూపాలి కెప్టెన్లుగా వ్యవహరించారు. సోమవారం సాయంత్రం జరిగిన క్రీడల ముగింపు కార్యక్రమంలో నిర్వాహకులు విజేతలకు ట్రోఫీలను,పతకాలను,నగదు పారితోషికాలను అందజేశారు.ఈ సందర్భంగా విశేషమైన క్రీడాప్రతిభను చాటి విజేతలుగా నిలిచిన యూనివర్సిటీ విద్యార్థులను వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ అరోరా,స్పోర్ట్స్ అసిస్టెంట్ డైరెక్టర్ సుస్మితాకుమారి,అబ్దుల్ మొహిమిన్,కోచ్ వంశీలు అభినందించారు .క్రీడా రంగంలో మరిన్ని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని విసి మనోజ్ విద్యార్థులకు సూచించారు.

# తిరుమల సమాచారం

## బధిర పాఠశాల విద్యార్థికి మెరుగైన వైద్యం

### జెఇఒ సదాభార్గవి

**తిరుమల,నవంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతి అలిపిరిలో ఉన్న ఎస్వీ బధిర పాఠశాల వసతిగృహంలో మంగళవారం రాత్రి స్టోర్‌గది లోని టర్పం టయిన్ ఆయిల్ నోట్లో పోసుకుని ఊదుతూ నిప్పంటించే ప్రయత్నంలో తీవ్రంగా మంటల్లో గాయపడిన బి.చంద్ర విద్యార్థికి మెరుగైన వైద్యంఅందిస్తామని టిటిడి జెఇఒ సదాభార్గవి తెలిపారు. మంటలు పెరగడంతో విద్యార్థి అరుపులు విని తోటి విద్యార్థులు, వార్డెన్ ,విజిలెన్స్ సిబ్బంది గమనించి రుయా ఆస్పత్రికి తరలించారన్నారు. అతని తల్లిదండ్రులకు సమాచారం అందించి తదుపరి వైద్యం కోసం తమిళనాడు సిఎంసి ఆస్పత్రికి తరలించామన్నారు. పాఠశాలలో పెయింటింగ్స్ పనులు జజరుగుతున్న నేపథ్యంలో స్టోర్‌లో టర్పటంయిన్ ఆయిల్ ఉందన్నారు. అంతేగానీ దీనిపై ఆపోహలు, ఆరోపణలు తావులేదన్నారు.



## దైవనామస్మరణతోనే ప్రజలకు శుభాలు

### మంత్రాలయం పీఠాధిపతి సుబుధేంద్రతీర్థస్వామి

**తిరుమల,నవంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగంలో ప్రజలు నిరంతరం భగవంతుని నామస్మరణతోనే మోక్షం లభిస్తుందని, అన్నీ శుభాలు కలుగుతాయని మంత్రాలయం పీఠాధిపతి సుబుదేంద్రతీర్థస్వామి తెలిపారు. కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. బుధవారం ఉదయం శిష్యబృందంతో కలసి తిరుమలకు వచ్చిన సుబుదేంద్రతీర్థస్వామికి ఆలయం వద్ద టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు,పేష్కార్ శ్రీహరి, అర్చకులు ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు.ఆలయంలోనికి చేరుకున్న స్వామి తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. ఆనందనిలయంలోని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.
టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## పునర్నిర్మించిన పార్వేటమండపం కొత్తప్రపంచాన్ని చూసిన భావన

### -సుబుదేంద్రతీర్థస్వామి

**తిరుమల,నవంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమలకొండపై రాజులకాలంనాటి పార్వేటమండపం జీర్ణోద్ధారణచేసి పునర్నించిన తరువాత చూస్తుంటే కొత్తప్రపంచాన్ని చూసిన భావన కలిగిందని మంత్రాలయం పీఠాధిపతి సుబుదేంద్రతీర్థస్వామి కితాబిచ్చారు. అన్నమయ్య కాలంలో నిర్మించిన పార్వేట మండపాన్ని జీర్ణోద్ధారణ చేయడంపై విమర్శలు రావడంతో స్వయంగా పరిశీలించాలని భావించానన్నారు. జీర్ణోద్ధారణ చేసిన మండపంపై విమర్శలు చేయడం మంచిదికాదన్నారు. టిటిడిలో జరిగే అభివృద్ధి పనులపై విమర్శలు చేయడం మంచి పద్ధతికాదన్నారు. జీర్ణోద్ధారణ అద్భుతంగా చేసిన పాలకమండలిని,ఇఒ ధర్మారెడ్డిని అభినందిస్తున్నానన్నారు. మంత్రాలయంలో కూడా 400 సంవత్సరాల క్రితం నిర్మించిన మండపాలను కూడా పునరుద్ధరణ చేశామన్నారు. బుధవారం మధ్యాహ్నాం తిరుమలకు వచ్చిన సుబుదేంద్రతీర్థస్వామి ఇఒ ధర్మారెడ్డితో కలసి పార్వేటమండపం సందర్శించారు.

## రేపు కైశికద్వాదశి ఆస్థానం


### - ఆర్జితసేవలు ఏకాంతం

**తిరుమల,నవంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో కార్తీకమాసంలో వచ్చే కైశికద్వాదశి ఆస్థానానికి ఎంతో విశిష్టత ఉంది. శుక్రవారం వేకువజామున సూర్యోదయానికి ముందు 4.45గంటల నుండి 5.45గంటల లోపు తిరుమాఢవీధులలో ఉగ్రశ్రీనివాసమూర్తిని శ్రీదేవిభూదేవిసమేతంగా ఊరేగిస్తారు. ఆలయం లోపల ఉదయం 6గంటల నుండి 7.30గంటల వరకు కైశికద్వాదశి ఆస్థానాన్ని పురాణపారాయణం ద్వారా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా శుక్రవారం వేకువజామున నిర్వహించే సుప్రభాతం, తోమాల, అర్చన సేవలను ఏకాంతంగా నిర్వహిస్తారు. శ్రీమహావిష్ణువును మేల్కొలిపే పర్వదినాన్ని కైశికద్వాదశిగా వ్యవహరిస్తారు.



అలాగే 24వతేదీ శుక్రవారం చక్రతీర్థముక్కోటి వేడుకలు జరుగుతాయి.

## గుంతకల్లు-బేతంచెర్ల మధ్య పూర్తైన డబ్లింగ్, విద్యుత్ రైలు మార్గం - రైళ్ల నిర్వహణకు గ్రీన్ సిగ్నల్



డోన్-మల్కాపురంల మధ్య ప్రారంభమైన డబ్లింగ్, విద్యుదీకరణ రైలు మార్గం

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 22 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పల్నాడు-రాయలసీమ ప్రాంతాలను కలిపే దక్షిణ మధ్య రైల్వే గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలో చేపట్టిన డబ్లింగ్, విద్యుదీకరణ ప్రాజెక్టు పనుల్లో భాగంగా రైల్వే శాఖ తాజాగా మల్కాపురం-డోన్‌ల మధ్య 11.2 కిలోమీటర్ల ఎగువ రైలు మార్గాన్ని రెండు పూర్తి చేయడంతో మంగళవారం రైల్వే భద్రతా కమిషనర్ రంజీవ్ సక్సెనా బృందం విస్తృతంగా తనిఖీలు నిర్వహించి రైళ్ల రాకపోకలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో నల్లప్పాడు-జగ్గంబోట్ల కృష్ణాపురం (జెబికె)ల మధ్య 174 కిలోమీటర్ల మేర డబ్లింగ్, విద్యుదీకరణ ప్రయాణికుల సేవలకు అందుబాటులోకి వచ్చింది. 2016-17 ఆర్థిక సంవత్సరంలో 401 కిలోమీటర్ల గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలో డబ్లింగ్, విద్యుదీకరణ ప్రాజెక్టులను చేపట్టేందుకు వేరువేరుగా నిధులను రైల్వే శాఖ మంజూరు చేసింది. కేవలం ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి డబ్లింగ్ పనులు నిర్వహణ నిమితం రూ.3,887 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో రైల్వే శాఖ మంజూరు చేసింది. దీంతో నల్లప్పాడు-సాతలూరుల మధ్య 32 కి.మీలు, మునుమాక-జగ్గంబోట్ల కృష్ణాపురంల మధ్య-122 కి.మీలు, బేతంచెర్ల-మల్కాపురంల మధ్య-25కి.మీలు, ద్రోణాచలం-గుంతకల్లు మధ్య 71కి.మీలు కలిపి మొత్తం 270కు పైగా కిలోమీటర్లను పూర్తి చేసింది. వెరసి ప్రాజెక్టులో మొత్తంగా 264.3 కి.మీలను పూర్తి చేయగా, తాజాగా ప్రారంభించిన మల్కాపురం-డోన్ స్టేషన్‌ల మధ్య 11.2 కిలోమీటర్లతో కలిపి గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలో ఇప్పటి వరకు 281 కిలోమీటర్ల మేర డబుల్ లైన్, విద్యుత్ రైలు మార్గాలను పూర్తి కావడంతో ఈ మార్గంలోని వివిధ సెక్షన్లలో మిగిలిన 120 కిలోమీటర్ల రైలు మార్గానికి సంబంధించిన పనులు జరుగుతున్నాయి.

వార్త

పాలకులు సాధారణంగా ప్రజల వంటివారు కారు. పాలకుడు మంచివాడైతే ప్రజలు కూడా మంచివారుగా ఉంటారు.

- చాణక్యుడు

# ఆరోగ్యాన్ని కాటేస్తున్న కల్తీపాలు!

మానవుడికే కాదు పశుపక్ష్యాదుల ఆరోగ్యానికి సంకటంగా మారుతున్న కల్తీని నిరోధించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం ఫలించడం లేదు. దేశంలో రాను రాను కల్తీ పెరిగిపోతున్నది. తాగేనీటిలో కల్తీ, పప్పులో కల్తీ, ప్రాణాపాయం నుండి కాపాడే మందుల్లో కల్తీ, చివ రకు పౌష్టికాహారంగా వయసుతో ప్రమేయం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ. ఇదీఅదీ అనే తేడా లేకుండా మొత్తం కల్తీమయంగా మారిపోతున్నది. అన్నింటికంటే ముఖ్యంగా పాలల్లో కల్తీ రాను రాను ప్రమాదకరంగా మారుతున్నది. మనిషి మనుగడనే ప్రశ్నార్థకంగా చేసే సూచనలు కన్పిస్తున్నాయి. ఇంత ప్రమాదకరంగా మారుతున్నా, పొగ మంచులా అంతటా విస్తరిస్తున్నా అడిగేవారు, అడ్డగించే వారు కరవైపోతున్నా రు. ఒకరకంగా చెప్పాలంటే అవి నీతికి కల్తీకి అవినాభావ సంబంధం ఉంది. పెరుగుతున్న అవినీతికి రెట్టింపుస్థాయి లో కల్తీ జరుగుతున్నది. దీన్ని అరికట్టేందుకు చట్టాలున్నా యి. ఆ చట్టాలు అమలు చేసి కల్తీ జరగకుండా నిరోధిం చేందుకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. అయినా ఫలితం లేకుండాపోతున్నది. భారతదేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కల్తీ మానవ జీవనానికి సవాలుగా మారుతున్నా భారత్‌లో అత్యంత ప్రమాదకరంగా పరిణ మిస్తున్నదనే సంకేతాలు వెలువడుతున్నాయి. ఇదేదో మూడోకంటికి తెలియకుండా జరగడం లేదు. బహిరంగ వ్యాపారమే. యూరియా లాంటి రసాయనిక ఎరువులను కలిపి తయారు చేసిన పాలను అమ్ముతున్నారు. అసలు స్వచ్ఛమైన పాల లభ్యత అనేది సమస్యగా మారిపోయిం ది. విచ్చలవిడిగా సాగుతున్న పాల కల్తీ ప్రజారోగ్యానికి సవాలుగా పరిణమిస్తున్నది. ఎన్నో సందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కూడా కల్పించుకోవాల్సి న పరిస్థితులు ఏర్పడ్డాయి. దేశ ప్రజలకు విక్రయించే పాలల్లోఅరవైశాతంపైగా కల్తీయేనన్న వాస్తవాన్ని సాక్ష్యాత్తు జాతీయ ఆహార భద్రతా ప్రమాణాల మండలి ఏనాడో వెల్లడిం చింది. అప్పట్లో దేశంలో వివిధ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తే అధికశాతం శాంపిల్స్ లో కల్తీ బయటపడింది. ఇలాంటి సందర్భాల్లో దేశ ఉన్నత న్యాయస్థానం కల్పిం చుకొని ఇంతపెద్ద సమస్యపై పాలకులు ఏం చేస్తున్నారని చెప్పమంటూ నిగ్గుతీసి అడిగింది. ఈ దురాగతాలను నిలువరించడంలో విఫల మవుతున్న అధికారగణంపై ఎలాంటి చర్యలు తీసుకుం టున్నారంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ప్రశ్నించిన సందర్భాలున్నా యి. యేడాదియేడాదికి పాల వినియోగం అంతకంతకు పెరుగుతుంటే ఉత్పత్తులు ఆ స్థాయిలో పెరగడం లేదు కదా తగ్గుతున్నాయి. ప్రస్తుతం లెక్కల ప్రకారం దేశవ్యాప్తంగా దాదాపు ముప్ఫైశాతం పైగా లోటు కన్పిస్తున్నట్లు అధికారవర్గాలే అంగీకరిస్తున్నాయి. రాబోయే వేసవిలో పరిస్థితి మరింత పెరగవచ్చునని అంచనాలు వెలువడుతున్నాయి. వినియోగం,ఉత్పత్తుల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని భర్తీ చేసేందుకు కల్తీ పాలను ప్రవేశపెడుతున్నారు. హోటళ్లలో విక్రయించే పన్నీర్‌బటర్ మసాల వంటి కూరల్లో సింథటిక్‌పాలను అధికంగా వాడుతున్నట్లు బయటపడింది. బీహార్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్ లాంటి రాష్ట్రాల్లో తనిఖీలు చేస్తే భారీ ఎత్తున కల్తీ బయటపడింది. తెలుగు రాష్ట్రాల్లో కల్తీ చేస్తున్న వ్యాపారులు ఎన్నోసార్లు పట్టుబడ్డారు. ఒక వ్యాపారిపై దాడి చేసి యూరియా, డిటర్జెంట్ వంటి రసాయనికాలతో తయారు చేసిన కృత్రిమ పాలను స్వాధీనం చేసుకున్నా గ్రామాల నుంచి వచ్చే పాల అమ్మకందారులు ఎక్కడపడితే అక్కడ, ఏనీళ్ల అంటే ఆ నీళ్ల పాలల్లో కలుపుతున్నారు. ఫ్లోరైడ్ రసాయనికాలు ఉన్న నీళ్లను కలపడంతో ప్రజారోగ్యంపై ఎంత ప్రభావం పడుతున్నదో గుర్తించడం లేదు. పాల ఉత్పత్తిని పెంచేందుకు పాలకులు ప్రవేశపెడుతున్న పథకాలు అంతగా సఫలీకృతం కావడం లేదు. భారీ ఎత్తున చిన్న,సన్నకారు రైతులకు సమృద్ధిగా పాలిచ్చే సంకరజాతి ఆవులను, గేదెలను సరఫరా చేశారు. అందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో గిట్టుబాటు కాక అధికశాతం మందిరైతులు పాడిపశువులను అమ్ముకున్నారు. గ్రామాల నుంచి కాకుండా పట్టణాలు,నగరాల నుండే గ్రామాలకు పాలు సరఫరా అయ్యే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న డయిరీలు నష్టాల బాటలో మూసివేతకు దగ్గరకు చేరుకున్నాయి.రాజకీయ జోక్యం పెరగడం కూడా ఈ డయిరీల పరిస్థితి దిగజారిపోతు న్నది. తెలుగు రాష్ట్రాల్లో వేళ్లమీద లెక్కపెట్టగలిగిన కొన్ని డయిరీలు తప్ప మిగిలిన డయిరీలు నష్టాల ఊబిలో దిగజారిపోతున్నాయి. ప్రభుత్వం వద్ద ఒక నిర్దిష్టమైన ప్రణాళిక లేకపోవడం, పాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకోకపోవడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. మహాత్ముడు కూడా వ్యవసాయ అనుబంధ రాబడి పెంచితేనే కోట్లాది గ్రామీణ పేదల పరిస్థితి మెరుగుపడుతుందని ఎన్నోసార్లు వక్కాణించారు. పాల ఉత్పత్తి అందుకు ఒకమార్గమని ఆనాడు ఆయన పిలుపునిచ్చారు. పాలకులు ఇప్పటికైనా పాల ఉత్పత్తిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సి న అవసరం ఉంది. పథకాలు చేపట్టడం,సబ్సిడీలు ఇవ్వడంతోనే సరిపోదు. పాడి రైతులకు కావాల్సి న మౌలిక వసతులు కల్పించాల్సి న అవసరం ఉంది. ముఖ్యంగా దాణా, నిర్వహణ ఖర్చులు పెరిగిపోవడంతో గిట్టుబాటుకాక రైతులు పాడిపరిశ్రమకు మంగళంపాడుతున్నారు. ఈ పరిస్థితులను అధిగమించేందుకు నిర్దిష్టమైన ప్రణాళికతో, పథకాలతో ప్రోత్సా హకాలు ఇస్తూ పాడిరైతులకు చేయూతనివ్వాల్సి న తరుణమిది.

> కాగితం నాణ్యమైనది అయ్యే కొద్దీ మరక మరింత స్పష్టంగా కన్పిస్తుంది.



ఛార్లెస్ కాలెబ్ కాల్టన్

> భోగాలు పెరిగితే నరుడు రోగాలపాలై కన్నీరు కార్చక తప్పదు.



సత్యసాయి బాబా

## ప్రజావాక్కు



### మద్దతు ధర పెంచాలి

ఈ సంవత్సరం వర్షాకాలంలో వానలు సరిగా పడక అనావృష్టి ఏర్పడింది.వానలు సకాలంలో కురవకపోవడం వల్ల ప్రతికూల వాతావరణంలో పత్తి దిగుబడులు చాలావరకు తగ్గిపోయాయి. ప్రస్తుతం మార్కెట్లో పత్తి క్వింటాకు 6,730 రూపాయలుగా ఉంది.పెరిగిన పంట సాగు ఖర్చులకు ఈ ధరలు రైతులందరికీ ఏ మాత్రం గిట్టుబాటుకావడం లేదు. అన్నదాతలు ఆరుగాలం కష్టపడి పనిచేసి పంటలు పండించే పంటల ధరలను మాత్రం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచడం లేదు. పంట సాగు కోసం పెట్టిన పెట్టుబడిలో 50శాతం కలిపిమద్దతు ధరను నిర్ణయించాలని స్వామినాథన్ కమిటీ సిఫార్సులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదు. దీనివల్ల అన్నదాతలు తీవ్రంగా నష్టపోతున్నారు. కావునా ప్రభుత్వాలు ఇప్పటికైనా కర్షకులు పండించే పంటలకి అయ్యే సాగు ఖర్చులను కూడా లెక్కలోకి తీసుకొని వారు నష్టపోకుండా అన్ని పంటల మద్దతు ధరలను పెంచి అన్నదాతలను ఆదుకోవాలి.

-కూరపాటి శ్రవణ, హైదరాబాద్

### భవిష్యత్తు అంధకారమే!

రాష్ట్రాభివృద్ధి, తలసరి ఆదాయం గణనీయంగా పెరిగాయని పాలకులు చేస్తున్న వాదనలో నిజం లేదు. వివిధ కారణాలతో పరిశ్రమలు మూతబడుతున్నాయి.కొత్తగా పరిశ్రమలు రావడం లేదు. పల్లెలు, పట్టణాల నుంచి ఉపాధి కోసం ప్రజలు గతంలో ఎన్నడూలేని విధంగా ఇతర రాష్ట్రాలకు భారీగా తరలి వెళుతున్నారు.ద్విచక్ర వాహన కొనుగోళ్లు దేశవ్యాప్తంగా పెరుగుతుంటే అందుకు భిన్నంగా మన రాష్ట్రంలో తగ్గిపోతున్నాయి. కనీసం పెట్టిన పెట్టుబడులు రాక రైతులు రుణాల ఊబిలో కూరుకుపోతున్నారు. మరోవైపుపెరిగిన ధరలతో మధ్యతరగతి ప్రజలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఇది నిజం.

-ఎన్.రామకృష్ణ, జగిత్యాలజిల్లా

### మన ఊరు-మన బడి

తెలంగాణలో రెండో విడత 'మన ఊరు మన బడి' కార్యక్రమంకింద మరిన్ని పాఠశాలలను గుర్తించవలసిన అవసరం, అవశ్యకత చాలా ఉంది. చాలా పాఠశాలలకు మౌలిక వసతుల రూపకల్పన జరగవలసిన అవసరం ఉంది. మన ఊరు, మన బడి కార్యక్రమం కింద పాఠశాలలు గుర్తిస్తే అదనపుగదులు, ప్రహారిగోడలు,ఇతర సౌకర్యాలు సమకూరుతాయి. సాధ్యమైనంత త్వరగా ప్రభుత్వం రెండోవిడత మన ఊరు, మన బడి కింద పాఠశాలలను గుర్తించాలి.

- షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### పాల కేంద్రాల్లో తనిఖీలు చేపట్టాలి

పాలను ఎక్కువ కాలం నిలువ ఉంచేందుకు శవాలకు ఉపయోగించే ఫార్మాల్డిహైడ్‌ను అందులోవాడుతున్నట్టు ఇటీవలే ఆహార భద్రత అధికారులు గుర్తించడం యధేచ్ఛగా జరుగుతున్న పాల దందాకునిదర్శనం.యాదాద్రిజిల్లా కొండమడుగులో అధికారుల తనిఖీల్లో బండారం బయటపడింది. ఇలాంటి కల్తీ ఘటనలు గతంలో వెలుగు చూశాయి. ఈ జిల్లాలోని పల్లెల నుంచి పట్నానికి అత్యధిక పాలసరఫరా జరుగుతుంది.ఇలా జరగడం ప్రజల ఆరోగ్యం,ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తుంది. రాష్ట్రంలోని ప్రతి పాల సేకరణ, శుద్ధి కేంద్రాల్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలి. వాటి అనుమతులు రద్దు చేసి భారీగా జరిమానా విధించాలి. నెలలో కనీసం రెండుసార్లు చేపట్టాలి. ఒక చోట నుంచి మరోచోటికి పాలు సరఫరా చేసే వాహనాలను దారుల్లో పోలీసులు, విజిలెన్స్ అధికారులు తనిఖీ నిర్వహించాలి. ప్రజలు నేరుగా పాడి రైతుల నుంచి పాలు సమకూర్చుకొని ఆరోగ్యం కాపాడుకోవాలి.

-టి.గణేష్, యాదాద్రిజిల్లా

### వైద్యసదుపాయాలు పటిష్టం చేయాలి

తెలుగురాష్ట్రాల్లో అనేక ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శ్రీశైలం, తిరుపతి, మంత్రాలయం,బ్రహ్మంగారి మఠం,యాగంటి, మహానంది, కాళహస్తి, ద్వారకాతిరుమల, అన్నవరం ఇలా అనేక పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. ఈ పుణ్యక్షేత్రాలకు దేశంలో అన్ని ప్రాంతాల నుంచి యాత్రికులు వస్తుంటారు. యాత్రికుల కోసం మెరుగైన వైద్య సదుపాయాలు కూడా ప్రభుత్వం కల్పించాలి. ఒక్కొక్కసారి యాత్రలకు వచ్చిన యాత్రికులు అస్వస్థతకు గురవుతుంటారు. వారికి వైద్యం అవసరం.

-ఎస్. రవి, సూర్యాపేటజిల్లా

### భాషా పండితుల సమస్యలు తీర్చండి!

దశాబ్దాల నుండి ద్వితీయశ్రేణి భాషాపండితులుగా పని చేస్తున్న పండితులను స్కూల్ అసిస్టెంట్ స్థాయికి పెంచాలనే సంకల్పంతో, వారి సమస్యలను అర్థం చేసుకున్న మాతృభాషాభిమాని,ముఖ్యమంత్రిచంద్రశేఖర రావు 2018 ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా హామీ ఇవ్వడం భాషా పండితులకు సంతోషాన్ని ఇచ్చింది. అందుకు అనుగుణంగా చర్యలకు పూనుకున్నది. జీవో 2,3లను కూడా జారీ చేసింది. ఎలాంటి పదోన్నతులు లేక పదవీ విరమణ చేస్తున్న భాషా పండితుల కలను సాకారం చేసే దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలి.

-వై. చంద్రకాంత్‌గౌడ్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com


# ఉద్యమ నేలపై ఎగిరే జెండా ఎవరిది?

*తెలంగాణ శాసనసభ ఎన్నికలలో పోటీ నువ్వానేనా అనే విధంగా మారిపోయిన తరు ణంలో ఎంఐఎం బిజెపిలు గెలుచుకునే సీట్లు కీలకం కాబోతున్నా యనే అభిప్రాయం కూడా వ్యక్తం అవుతుంది. మోసపోతే గోస పడతారని బిఆర్ఎస్ ప్రచారం చేస్తుంటే మార్పు రావాలి. కాంగ్రెస్ రావాలని కాంగ్రెస్ ప్రచారం చేస్తుంది. కానీ గెలుపు ఎవరిది అనేది డిసెంబర్ 3న జరిగే ఓట్ల లెక్కింపులోనే తెలుతుంది. మెరుగైన మార్పు ప్రజాస్వామ్యవ్యవస్థల సహజ లక్షణం. తెలంగాణ కూడా పాలనలో గుణాత్మకమైన మార్పుని కోరుకుంటుంది.కాబట్టి ప్రజలే అంతిమ నిర్ణేతలు. ఎవరినైనా ఏ పార్టీనైనా ప్రజలే గెలిపిస్తారు. ప్రజలే ఓడిస్తారు. అదే ప్రజాస్వామ్య వ్యవస్థల బలం గొప్పతనం.*



డాక్టర్ తిరునహరి శేషు

తెలంగాణ లాంటి ఉద్యమ నేలపై తమ జెండా మరొకసారి ఎగరాలని అధికార బిఆర్ఎస్ ఎలాగైనా తెలంగాణ రాష్ట్ర శాసన ఎన్నికలలో గెలిచి దేశవ్యాప్తంగా తన ప్రభావాన్ని పెంచుకోవాలని కాంగ్రెస్ తెలంగాణలో గెలిచి దక్షిణాదిలో విస్తరించడం ద్వారా మరింత బలపడాలని బిజెపిలు తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలను వేదికగా చేసుకొని గెలుపు కోసం రాజకీయ వ్యూహాలను రూపొందించుకుంటున్నాయి. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత మూడోసారి జరుగుతున్న ఎన్నికలలో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపిల మధ్య త్రిముఖ పోరు జరుగుతున్నా ప్రధాన పోటీ మాత్రం అధికార బిఆర్ఎస్ ప్రతిపక్ష కాంగ్రెస్‌ల మధ్యనే ఉన్నట్లుగా కనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన ఒక దశాబ్దం అవుతున్న నేపథ్యంలో రెండు పర్యాయాలు అధికారంలోకి వచ్చిన పాలక బిఆర్ఎస్ పార్టీకి అభివృద్ధి సంక్షేమం ప్రతిపక్ష కాంగ్రెస్, బిజెపిలకి ప్రభుత్వ వైఫల్యాలు ప్రధాన ఎన్నికల అస్త్రాలుగా కనిపిస్తున్నాయి. తెలంగాణ తెచ్చిన పార్టీ, తెలంగాణ ఇచ్చిన పార్టీ తెలంగాణ ఏర్పాటుకు మద్దతు ఇచ్చిన పార్టీలలో ఎవరికి ఓటరు వీరగంధం దిద్దబోతున్నారనే చర్చలు విశ్లేషణలు జరుగుతున్నాయి. దశాబ్దకాలంగా మా పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సంక్షేమంలో దేశంలోనే అగ్రగామిగా నిలబడింది. కాబట్టి తెలంగాణలో పాలన ఇదే విధంగా కొనసాగాలంటే మాకు మరొక అవకాశం ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ ప్రజలను కోరుతుంది. సాధించింది ఎంతో ఉంది. సాధించాల్సింది ఇంకా ఉంది. అప్పుడెట్లుండే తెలంగాణ ఇప్పుడు ఎట్లా అయింది. తెలంగాణ లాంటి నినాదాలతో ఓటర్లను ప్రసన్నం చేసుకుని మళ్లీ అధికారంలోకి రావడానికి బిఆర్ఎస్ ప్రయత్నిస్తుంది. రైతుబంధు, కళ్యాణలక్ష్మి, దళిత బంధు, 24 గంటల కరెంటు, నీళ్ల లాంటి వాటితోపాటు కొత్తగా మేనిఫెస్టోలో ప్రకటించిన కెసిఆర్ బీమా అన్నపూర్ణ, సౌభాగ్యలక్ష్మి, గ్యాస్ సిలిండర్ ధర తగ్గింపు లాంటి హామీలు మరొకసారి గెలిపించి పెడతాయని బిఆర్ఎస్ విశ్వసిస్తుంది. బిఆర్ఎస్ సంస్థాగతంగా బలంగా ఉండటం అధికారంలో ఉండటం గతంలో రెండుసార్లు జరిగిన ఎన్నికలలో 53 నియోజకవర్గాల్లో రెండుసార్లు గెలుపొందడటం, ఉత్తర తెలంగాణలో పార్టీ బలంగా ఉండటం, పార్టీ తరపున బలమైన అభ్యర్థులు పోటీ పడటం లాంటి అంశాలు బిఆర్ఎస్‌కి కలిసి వచ్చేవే. కానీ పది సంవత్సరాలుగా అధికారంలో ఉండటం వలన ప్రభుత్వంపై ప్రజలలో ఏర్పడే ప్రభుత్వ ప్రజావ్యతిరేకత స్థానికంగా ఎమ్మెల్యేలపై ఏర్పడిన ప్రజావ్యతిరేకత ప్రభుత్వ పథకాలలో ముఖ్యంగా దళితబంధు, డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణంలో ప్రాజెక్టుల నిర్మాణంలో జరిగిన అవినీతి పేపర్ లీకేజీ పరీక్షల నిర్వహణలో వైఫల్యాలు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో వైఫల్యం వలన యువతలో ప్రభుత్వంపై ఏర్పడిన వ్యతిరేకత బిఆర్ఎస్ పార్టీ మెజార్టీకి ప్రభుత్వ ఏర్పాటుకు కావలసిన సీట్లలో గెలవలేకపోవచ్చు అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో రెండు పర్యాయాలు గెలుపు ముంగిట చతికిలబడి భంగపాటుకు గురైన కాంగ్రెస్ పార్టీ ఈసారైనా గెలవాలనే పట్టుదలతో సమిష్టిగా బలంగా పనిచేస్తుంది. కర్ణాటక ఎన్నికలలో గెలుపు తర్వాత కాంగ్రెస్‌లోకి భారీగా చేరికల వలన పార్టీ శ్రేణులలో పెరిగిన ఆత్మవిశ్వాసం కాంగ్రెస్ పార్టీకి గెలుపుపై



ధీమాను పెంచిందనే చెప్పాలి. కాంగ్రెస్ పార్టీ దేశంలో రాష్ట్రంలో నాయకత్వ సమస్య నుండి బయటపడటం వలన కాంగ్రెస్ ఎన్నికలలో గతంలోకంటే భిన్నంగా పనిచేస్తుందనే చెప్పాలి. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వం బలమైన సామాజిక వర్గం చేతిలో ఉండటం కాంగ్రెస్ సంప్రదాయక ఓటు బ్యాంకు షెడ్యూల్ కులాలు,షెడ్యూల్ తెగలలో పార్టీ బలంగా ఉండటం, జాతీయ అంశాల దృష్ట్యా ఈసారి బిఆర్ఎస్ వైపుకి కాకుండా మైనార్టీ వర్గాలు కాంగ్రెస్ వైపుకి మొగ్గుచూపడం బిఆర్ఎస్, బిజెపిలు రెండు ఒకటే అనే ప్రచారాన్ని క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ బలంగా తీసుకుపోవడం వలన ప్రభుత్వం ప్రజావ్యతిరేక ఓటులో పెద్దగా చీలిక లేకపోవడం వలన కాంగ్రెస్ తన బలాన్ని గణనీయంగా పెంచుకోబోతుందనే చెప్పాలి. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు, ఐదు డిక్లరేషన్లు మేనిఫెస్టోలో అన్నివర్గాలకి భారీ ప్యాకేజీ ప్రకటించడంతోపాటు కాంగ్రెస్ గెలుస్తుంది, కాంగ్రెస్ గెలవాలి అనే పాజిటివ్ వేవ్ కాంగ్రెస్‌ని విజయపదంలో నడిపిస్తుందని కాంగ్రెస్ శ్రేణులు విశ్వసిస్తున్నాయి. ఉత్తర తెలంగాణలో కాంగ్రెస్ బలహీనంగా ఉండటం గత శాసనసభ ఎన్నికలలో ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ వరంగల్ జిల్లాల్లో ఉన్న 54 శాసనసభ స్థానాల్లో కాంగ్రెస్ కేవలం ఆరు స్థానాలలో మాత్రమే విజయం సాధించడం, అలాగే 15 శాసనసభ స్థానాలు ఉన్న హైదరాబాద్ జిల్లాలో గత రెండు ఎన్నికలలో ఒక్క శాసనసభ స్థానాన్ని కూడా కాంగ్రెస్ పార్టీ గెలవకపోవడం, ఈసారి కూడా గెలిచే పరిస్థితులు లేకపోవడం దరిదాపు 30 నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ నుండి బలమైన అభ్యర్థులు లేకపోవడం కాంగ్రెస్ విజయంపై సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. 2019 లోక్‌సభ ఎన్నికలలో బిజెపి తెలంగాణ నాలుగు లోక్‌సభ స్థానాలు గెలిచిన తర్వాత బిజెపి గ్రాఫ్ పెద్దఎత్తున పెరిగింది. ఒక దశలో బిఆర్ఎస్‌కి బలమైన ప్రత్యామ్నాయంగా భారతీయ జనతాపార్టీ ఎదిగింది. కానీ కర్ణాటక ఎన్నికల ఫలితాల తర్వాత బిజెపిలో అంతర్గత పరిణామాలు ఎన్నికల రేసులో బిజెపిని అనివార్యంగా వెనుకబడేశాయి. అయితే బిజెపి చివరి అస్త్రంగా పార్టీని బలంగా నిలబెట్టడానికి బిసి ముఖ్యమంత్రి ఎస్సీ వర్గీకరణ లాంటి సోషల్ ఇంజినీరింగ్ ఫార్ములాను ఎన్నికల తెరపైకి తెచ్చింది. బిజెపి సోషల్ ఇంజినీరింగ్ ఫార్ములా బలమైనదైనప్పటికీ తక్షణం బిజెపికి లబ్ధి చేకూర్చకపోవచ్చు అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గిరిజన విశ్వవిద్యాలయం పసుపు బోర్డు ప్రకటన ఉత్తర తెలంగాణలో బిజెపికి కొంత సానుకూల రాజకీయ వాతావరణాన్ని కల్పించినా అది పార్టీ గెలుపులో పెద్దగా ఉపయోగపడకపోవచ్చు. బలమైన కీలకమైన వ్యక్తులు పార్టీని వీడటం బిఆర్ఎస్ బిజెపికి అంతర్గత అవగాహన ఉంది. రెండు పార్టీలు ఒకటే అనే ప్రచారం క్షేత్రస్థాయికి వెళ్లడం వలన బిజెపికి రాజకీయంగా నష్టం జరిగింది. బిజెపి తను గెలవకపోయినాతనకి దేశవ్యాప్తంగా నష్టం జరగకుండా ఉండే విధానాన్ని తెలంగాణ ఎన్నికలలో అనుసరించబోతుందనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో గెలిచిన పార్టీ దేశ రాజకీయాలను ప్రభావితం చేసే అవకాశం ఉంది. కాబట్టి గెలుపుని మూడు పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ గెలిస్తే జాతీయ రాజకీయాలలో బలమైన ప్రత్యామ్నాయంగా ఎదగటానికి కాంగ్రెస్‌తో పొసగని పార్టీలతో కూటమిగా ఏర్పడటానికి మొదటి అడుగు పడుతుంది. కాంగ్రెస్ గెలిస్తే 2024లోక్‌సభ ఎన్నికల నాటికి పార్టీబలం పెరిగి బిజెపిని ఎదుర్కొనే శక్తి పెరుగుతుంది. తెలంగాణ శాసనసభ ఎన్నికలలో పోటీ నువ్వానేనా అనే విధంగా మారిపోయిన తరుణంలో ఎంఐఎం బిజెపిలు గెలుచుకునే సీట్లు కీలకం కాబోతున్నాయనే అభిప్రాయం కూడా వ్యక్తం అవుతుంది. మోసపోతే గోస పడతారని బిఆర్ఎస్ ప్రచారం చేస్తుంటే మార్పు రావాలి. కాంగ్రెస్ రావాలని కాంగ్రెస్ ప్రచారం చేస్తుంది. కానీ గెలుపు ఎవరిది అనేదిడిసెంబర్ 3న జరిగే ఓట్ల లెక్కింపులోనే తెలుతుంది. మెరుగైన మార్పు ప్రజాస్వామ్యవ్యవస్థల సహజలక్షణం. తెలంగాణ కూడా పాలనలో గుణాత్మకమైన మార్పుని కోరుకుంటుంది.కాబట్టి ప్రజలే అంతిమ నిర్ణేతలు. ఎవరినైనా ఏ పార్టీనైనా ప్రజలే గెలిపిస్తారు. ప్రజలే ఓడిస్తారు. అదే ప్రజాస్వామ్య వ్యవస్థల బలం గొప్పతనం. ●

# వేతనాల్లో అసమానతలు తగ్గేదెలా?

దుంగ జయరాం


రెండువేల ఇరవైమూడు సంవత్సరానికి గాను ఆర్థిక శాస్త్రంలో ప్రతిష్టాత్మక నోబెల్ బహుమతిని అమెరికాకు చెందిన ఆర్థికవేత్త, ప్రొఫెసర్ క్లాడియా గోల్డిన్‌కి వరించింది. స్త్రీ పురుషుల మధ్య వేతనాలు, లేబర్ మార్కెట్ అసమానతలకు గల కారణాలను విశ్లేషణ చేసినందుకుగాను ఈమె ఈ అవార్డును పొందారు.గత 200 సంవత్సరాలుగా పనిచేసే ప్రదేశంలో మహిళలు భాగస్వామ్యాన్ని ఈమె అధ్యయనం చేసి ఈ అసమానతలకు కారణాలు వివరించారు.ఈ తరుణంలో ప్రపంచవ్యాప్తంగా పనిచేసే ప్రదేశంలో స్త్రీ,పురుషుల ఆదాయాల వ్యత్యాసాన్ని ఒకసారి చూసుకుంటే,ఉత్పాదక ఉపాధి రంగంలో స్త్రీలు, పురుషులందరికీ సమాన విలువ కలిగిన పనికి సమాన వేతనం కల్పించడం. ఆర్థిక వృద్ధిని గణనీయస్థాయిలో ముందుకు తీసుకుపోవడానికి దోహదం చేస్తుంది. అన్నిరంగాలలో లింగ వివక్షతకు తావుండకూడదని యు.యన్.ఓ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో పొందుపర్చుకున్నప్పటికి, సమాన విలువ కలిగిన పనికి సమాన వేతనం పొందడంలో అన్ని ప్రాంతాలలో స్త్రీలు,పురుషులు కంటే తక్కువ వేతనం పొందుతున్నారని, ప్రపంచవ్యాప్తంగా 20శాతం లింగ వేతన వ్యత్యాసం ఉందని, ఈ అంతరాన్ని తగ్గించడంలో పురోగతి నెమ్మదిగా ఉందని, పురుషులు, మహిళలకు సమాన వేతనం విస్తృతంగా ఆమోదించబడినప్పటికీ, ఆచరణలో దానిని వర్తింపచేయడం కష్టంతో కూడుకున్న పని అని ఐక్యరాజ్యసమితి నివేదికలు తెలుపుతున్నాయి. సమానవ వేతనం సాధించడం మానవ హక్కులు, లింగ సమానత్వానికి ఒక ముఖ్యమైన మైలురాయి. సమాన చెల్లింపు అంతర్జాతీయ కూటమి అనేది ప్రస్తుతం ప్రపంచ, ప్రాంతీయ,జాతీయ స్థాయిలలో లింగ వేతన వ్యత్యాసాన్ని తగ్గించడానికి పనిచేస్తున్న ఏకైక కూటమి. ప్రాంతీయంగా విస్తృత అసమానతలతో ప్రపంచవ్యాప్తంగా పురుషుల కంటే మహిళలు ఎక్కువగా నిరుద్యోగులుగా ఉన్నారు. ఉద్యోగం చేస్తున్నమహిళల్లో కేవలం 28శాతం మంది మాత్రమేవేతనంతో కూడిన ప్రసూతి సెలవులను పొందుతున్నారు. స్త్రీలు, పురుషుల కంటే కనీసం రెండున్నర రెట్లు ఎక్కువజీతం లేని గృహ, సంరక్షణ పనులను నిర్వహిస్తున్నారు.ఉప-సహారా ఆఫ్రికా, దక్షిణాసియాలో లింగ వేతనవ్యత్యాసం వరుసగా నాలుగు, 14 శాతంగా ఉంది.ఇంకా పిల్లలతో ఉన్న స్త్రీలు, పిల్లలు లేని స్త్రీల కన్న తక్కువ వేతనాన్ని పొందుతున్నారు. దీనిని మాతృత్వ వేతనా వ్యత్యాసం అనికూడా పిలుస్తారు. ఈ వ్యత్యాసం కూడా వరుసగా 4, 14 శాతాలుగా ఉన్నాయి. ఆర్థికశాస్త్రంలో మనదేశం నుండి నోబెల్ బహుమతి పొందిన అమర్త్యసేన్ మనదేశంలో ఏడురకాల అసమానతలు ఉన్నాయని తెలిపారు. అవి మరణాల అసమానత, జన్మత: అసమానత, ఉపాధి అసమానత, యాజమాన్య అసమానత,ప్రత్యేక అవకాశాల అసమానత, ప్రాథమిక సౌకర్యాల అసమానత, గృహ అసమానత, మనదేశం అధిక జనాభాతోపాటు విస్తృత మార్కెట్ కలిగి ఉండటం మూలాన ప్రపంచ ఆర్థిక, నిర్మాణాత్మక అభివృద్ధిని ప్రభావితం చేసే ముఖ్యమైన దేశాలలో మనదేశం ఒకటిగా నిలుస్తుంది. ఈ అభివృద్ధి సాధించడానికి మనదేశ లేబర్ మార్కెట్లో పురుషులతో పాటుగా మహిళల వాటా కూడా కీలకపాత్ర కలిగి ఉన్నారు. అయినా మనదేశం లేబర్ మార్కెట్‌లో అసమానతలు ఉన్నాయి. ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ డేటా ప్రకారం మనదేశంలో ఉపాధి లింగ వ్యత్యాసం 50.9శాతం ఉంది. 70.1శాతం పురుషులతో పోలిస్తే శ్రామికశక్తిలో 19.2 శాతం మహిళలు మాత్రమే ఉన్నారు. భారతదేశంలో కాలక్రమేణా లింగ వేతన వ్యత్యాసాన్ని తగ్గించడంలో ఎప్పుకోదగ్గ పురోగతి ఉన్నప్పటికీ అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం వ్యత్యాసం ఎక్కువగా ఉంది. 1993-94లో పురుషులతో పోలిస్తే భారతీయ మహిళలు సగటు 48శాతం తక్కువ సంపాదించారు. నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్ లేబర్ ఫోర్స్ సర్వే డేటాప్రకారం 2018-19లో ఈ వ్యత్యాసం28శాతానికి తగ్గింది.అధిక సంస్థలలో మహిళలపని సామర్థ్యాన్ని తక్కువగా అంచనా వేస్తున్నారు.మాతృత్వ వేతనా వ్యత్యాసం మన దేశంలో కూడా ఉంది. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ జెండర్ గ్యాప్ రిపోర్టు 2022 ప్రకారం,భారతదేశం 146 దేశాలలో 135వ స్థానంలో ఉంది. లింగవేతన వ్యత్యాసాన్ని పూడ్చేందుకు భారతదేశం అనేక చట్టాలను తీసుకువచ్చింది.1948లో కనీస వేతనాల చట్టాన్ని రూపొందించింది. 1976లో సమాన వేతన చట్టాన్ని ఆమోదించిన అగ్రగామి దేశాల్లో మనదేశం ఒకటి.మనదేశంరెండు చట్టాల్లోనూ 2019 సమగ్ర సంస్కరణలు చేపట్టి వేతనాలపై కోడ్‌ను రూపొందించింది.దీనిద్వారా ప్రత్యక్షంగా కార్యక్రమంలో పాల్గొన్న మహిళా కార్మికుల వేతన స్థాయిలను పెరగడం, పరోక్షంగా అధిక సంపాదన ద్వారా వ్యవసాయ వృత్తులలో పాల్గొన్న మహిళలకు ప్రయోజనాలు చేకూర్చింది.స్కిల్ ఇండియా మిషన్ లింగ వేతన వ్యత్యాసాన్ని తగ్గించగలుగుతుంది. ●

# ఇచ్చంపల్లి, పోలవరం ఏదైనా ఎపికి నష్టమే!



వి.శంకరయ్య

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎంతకైనా తెగిస్తుందనేందుకు గోదావరి, కావేరి అనుసంధానంపై గైకొంటున్న చర్యలే మరొక తార్కారణం. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర నష్టం కలిగించే కృష్ణజలాలు తిరిగి రెండు రాష్ట్రాల మధ్య పంపిణీకి కొత్త ట్రిబ్యునల్ నియామకానికి ఆదేశాలు జారీ చేసింది. గత పాతిక సంవత్సరాలుగా నానుతున్న మహానది కావేరీ అనుసంధానం పక్కనపెట్టి గోదావరి కావేరి అనుసంధానానికి తీవ్ర యత్నాలుచేస్తోంది. ఇటీవల జరిగిన నదుల అనుసంధానం టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశంలో భాగస్వామ్య రాష్ట్రాలు కొన్ని అభ్యంతరాలు వ్యక్తంచేసినా, తుదకు ఛత్తీస్‌గఢ్ తీవ్రంగా వ్యతిరేకించినా, భాగస్వామ్య రాష్ట్రాలు ఏకాభిప్రాయానికి వచ్చాయని కమిటీ ఛైర్మన్ వెదిరె శ్రీరాం ప్రకటించడం గమనార్హం. గోదావరిలో మిగులు జలాలు లేవని కేంద్ర జల సంఘం కుండబద్దలు కొట్టినట్లు చెప్పింది. ప్రస్తుతం ఛత్తీస్‌గడ్‌లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తన వాటాలో మిగులు ఉన్న నీళ్లు ఇవ్వబోమని ఖరాఖండిగా చెప్పింది. అయినా ఛత్తీస్‌గడ్ వాడుకోని నీటినే అనుసంధానానికి వాడుకొంటామని టాస్క్‌ఫోర్స్ కమిటీ ఛైర్మన్ చెప్పారు. లేదా దిగువ రాష్ట్రమైన ఎపికి మాత్రమే చెందవలసిన మిగులు జిల్లాలను దృష్టిలో పెట్టుకొని పైకి ఛత్తీస్‌గడ్ వాటా పేరు చెబుతుండాలి. ఛత్తీస్‌గడ్ తన వాటా నీళ్ల ఉపయోగించుకొనేందుకు 20 సంవత్సరాలు పడుతుందన్నారు. ఎన్ని సంవత్సరాలు గడిచినా వారి వాటా తిరిగి రాదు కదా? ఇందుకు కొంత పూర్వ రంగముంది. గతంలో ఛత్తీస్‌గడ్‌లో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఇందుకు అంగీకరించింది. అప్పుడు తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ముందుగా మహానది గోదావరి అనుసంధానం జరిగిన తరువాతనే తమ గోదావరి కావేరి అనుసంధానానికి అంగీకరించుతామని మొండికేశారు. ఇప్పుడు కెసిఆర్ జావగారిపోయారు. కారణాలు బహిరంగ రహస్యమే. తదుపరి ఛత్తీస్‌గడ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తన వాటా నీళ్లు ఇవ్వనని అడ్డం తిరిగింది. తాజాగా ఛత్తీస్‌గడ్‌లో ఎన్నికలు జరుగుతున్నందున తిరిగి బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుందనే ధీమా లేనిదే టాస్క్‌ఫోర్స్ కమిటీ ఛైర్మన్ అంత ధైర్యంగా ముందుకు పోరేమో! కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇంతకాలం గోదావరి కావేరి నదుల అనుసంధానంపై తీసుకుంటున్న చర్యలను నిక్కచ్చిగా వ్యతిరేకిస్తున్న కెసిఆర్ క్రమేణా మాట మార్చారు. ఇటీవల వరకు గోదావరిలో తమ వాటా నీళ్ల మినహాయించి పైగా గోదావరిపై తాము సమర్పించిన ప్రాజెక్టుల డిపిఆర్‌లు ఆమోదించితే అంగీకరించుతామని చెబుతూ ఉండి మొన్న జరిగిన సమావేశంలో ఇచ్చంపల్లి వద్ద నుండి కాకుండా ఎగువభాగం నుండి



నీటిని తరలించాలని కోరడం గమనార్హం. తీరా ఈ నెలాఖరుకు ఎన్నికల పూర్తయి తెలంగాణ ఛత్తీస్‌గడ్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పడితే గోదావరి కావేరి అనుసంధానం పురిటిలోనే సంధికొట్టి మట్టికొట్టుకుపోవచ్చు. ఇదిలావుండగా ఆంధ్రప్రదేశ్ జల వనరుల శాఖాధికారుల చేసిన సూచనలు అనుమానాస్పదంగా ఉన్నాయి. గోదావరి ట్రిబ్యునల్ గంపగుత్తుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన 1480 టియంసిల్లో ఎవరి వాటా ఎంతో ఇంతవరకు తేలలేదు. తెలంగాణ తన వాటా 967 టియంసిలని ఎపి వాటా కేవలం 510 టియంసిలని చెబుతోంది. ఆ మేరకు తెలంగాణ ప్రాజెక్టులు గోదావరిపై ప్రతిపాదిస్తోంది. ఎపి తమ వాటా 775 టియంసిలుగా చెబుతోంది. ఈ పంచాయతీ తెగకుండా పోలవరం నుండి నదుల అనుసంధానం చేపట్టామని ఏ ప్రాతిపదికన మొన్న జరిగిన సమావేశంలో ఎపి అధికారులు ప్రతిపాదనలు చేశారు. ఒకవైపు ఆంధ్రప్రదేశ్ హక్కులకు భంగం కలగకుండా నదుల అనుసంధానం చేపట్టాలని ఎపి అధికారులు చెబుతూ పోలవరం ప్రతిపాదన ఎలా చేశారు? దేశంలో ఏ నదీజలాల అంశంలోనైనా దిగువ రాష్ట్రానికి మిగులు జలాలపై హక్కు ఉంటుంది. పోలవరం ప్రాజెక్టు పూర్తయి రాష్ట్రంలో ప్రభుత్వమే అంతర్గత నదుల అనుసంధానం చేపడితే దాదాపు 330 టియంసిల గోదావరి జలాలు రాష్ట్రంలోని మెట్ట ప్రాంతాలకు తరలించే అవకాశముంది. మొన్న పల్నాటి సభలో కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గోదావరి కృష్ణ పెన్నార్ నదుల అనుసంధానం ప్రస్తావన తెచ్చారు. పోలవరం నుండే కావేరి అనుసంధానం జరిగితే ఈ పథకానికి నీళ్లు వదులుకున్నట్లే. ఇలాంటి ప్రతిపాదన వదలిపెట్టి పోలవరం నుండి కావేరి అనుసంధానం చేపట్టామని ఎపి అధికారులు ఎలా కోరుతారు? అదే జరిగితే ఎపికి ఎట్టి పరిస్థితుల్లోనూ వంద టియింసిలకు మించి లభ్యమయ్యే అవకాశం లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఇంత బరితెగింపునకు తలపడినదంటే తన ప్రాధాన్యతల్లో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం లేకపోవడానికి తోడు సాగునీటి ప్రాజెక్టులపై వ్యయం చేసే ఆర్థిక స్తోమత లేకపోవడమే. అయితే టాస్క్ ఫోర్స్ కమిటీ ఛైర్మన్ ఇది రెండవ దశలో చేపడతామని చెప్పడం కొంత మెరుగు. మరోవైపు శ్రీరాం చేసిన ప్రతిపాదనకూడా ఎపికి నష్టదాయకమే.ఏ నదీలోయ నుండైనా మరొక నదీలోయకు నీళ్లు తరలించే ముందు భాగస్వామ్య రాష్ట్రాల వాటా తేలవలసి ఉంది. కాని ఇంతవరకు రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వాటాలు తేలలేదు. మొన్న జరిగిన సమావేశంలో దిగువ రాష్ట్రమైన ఎపి కాబట్టి ముందుగా రెండు తెలుగు రాష్ట్రాల వాటా తేల్చి తదుపరి అనుసంధానం ప్రతిపాదన పరిశీలించాలని అధికారులు కోరవలసి ఉంది. కాని ఆ దిశగా ఎపి ఆలోచించినట్లు కన్పించ లేదు. కేంద్రప్రభుత్వం ఏ ప్రతిపాదన చేసినా కీలకమైన అంశాలు అడిగే పరిస్థితి కన్పించడం లేదు. ఇచ్చంపల్లి నుండి గాని లేక ఎగువ భాగం నుండి కాని అనుసంధానం చేపడితే ఇప్పుడున్న పరిస్థితుల్లో అంతిమంగా దిగువ రాష్ట్రమైన ఎపి మిగులు జలాలే కాకుండా నికర జలాలు కూడా నష్టపోవలసి ఉంటుంది. ●



# ఉగ్రబంధం: జమ్ముకాశ్మీర్‌లో నలుగురు ప్రభుత్వ ఉద్యోగులపై వేటు

**శ్రీనగర్, నవంబరు 22 :** జమ్ముకశ్మీర్‌లో ఉగ్రమూకలతో సంబంధాలున్నాయనే ఆరోపణపై డాక్టర్, పోలీస్ సహా నలుగురు ప్రభుత్వ ఉద్యోగులను విధుల నుంచి తొలగించారు. ఎస్ఎంహెచ్ఎస్ హాస్పిటల్ శ్రీనగర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ (మెడిసిన్) డాక్టర్ నిసారుల్ హసన్, కానిస్టేబుల్ (జమ్ముకశ్మీర్ పోలీస్) అబ్దుల్ మాజీద్ భట్, లేబరేటరీ బేరర్ అబ్దుల్ సలాం రాదర్, టీచర్ ఫరూక్ అహ్మద్ మిర్‌లను సర్వీస్ నుంచి డిస్మిస్ చేసినట్టు అధికారులు వెల్లడించారు. ఫరూక్ అహ్మద్ మిర్‌ను తొలుత 1994లో విద్యాశాఖలో నియమించగా ఆపై 2007లో టీచర్‌గా పదోన్నతి పొందారు. ఉగ్రవాదాన్ని కఠినంగా అణచివేయడం, ఉక్కు పాదం మోపడమే తమ విధానమని, జమ్ముకశ్మీర్‌ను ఉగ్రవాద రహిత ప్రాంతంగా మలిచేందుకు ఎల్‌జీ యంత్రాంగం కట్టుబడి ఉందని ప్రభుత్వం పేర్కొంది. గత మూడేండ్లుగా జమ్ముకశ్మీర్‌లో పాక్ ఉగ్రమూకలకు సాయం అందిస్తున్నారనే ఆరోపణలపై దాదాపు 50మందికి పైగా ఉద్యోగులను అధికార యంత్రాంగం విధులనుంచి తొలగించింది. వీరిపై పాక్‌కు చెందిన ఉగ్రవాదుల భారత్‌లోకి చొరబడేందుకు సాయం చేయడం, ఉగ్ర సిద్ధాంతాన్ని ప్రచారం చేయడం, ఆర్థిక సాయం అందించడం, వేర్పాటువాద అజెండాను ప్రేరేపించడం వంటి ఆరోపణలున్నాయి.



# జమ్ముకాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్..

## ఆర్మీ అధికారి, సైనికుడి వీరమరణం

**శ్రీనగర్,నవంబరు22:** జమ్ము కశ్మీర్‌లోని రాజౌరి జిల్లాలో బుధవారం భద్రతా దళాలు, ఉగ్రవాదుల మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు సైనికులు మరణించారు. కార్డన్‌సెర్చ్ ఆపరేషన్‌లో భాగంగా ధర్మశాల సమీపంలోని బజిమాల్ ప్రాంతంలో ఇద్దరు ఉగ్రవాదులను సైన్యం చుట్టుముట్టింది. ఉగ్రవాదులు, భద్రతా దళాల మధ్య భీకర పోరు కొనసాగుతోందని అధికారులు తెలిపారు. కాల్పుల్లో ఓ అధికారి, సైనికుడు ప్రాణాలు కోల్పోగా మరొకరికి గాయాలయ్యాయని వెల్లడించారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించామని అధికా రులు తెలిపారు. కాగా, జమ్ము కశ్మీర్‌లో ఉగ్రమూకలతో సంబంధాలున్నాయనే ఆరోపణలపై డాక్టర్, పోలీస్ సహా నలుగురు ప్రభుత్వ ఉద్యోగులను విధుల నుంచి తొలగించారు. ఎస్ఎంహెచ్ఎస్ హాస్పిటల్ శ్రీనగర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ (మెడిసిన్) డాక్టర్ నిసారుల్ హసన్, కానిస్టేబుల్ (జమ్ము కశ్మీర్ పోలీస్) అబ్దుల్ మాజీద్ భట్, లేబరేటరీ బేరర్ అబ్దుల్ సలాం రాదర్, టీచర్ ఫరూక్ అహ్మద్ మిర్‌లను సర్వీస్ నుంచి డిస్మిస్ చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఫరూక్ అహ్మద్ మిర్‌ను తొలుత 1994లో విద్యాశాఖలో నియమించగా ఆపై 2007లో టీచర్‌గా పదోన్నతి పొందారు. ఉగ్రవాదాన్ని కఠినంగా అణిచివేయడం, ఉక్కుపాదం మోపడమే తమ విధానమని ప్రభుత్వం పేర్కొంది.

# త్వరలో కర్ణాటక కులగణన నివేదిక: - సిద్దరామయ్య

**బెంగళూరు, నవంబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర శాశ్వత వెనుకబడిన తరగతుల కమిషన్ రూపొందించిన కులగణన నివేదికను డిసెంబర్‌లో ప్రభుత్వం తీసుకోనుందని ముఖ్యమంత్రి సిద్ద రామయ్య చెప్పారు.ఆయన బుధవారం బెంగళూరులో ఆరోగ్యశాఖ నిర్వహించిన అనీమియా విముక్తి కర్ణాటక కార్యక్రమంలో పాల్గొన్నారు. గతంలో తన ప్రభుత్వం 160కోట్లు రూపాయలతో సర్వే జరిపించిన కులగణన నివేదికను ఈసారి ప్రభుత్వం ప్రకటించనుందన్నారు.ఈ నివేదిక తప్పుల తడకగా ఉందని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదన్నారు.వెనుకబడిన కులాల జనసంఖ్య గురించి అన్ని వివరాలతో నివేదికను సిద్ధం చేశారని తెలిపారు.నివేదిక బయటపడితే ఎక్కడ తమ కులాల వాస్తవ సంగతులు వెల్లడి అవుతాయని లింగాయతులు, ఒక్కలిగ కులాల నాయకులు ఆందోళన చెందుతున్నారని అన్నారు.

వెనుకబడిన కులాల అభివృద్ధికు ఈనివేదిక దోహదంచేస్తుందని చెప్పారు. నివేదిక గురించి అనవసరమైన ఆందోళన పడకూ డదని విపక్షాలకు హితవు పలికారు.కాగా ప్రధాన ప్రతిపక్షం బిజెపి దీనిపై విమర్శలు గుప్పించాయి.

# ఇజ్రాయెల్, హమాస్ మధ్య కుదిరిన ఒప్పందం

**వాషింగ్టన్,నవంబరు 22 :** అంతర్జాతీయ సమాజం మధ్యవర్తిత్వంతో 50 మంది బందీలకు కూడా విముక్తి లభించనుంది. ఈ క్రమంలో కుదిరిన ఒప్పందంపై అమెరికా స్పందించింది. అంతర్జాతీయ సమాజం మధ్యవర్తిత్వంతో 50 మంది బందీల విడుదలకు ఇజ్రాయెల్-హమాస్ మధ్య ఒప్పందం కుదిరింది. ఈ డీల్‌ను అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ స్వాగతించారు. 'అక్టోబరన7న ఇజ్రాయెల్‌పై హమాస్ క్రూరమైన దాడి చేసి బందీలుగా తీసుకెళ్లిన వారి విడుదల కోసం కుదిరిన ఒప్పందాన్ని నేను స్వాతగిస్తున్నాను. ఈ ఒప్పందం అమలైతే.. అంతులేని వేదన అనుభవించిన వారు తమ కుటుంబాలతో కలుస్తారు. అందుకు నేను సంతోషిస్తున్నాను' అని బైడెన్ అన్నారు. అలాగే ఈ ఒప్పందం కుదరడం వెనుక కీలకంగా వ్యవహరించిన ఖతార్ ప్రధాని, ఈజిప్ట అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఒప్పందం అమలు కోసం నిబద్ధత ప్రదర్శించారంటూ ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమిన్ నేతన్యాహును అభినందించారు. ఈ ఒప్పందం వేళ.. కొద్దిరోజుల్లో అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ ఇజ్రాయెల్ వెళ్లనున్నారు. తాత్కాలిక కాల్పుల విరమణ వేళ ఆయన పర్యటన ఉంటుందని తెలుస్తోంది. కాగా, మంగళవారం అర్ధరాత్రి వరకు జరిగిన సమా వేశంలో ఇజ్రాయెల్



మంత్రివర్గం హమాస్‌తో ఒప్పందానికి ఆమోద ముద్ర వేసింది.ఈ సందర్భంగా ఇజ్రయెల్ ప్రధాని నేతన్యాహు మాట్లాడుతూ.. 'కష్టమైనదే..కానీ ఇది సరైన నిర్ణయమ్నే' అని మంత్రులతో తెలిపారు. ఒప్పందంలో భాగంగా ఇజ్రాయెల్ నాలుగు రోజుల పాటు కాల్పుల విరమణ పాటించనుంది.

**ఇజ్రాయెల్‌తో అంతర్జాతీయ శాంతిభద్రతలకు ముప్పు: ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ**

గాజా సమస్య మానవత్వానికి, న్యాయానికి సంబంధించిన అంశమని ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ అన్నారు. ఇజ్రాయెల్, హమాస్ యుద్ధం నేపథ్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక బ్రిక్స్ సమావేశంలో ఇబ్రహీం వర్చువల్‌గా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఇజ్రాయెల్ తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. గాజాలో నెలకొన్న యుద్ధ వాతావరణానికి ఇజ్రాయెలే కారణమని ఆరోపించారు.

ఇజ్రాయెల్‌తో పాటు ఆ దేశానికి మద్దతిస్తున్న వారంతా మానవత్వాన్ని, విలువల్ని, హక్కులను ఉల్లంఘిస్తున్నారు. గాజాలో వాస్తవ పరిస్థితులను దాచిపెట్టి తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తూ ప్రజల అభిప్రాయాలను ఏమార్చేందుకు ప్రయత్నిస్తున్నారు. గాజాలో మారణకాండకు అమెరికా మద్దతున్న ఇజ్రాయెలే బాధ్యత వహించాలి అని ఇబ్రహీం రైసీ ధ్వజమెత్తారు. గాజాలోని ఆసుపత్రుల్లో దాడులు చేస్తూ మహిళలు, చిన్నారులు, వైద్యులు, పాత్రికేయులను కూడా హతమారుస్తున్నారని మండిపడ్డారు. ఇజ్రాయెల్‌ను ఉగ్రవాద దేశంగా, ఆ దేశ సైన్యాన్ని ఉగ్రవాద సంస్థగా గుర్తించాల్సిన అవసరముందని రైసీ వ్యాఖ్యానించారు. అణ్వస్త్రాలు, రసాయన ఆయుధాలు కలిగి ఉన్న ఇజ్రాయెల్ ప్రాంతీయంగానే కాదు, అంతర్జాతీయ శాంతి భద్రతలకు ముప్పేనని ఇబ్రహీం వ్యాఖ్యానించారు. ఇజ్రాయెల్, హమాస్ యుద్ధాన్ని నిలువరించడంలో ఐక్యరాజ్యసమితి భద్రత మండలి విఫలమైందని, బ్రిక్స్ దేశాలన్నీ కలిసికట్టుగా గాజాపై దాడులను ఆపేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# రాజస్థాన్‌లో కాంగ్రెస్ నిష్క్రమణ చారిత్రక అవసరం ప్రధాని మోడీ



**జైపూర్, నవంబరు 22:** రాజస్థాన్‌లో ఎన్నికలు సమీపిస్తోన్న వేళ అధికార, ప్రతిపక్షాల ప్రచార హోరు రెట్టింపు అయింది. అధికార కాంగ్రెస్‌ను గద్దెదించేందుకు బిజెపి అగ్రనాయకులు రాజస్థాన్ ఎన్నికల ప్రచారానికి క్యూ కడుతున్నారు. తాజాగా ప్రధాని నరేంద్రమోడీ అక్కడ చేసిన రాజకీయ ప్రసంగం అక్కడి కాషాయదళంలో కొత్త ఉత్సాహాన్ని నింపినట్లయింది. ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ చేసిన అన్ని తప్పుడు వాగ్దానాల కంటే తాను ఇచ్చే హామీ చాలా ఎక్కువ అని ప్రధాని నరేంద్రమోడీ బుధవారం నొక్కి చెప్పారు. రాష్ట్రాన్ని అవినీతి నుండి విముక్తి చేయడానికి అశోక్‌గెహ్లాట్ ప్రభుత్వాన్ని సాగనంపాలని రాజస్థాన్ ప్రజలను కోరారు. పేదలు, ప్రజల సంక్షేమంపై కాంగ్రెస్ తప్పుడు విధానాలు ఎక్కడినుంచి ముగుస్తుందో మోడీ హామీ అక్కడి నుండి మొదలవుతుందని ఆయన అన్నారు. దుంగార్‌పూర్ జిల్లాలో జరిగిన బహిరంగసభలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ దుష్టపాలనను అంతమొందించేందుకు ప్రజాస్వామ్యం రాజస్థాన్ ప్రజలకు అవకాశం ఇచ్చిందని, ఈ అవకాశాన్ని వదులుకోవద్దని కోరారు. కాంగ్రెస్‌ను తరిమికొట్టి అల్లర్లు, అవినీతి నుండి రాజస్థాన్‌ను విముక్తి చేయండి. కేంద్ర పథకాలను త్వరగా అమలు చేయడానికి కాంగ్రెస్ నిష్క్రమణ చారిత్రక అవసరం అని ఆయన అన్నారు. రాజస్థాన్‌లో ప్రతి ప్రభుత్వ రిక్రూట్‌మెంట్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం స్కామ్‌చేసిందని ఆయన విమర్శించారు. రాజస్థాన్‌లో ప్రతి ప్రభుత్వ రిక్రూట్‌మెంట్‌లోనూ జరిగిందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలను అమ్ముకుని నిరుద్యోగులకు తీరని అన్యాయం చేశారని ఆరోపించారు.

కాంగ్రెస్ నేతలు, వారి సన్నిహితుల మధ్య ఇలాంటి వ్యాపారాం జరుగుతోందని దుయ్యబట్టారు. వారి పిల్లలు అధికారులు అయ్యారని, మీ పిల్లలను నిర్దాక్షిణ్యంగా రోడ్డునపడేలా చేశారని ధ్వజమెత్తారు. యువత ఆలోచించాలని కోరారు. గెహ్లాట్ ప్రభుత్వం రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి రాదని, రాజస్థాన్ ప్రజలు దీనిని గమనించాలని ఆయన అన్నారు. తాజాగా రాజస్థాన్ కాంగ్రెస్ ప్రభుత్వంపై మోడీ చేసిన ఈ వ్యాఖ్యలు పెద్ద చర్చకు దారితీసే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనావేస్తున్నారు. రాజస్థాన్‌లో నవంబర్ 25న ఎన్నికలు జరగనుండగా, డిసెంబర్ 3న ఫలితాలు వెలువడనున్నాయి.

# కెనెడియన్లకు ఇ-వీసా సేవల పునరుద్ధరణ

**న్యూఢిల్లీ,నవంబరు 22 :** కెనడా పౌరులకు ఇ-వీసా సేవలను భారత్ పునరుద్ధరించినట్లు తెలుస్తోంది. దీంతో కెనెడియన్లకు అన్ని రకాల వీసా సేవలను అందుబాటులోకి తెచ్చినట్లైంది. ఖలిస్థానీ అంశంపై భారత్, కెనడా మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తలు కొనసాగుతున్న పరిణామం చోటుచేసుకుంది. దాదాపు 2 నెలలుగా కెనడా పౌరులకు నిలిపివేసిన ఇ-వీసా సేవలను భారత్ బుధవారం పునరుద్ధరించినట్లు తెలుస్తోంది. ఈమేరకు కేంద్ర ప్రభుత్వ వర్గాలను ఉటంకిస్తూ పలు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. జీ 20 దేశాధినేతల వర్చువల్ సమావేశానికి ముందు ఈ నిర్ణయం వెలువడటం గమనార్హం. దౌత్యపరమైన ఉద్రిక్తల నేపథ్యంలో.. ఈ ఏడాది సెప్టెంబరు 21 నుంచి కెనెడియన్లకు వీసా సర్వీసులను భారత్ నిలిపివేసిన విషయం తెలిసిందే. ఆతర్వాత ఈ నిర్ణయాన్ని కొంత మార్చుకుంది. భద్రతాపరమైన పరిస్థితులను సమీక్షించిన అనంతరం అక్టోబర్ 26 నుంచి కెనడా పౌరులకు ఎంట్రీ వీసా, బిజినెస్ వీసా, మెడికల్ వీసా, కాన్ఫరెన్స్ వీసా కేటగిరిల్లో సేవలను పునరుద్ధ




రించారు. తాజాగా ఈ-వీసా, బిజినెస్, మెడికల్ అందుబాటులోకి తెచ్చినట్లు సమాచారం. దీంతో ఇప్పుడు కెనడా పౌరులకు అన్ని రకాల వీసాలను భారత్ పునర్ధరించినట్లైంది.

భారత ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన బుధవారం సాయంత్రం జీ20 దేశాధినేతల వర్చువల్ సదస్సు జరగనుంది. ఈ భేటీలో నెనడా ప్రధాని జస్టిస్ ట్రూడో కూడా పాల్గొననున్నారు. ఉద్రిక్తతల నేపథ్యంలో ఇటీవల జరిగిన జీ20 దేశాల స్పీకర్ల సదస్సుకు కెనడా దూరంగా ఉంది. దీంతో తాజా సమావేశానికి ట్రూడో హాజరవుతారా లేదా అనే దానిపై సందిగ్ధత నెలకొనగా .. దానిపై ఒట్టావా స్పష్టతనిచ్చింది. అయితే, ఈ భేటీ జరగనున్న సమయంలో వీసా పునరుద్ధరణ వార్తలు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఖలిస్థానీ ఉగ్రవాది నిజ్జర్ హత్య విషయంలో భారత్‌పై తీవ్ర ఆరోపణలు చేసిన కెనడా ప్రధాని.. అక్కడి మన దౌత్యవేత్తపై బహిష్కరణ వేటు వేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ట్రూడో వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన భారత్.. మన దేశంలో కెనడా రాయబారిని కూడా బహిష్కరించింది. అంతేగాక, కెనడాలో హింసాత్మక ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో అక్కడి ప్రవాస భారతీయులు, కెనడా వెళ్లాలనుకునేవారు అత్యంత అప్రమత్తంగా ఉండాలంటూ ఓ అడ్వైజరీ కూడా జారీ చేసింది. అదే సమయంలో దౌత్య సిబ్బంది విషయంలో ఇరు దేశాల మధ్య సమస్థాయి ఉండాలని పేర్కొంటూ.. భారత్‌లో తమ దౌత్యవేత్త సంఖ్యను తగ్గించుకోవాలని ట్రూడో సర్కారుకు సూచించింది.

# అవసరమైతే 'డీప్‌ఫేక్'పై కొత్త చట్టం

## కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,నవంబరు 22 :** డీప్‌ఫేక్ వీడియోల వ్యాప్తి కట్టడికి అవసరమైతే తాము కొత్త చట్టం తీసుకొస్తామని కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ అన్నారు.ఇందుకోసం ఫ్రేమ్‌వర్క్ రూపొందిస్తున్నట్లు తెలిపారు. డీప్‌ఫేక్ వీడియోలు, నకిలీ సమాచార వ్యాప్తిని అరికట్టే దిశగా కేంద్ర చర్యలకు సిద్ధమైంది. ఇందులో భాగంగానే సోషల్ మీడియా సంస్థలతో కేంద్రం త్వరలో సమావేశం జరపనుంది. ఈ నేపథ్యంలో కేంద్ర ఐటీశాఖ సహాయమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ కీలకవ్యాఖ్యలు చేశారు. కృత్రిమ మేధ (ఎ1)డీప్‌ఫేక్ వంటి సాంకేతిక సృష్టించే నకిలీ సమాచారం నుంచి ప్రజలకు రక్షణ కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అవసరమైతే ఇందుకోసం కొత్త చట్టం తీసుకొస్తామని ఓ జాతీయ మీడియా సంస్థకు వెల్లడించారు. 'సాధికారిత, వృద్ధి, సృజనాత్మకతకు ఏ బలమైన సాధనమే అయినప్పటికీ.. కొంతమంది దాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్న విషయాన్ని మర్చిపోవద్దు. టెక్నాలజీ సాయంతో వీరు నకిలీ, విద్వేష పూరిత సమాచారాన్ని వ్యాప్తి చేసి. సమాజంలో గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇలాంటి డీప్‌ఫేక్ వీడియోలు, నకిలీ సమాచారం ప్రజల భద్రతకు ప్రమాదకరంగా మారుతున్నాయి. ఇలాంటి వాటిని అరికట్టేందుకు ఇప్పటికే మేం ఐటీ నిబంధనలు తీసుకొచ్చాం' అని రాజీవ్ చంద్రశేఖర్ తెలిపారు. వీటిని వ్యాప్తి అడ్డుకునేందుకు కొత్తగా ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందిస్తున్నామని కేంద్రమంత్రి తెలిపారు. వీటిని వ్యాప్తిని అడ్డుకునేందుకు కొత్తగా ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందిస్తున్నామని కేంద్రమంత్రి తెలిపారు. డీప్‌ఫేక్, నకిలీ సమాచార వ్యాప్తిని అడ్డుకునేందుకు అవసరమైతే కొత్తచట్టం తీసుకొస్తామనని కేంద్ర మంత్రి తెలిపారు. డీప్‌ఫేక్, నకిలీ సమాచార వ్యాప్తిని అడ్డుకునేందుకు అవసరమైతే కొత్త చట్టం తీసుకొస్తామని వెల్లడించారు. ఈ అంశంపై సామాజిక మాధ్యమ సంస్థలో కేంద్ర సమావేశం కానున్న నేపథ్యంలో రాజీవ్ చంద్రశేఖర్ ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఇటీవల కొందరు సినీతారల డీప్‌ఫేక్ వీడియోలు కలకలం రేపిన విషయం తెలిసిందే. దీనిపై ప్రధాని మోడీ కూడా గతవారం స్పందిస్తూ.. డీప్‌ఫేక్ వీడియోలు ఆందోళనకరమన్నారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని మీడియాను కోరారు. ఈ నేపథ్యంలోనే చర్యలకు సిద్ధమైన కేంద్ర ప్రభుత్వం.. నవంబరు 23,24న సామాజిక మాధ్యమ సంస్థల ప్రతినిధులతో భేటీ కానుంది.



# ఉత్తర కాశీ టన్నెల్ వద్ద కొనసాగుతున్న సహాయక చర్యలు

**డెహ్రాడూన్, నవంబరు 22:** ఉత్తర కాశీ టన్నెల్‌లో చిక్కుకున్న 41 మంది కార్మికులను కాపాడటానికి సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా 3 అంబులెన్స్‌లు ఇప్పటికే అక్కడికి చేరుకున్నాయి. మరో 5 అంబులెన్స్‌లు త్వరలో టన్నెల్ చెంతకు చేరుకోనున్నట్లు అధికారులు చెప్పారు. వారుతెలిపిన వివరాలప్రకారం సిల్క్యారా సొరంగం కుప్పకూలిన ప్రదేశంలో 10వ రోజు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. ఉత్తరాఖండ్ రాష్ట్రం ఉత్తర కాశీ జిల్లా సిల్క్యారా వద్ద నిర్మాణంలో ఉన్న సొరంగం కూలిన ఘటనలో చిక్కుకున్న 41 మంది కూలీలు క్షేమంగా ఉన్నారన్న సమాచారం అధికారులకు, కుటుంబ సభ్యులకు ఊరటనిచ్చింది. శిథిలాల నుంచి 53 మీటర్ల మేర చొప్పించిన 6 అంగుళాల పైప్‌లో వాకీటాకీలు జతచేసిన ఎండోస్కోపీ కెమెరాతో రికార్డు చేసిన వీడియోను అధికారులు నిన్న విడుదల చేశారు. ఈ వీడియోలో కూలీలు పసుపు, తెలుపు రంగులోని హెల్మెట్లు ధరించి, ఒకరికొకరు మాట్లాడుకుంటూ పైప్ నుంచి వచ్చిన ఆహారపదార్థాలను అందుకోవడం కనిపించింది. తామంతా క్షేమంగానే ఉన్నట్లు వాకీటాకీలో సమాచారం అందించారు. ప్రధాని మోడీ ఉత్తరాఖండ్ సిఎం పుష్కర్‌సింగ్ ధామికి ఫోన్ చేసి సహాయక చర్యలపురోగతిని తెలుసుకున్నారు. మరో వైపు అధికారులు సొరంగంపై నిలువునా డ్రిల్లింగ్ చేయడంపై దృష్టి సారించారు. సొరంగంలో చిక్కుకున్న కార్మికులను రక్షించేందుకు కొనసాగుతున్న మిషన్‌లో, వారి భద్రతకు అత్యంత ప్రాధాన్యత నిస్తూ కార్మికులందరినీ వేగంగా తరలించడానికి కృషి చేస్తున్నామని పుష్కర్‌సింగ్ ధామి తెలిపారు. సిల్క్యారా టన్నెల్ సైట్‌లో ఆక్సిజన్ సిలిండర్లు, మాస్క్‌లు, స్ట్రెచర్ నుంచి బిపి పరికరాల వరకు అన్ని మెడికల్ సపోర్ట్ మెషీన్లు అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు. మొత్తంగా 40కి పైగా అంబులెన్స్‌లు కావాలని రాష్ట్ర ఆరోగ్యశాఖకు సమాచారం అందించినట్లు వివరించారు.

# షాపింగ్ సెంటర్ పార్కింగ్‌లో కూలిన విమానం పైలట్ మృతి



**వాషింగ్టన్,నవంబరు 22 :** టెక్సాస్‌లోని ఓ షాపింగ్ సెంటర్ పార్కింగ్‌లో చిన్న విమానం కూలిపోవడంతో మంటలు వ్యాపించాయి. ఈ ఘటనలో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంలో పైలట్ మృతి చెందాడు. ఈ ఘటన టెక్సాస్‌లో మంగళవారం చోటు చేసుకొంది. స్థానిక మీడియా కథనాల ప్రకారం.. టెక్సాస్ ప్లానోలోని ఒక షాపింగ్ సెంటర్ పార్కింగ్‌లో హఠాత్తుగా ఓ చిన్న విమానం (సింగిల్ ఇంజిన్ మూనీ ఎమ్20) కుప్పకూలింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, అధికారులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. మృతుడిని పైలట్‌గా గుర్తించారు. అంతేకాకుండా పార్కింగ్ స్థలంలో ఉన్న కొన్ని వాహనాలు దగ్ధమయ్యాయి. కాగా.. ఘటనా స్థలానికి కొద్ది దూరంలోనే ఎయిర్‌పోర్టు ఉంది. అయితే, ఈ విమానం టెకాఫ్ లేదా ల్యాండింగ్ సమయంలో ఈ ప్రమాదం సంభవించిందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకునేందుకు ఫెడరల్ ఏవిషన్ అడ్మినిస్ట్రేషన్(ఎఫ్ఏఏ), నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్(ఎన్‌టీఎస్‌బీ) దర్యాప్తు చేపట్టాయి. ఈ ఘటనకు సంబంధించిన వీడియో, ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌లయ్యాయి.

ఇటీవల టెక్సాస్ రాష్ట్రంలోని మెక్‌కిన్నేలో కూడా ఓ బుల్లి లాన్సర్ ప్రాప్‌జెట్ విమానం రన్‌వేపైనుంచి అదుపు తప్పి రోడ్డుపై వెళుతున్న కారును ఢీకొన్న విషయం తెలిసిందే. అమెరికాలో గత కొన్నేళ్లుగా చిన్నవిమానాల ప్రమాదాల సంఖ్య భారీగానే ఉంటోంది.

# శాన్‌ఫ్రాన్సిస్కో కాన్సులేట్‌పై దాడి కేసు

## పంజాబ్, హర్యానాల్లో ఎన్ఐఎ సోదాలు




**అమృత్‌సర్, నవంబరు 22:** అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కోలని భారత కాన్సులేట్ కార్యాలయంపై దాడి చేసిన ఘటనను ఎన్ఐఎ విచారిస్తోంది. ఈ మేరకు పంజాబ్, హర్యానాలోని 14 ప్రాంతాల్లో బుధవారం ఎన్ఐఎ సోదాలు చేసింది. పంజాబ్‌లోని మోగా, జలంధర్, లూధియానా, గురుదాస్‌పూర్, మొహాలీ, పాటియాలా, హర్యానాలోని కురుక్షేత్ర, యమునానగర్ జిల్లాల్లో ఈ దాడులు నిర్వహించినట్లు ఎన్ఐఎ అధికార ప్రతినిధి తెలిపారు. మార్చి 19, జులై 2న శాన్‌ఫ్రాన్సిస్కో కాన్సులేట్‌పై జరిగిన దాడుల వెనుక కుట్రను చేధించడానికి పలు ప్రదేశాలలో రైడ్స్ చేసినట్లు ఎన్ఐఎ తెలిపింది. ఈ దాడిలో నేరపూరిత చొరబాటు, విధ్వంసం, ప్రజా ఆస్తులకు నష్టం, కాన్సులేట్ అధికారులను గాయపరచడం, భవనాలకు నిప్పు పెట్టేందుకు ప్రయత్నించినట్లు అధికారి ప్రతినిధి వెల్లడించారు. తాజాగా రెండు రాష్ట్రాల్లో 14 ప్రాంతాల్లో జరిగిన సోదాల్లో విలువైన సమాచారంతో పాటు నేరారోపణ పత్రాలతో కూడిన డిజిటల్ డేటాను స్వాధీనం చేసుకున్నట్లు ఎన్ఐఎ తెలిపింది.

దాడి చేసిన వారిని గుర్తించి, వారిని విచారించేందుకు సిద్ధమవుతున్నామని, భారత వ్యతిరేక శక్తులకు బలమైన సందేశం పంపడంలో భాగంగా ఈ కేసును ఎన్ఐఎ విచారిస్తోంది. మార్చి 18,19 మధ్య రాత్రి శాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సులేట్‌పై కొన్ని ఖలిస్తాన్ అనుకూల శక్తులు దాడులు చేశాయి. ఈ దాడి తర్వాత జులై 2న కాన్సులేట్ భవనానికి నిప్పు పెట్టేందుకు ప్రయత్నించాయి. ఈ కేసును విచారించేందుకు ఎన్ఐఎ ఆగస్టులో శాన్‌ఫ్రాన్సిస్కోను సందర్శించింది. ఈ దాడిలో పాల్గొన్న యూఎస్ సంస్థలు, వ్యక్తుల సమాచారాన్ని గుర్తించడానికి ఎన్ఐఎ దర్యాప్తు చేస్తోంది.

# భగ్గుమన్న కొరియా ద్వీపకల్పం

## సైనిక డీల్‌ను సస్పెండ్ చేసిన సియోల్

**సియోల్,నవంబరు 22 :** కొరియా ద్వీపకల్పంలో ఉద్రిక్తత్తలు భగ్గుమన్నాయి. ఉత్తర కొరియా ఉపగ్రహ ప్రయోగానికి ప్రతిగా దక్షిణ కొరియా ఓ సైనిక ఒప్పందాన్ని ఉల్లంఘించాలని నిర్ణయించింది. ఉత్తర కొరియా నిఘా ఉపగ్రహాన్ని విజయవంతంగా క్షక్ష్యలోకి ప్రవేశపెట్టడం ఉద్రిక్తలను రాజేసింది. దీనికి ప్రతిగా 2018లో తాము ఉత్తర కొరియాతో చేసుకొన్న ఒప్పందాన్ని ఉల్లంఘిస్తామని దక్షిణ కొరియా ప్రకటించింది. ఈ అంశాన్ని దక్షిణ కొరియా ప్రధాని హాన్ డక్ సూ వెల్లడించారు. ఇక తమ దేశ నిఘా విమానాలు తిరిగి సరిహద్దుల్లోని ఇనోఫ్లై జోన్‌లోఎగురుతాయని ప్రకటించారు. ఉత్తర కొరియా ఐదేళ్ల మిలటరీ ప్లాన్‌లో నిఘా ఉపగ్రహ ప్రయోగం కీలకమైన అంశం. ఈ ప్లాన్‌ను 2021లోకిమ్ జోంగ్ ఉన్ ఆవిష్కరించారు. తాజాగా అందిన నిఘా టెక్నాలజీతో అమెరికా, దక్షిణ కొరియా, దేశాల మధ్య సైన్యం కదలికలపై ఉత్తరకొరియా నిఘా పెట్టే అవకాశాలున్నాయి. అంతేకాదు. ఉత్తరకొరియా అణ్వాయుధాలను కచ్చితత్వంతో ప్రయోగించడానికి కూడా ఇది ఉపయోగపడుతుంది. దీనిపై ఆ దేశ స్పేస్ ఏజెన్సీ నేషన్ ఏరోస్పేస్ టెక్నాలజీ అడ్మినిస్ట్రేషన్ సంస్థ స్పందిస్తూ.. ఈ ప్రయోగంతో దేశ అత్మరక్షణ సామర్థ్యం పెరిగిందని అభివర్ణించింది. తొలిసారిగా ఉత్తరకొరియా నిఘా ఉపగ్రహాన్ని భూకక్ష్యలోకి ప్రవేశపెట్టింది. ఈ విషయాన్ని దక్షిణ కొరియా, జపాన్ నిర్ణయించినట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంది. ఈ ఉపగ్రహం రూపకల్పనలో రష్యా నుంచి ఉత్తరకొరియా సాంకేతిక సహకారం తీసుకున్నట్లు సమాచారం. కొరియా ద్వీపకల్పనలో రష్యానుంచి ఉత్తరకొరియా సాంకేతిక సహకారం తీసుకున్నట్లు సమాచారం. కొరియా ద్వీపకల్పం. చైనా మధ్య ఉన్న సముద్రం మీదుగా ఈ రాకెట్ నింగిలోకి దూసుకెళ్లిందని దక్షిణ కొరియా సైనికాధికారులు తెలిపారు. ఈ రాకెట్ శకలాలు ఆసియా భూభాగంలోనే పడే అవకాశాలున్నాయన్నారు. గతంలో రెండు సార్లు నిఘా ఉపగ్రహాన్ని భూకక్ష్యలోకి ప్రవేశపెట్టేందుకు కిమ్ ప్రభుత్వం విఫలయత్నం చేసింది. ఈ సారి రష్యా సహకారంతో ప్రయోగాన్ని విజయవంతం చేసింది.

# టిడిపికి ప్రజాస్పందన ఓర్వలేకే వైఎస్సార్సీ విమర్శలు

## - జగన్‌రెడ్డి డైరెక్షన్‌లోనే ఐప్యాక్ దొంగ ఓట్ల నమోదుకు కుట్ర

## - మీడియా సమావేశంలో టిడిపి ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు

**అమరావతి, నవంబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధి:** 'బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ' కి ప్రజల నుంచివస్తున్న స్పందన చూసి ఓర్వలేక జగన్‌రెడ్డి ఆయన గుమస్తా 'సజ్జల' అవాకులు, చవాకులు పేలుతున్నారని టిడిపి ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు ధ్వజమెత్తారు. బుధవారం తెదేపా జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. సిఎం జగన్‌రెడ్డి డైరెక్షన్‌లోనే ఐప్యాక్ దొంగ ఓట్ల నమోదు చేస్తున్నారన్నారు.. ఫీల్డ్ ఆపరేటింగ్ ఏజన్సీ ద్వారా వలంటీర్ల నుంచి ప్రజల వ్యక్తిగత వివరాలను చట్టవిరుద్ధంగా సేకరిస్తున్నారనానరు. ఈసమాచారం అంతా రామ్ ఇన్ఫోటెక్ కి పంపిస్తున్నారని పేర్కొన్నారు.. దీని కోసం రూ.270 కోట్లు ఖర్చుచేస్తున్నారని ధ్వజమెతానతరు.. ప్రజల డేటాను వైకాపా చోరీ చేస్తూ టిడిపిపై ఆరోపణలు చేయటం సిగ్గుమాలిన చర్య అని పేర్కొన్నారు.. భవిష్యత్‌కు గ్యారెంటీ ..కార్యక్రమం ద్వారా టిడిపి-జనసేన ప్రభుత్వం



అధికారంలోకి వస్తే అందించే సంక్షేమం గురించి ప్రజలకుచెబుతుంటే జగన్‌రెడ్డి, సజ్జలకు భయమెందుకు ?అని ప్రశ్నించారు.. అన్నదాత పథకం కింద ప్రతి రైతుకు ఏడాది రూ.20వేల ఆర్థికసాయం చేస్తామంటే మీకు వచ్చిన నొప్పేంటి? అని నిలదీశారు.. జగన్‌రెడ్డి రైతుభరోసా కింద ఏడాదికి రూ.13,500 ఇస్తామని చెప్పి కేవలం రూ.7,500 ఇస్తున్నారన్నారు... అది కౌలు రైతులకు వర్తింపజేయటం లేదన్నారు.. ఆడబిడ్డ నిధి కింద 18ఏళ్లు నిండిన మహిళకు ఇంట్లో ఎంతమంది ఉన్నా అందరికీ నెలకు రూ.1500 చొప్పున ఏడాదికి రూ.18వేలు ఇస్తామంటే మీకు వచ్చిన బాదేంటి? అని నిలదీశారు.. ఇంట్లో ఎంత మంది విద్యార్థులున్నా ఒక్కొక్కరికి 'అమ్మఒడి' రూ.15వేలు అని జగన్‌రెడ్డి ఒక్కరికే పరిమితం చేశారన్నారు.. అది కూడ రూ.14వేలు, రూ.13వేలే ఇస్తున్నారని తెలిపారు.. తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది విద్యార్థులు చదువుకుంటున్న ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15వేలు ఇస్తామంటే మీకు బెదురెందుకు? అని నిలదీశారు.. వైకాపా పాలనలో విపరీతంగా నిత్యావసర ధరలు పెంచారని, గ్యాస్ ధర రూ.1200 పైనే ఉందన్నారు.'దీపం'పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 వంట గ్యాస్ సిలెండర్లు ఉమ్మడి ప్రభుత్వం రాగానే ఇస్తామన్నారు.



సహస్ర దీపాలంకరణ సేవలో వేదపండితులు

# నేటి నుండి భవానీ మండల దీక్షలు

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 22, ప్రభాతువార్త' :** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన అమ్మలగన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ భవానీ మండల దీక్షలు ఈ నెల 23 నుండి మరియు అర్థమండల దీక్షలు డిసెంబర్ 13 నుండి ప్రారంభమై 2024 జనవరి 3 నుండి 7వరకు శత చండీయాగం, గిరి ప్రదక్షిణలు దీక్షావిరమణలు కొనసాగుతాయి. డిసెంబర్ 26 మార్గశిర పూర్ణిమలో కలశ జ్యోతి ఉత్సవం సాయంత్రం 6.30 గంటలకు శ్రీ శృంగేరి శారదా పీఠం పరిపాలిత శ్రీ శివరామకృష్ణ క్షేత్రం (రామకోటి) నుండి ప్రారంభమై కలశ జ్యోతులు దుర్గమ్మవారిని చేరుకుంటాయని, 2024 జనవరి 7న ఉదయం 10 గంటలకు భవానీ దీక్షలు పూర్ణాహుతితో సమాప్తమవుతాయని జనవరి 3 నుండి 7 వరకు ఆలయంలో ప్రత్యక్ష మరియు పరోక్ష ఆర్జిత సేవలు నిలుపుదల చేయబడతాయని ఆలయ ఈవో కెఎస్ రామారావు తెలిపారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల సన్నిధిలో ఇంద్రకీలాద్రిపై అర్చక స్వాములు లోకసంక్షేమార్థం సహస్ర లింగార్చన నిర్వహించారు. నమక చమకం, రుద్రం, మంత్రపఠనంతో అర్చించి శ్రీసూక్తం, పురుష సూక్త పఠనాలతో ఉదయం 9 గంటల నుండి పాలు, పెరుగు, పంచామృతాలు, పండ్లరసాలతో అభిషేకించిన తరువాత వర్ణమయ పుష్పాలతో అలం కృతులను చేసి ధూప, దీప నివేదనలందించారు. ఈ సహస్ర లింగార్చన ఆర్జిత సేవా టికెట్టు రు.500 లు, నెలకు రు.5,116లు, అలాగే ఊంజల్ సేవకు రు.50ల టికెట్టు చెల్లించి భక్తులు పాల్గొనవచ్చు.
సాయం సంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకీ సేవ నిర్వహించారు. అలాగే సాయం సంధ్యాకాలంలో సహస్ర దీపాలంకార సేవలో దీపకాంతులతో శోభిల్లుతూ శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను అనుగ్రహించారు.

# విశాఖ కైలాసగిరి కొండ దిగువన తవ్వకాలపై ఎపి స్టేటస్ కో ఆదేశాలు

**విజయవాడ,నవంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ కైలాసగిరి కొండ దిగువన తవ్వకాలపై ఏపీ హైకోర్టు స్టేటస్ కో ఆదేశాలు ఇచ్చింది. తెన్నేటి పార్క్, పార్కింగ్ కోసం కొండను తవ్వుతున్నట్టు దాఖలైన ఫిర్యాదుపైన ఏపీ హైకోర్టు బుధవారం విచారణ జరిపింది. నిబందనలకు విరుద్ధ ంగా కొండను తవ్వి పార్క్ కోసం నిర్మాణం చేపట్టారని హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వం అక్రమ నిర్మాణాలు చేపడుతొందని పిటిషన్ తరపు న్యాయవాది కెఎస్ మూర్తి కోర్టుకు తెలిపారు. దీనిపై కౌంటరు దాఖలు చేయాలని విశాఖ మున్సిపల్ అధికారులకు ఏపీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అప్పటి వరకు యథాతధ స్దితిని కొనసాగించాలని ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను నాలుగువారాల పాటు ఏపీ హైకోర్టు వాయిదా వేసింది. ఏపీ ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్‌కు హైకోర్టు నోటీసులు వ్యవసాయ విద్యుత్తు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు కాంట్రాక్టులో అవకతవకలు జరిగినట్లు ఆరోనిస్తూ ఏపీ హైకోర్టు పబ్లిక్ లిటిగేషన్ కేసు దాఖలైంది. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌లో అధికారులకు ఏపీ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఏపీ ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్‌తో పాటుగా ఏపీలో మూడు డిస్కం ఎండీలకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఏపీలో అధిక ధరలకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసారని కోర్టుకు పిటిషనర్ తరపు న్యాయవాది తెలిపారు. స్మార్ట్ మీటర్లు ఏర్పాటు కోసం, కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు పాటించడం లేదని, మీటర్లు ఏర్పాటుపై స్టే విధించాలని పిటిషనర్ తరపు న్యాయవాది కోరారు. కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వం తరపు న్యాయవాదికి హైకోర్టు సూచించింది. తదుపరి విచారణను ఏపీ హైకోర్టు నాలుగు వారాలకు వాయిదా వేసింది.

# జాబ్‌క్యాలండర్ మోసంతో 189మంది యువత ఆత్మహత్య

## -సిఎం జగన్‌పై తెలుగు యువత తిరుపతిలో ఫిర్యాదు

**తిరుపతి,నవంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతి ఏటా జాబ్‌క్యాలండర్ విడుదల చేస్తామని చెప్పి యువతను నమ్మించి, నాలుగన్నరేళ్లలో ఉద్యోగాలు భర్తీచేయకపోవడంతో 189మంది నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకున్నారని తెలుగుయువత రాష్ట్రప్రధాన కార్యదర్శి ఎ.రవినాయుడు తెలిపారు. ఈ ఆత్మహత్యలు ప్రభుత్వ హత్యలుగా భావించాలని, సిఎం జగన్‌పై కేసు నమోదు చేయాలని బుధవారం తిరుపతి అలిపిరి పోలీసుస్టేషన్‌లో రవినాయుడు, తెలుగుయువత నాయకులు ఫిర్యాదు చేశారు. నిరుద్యోగ యువత ఉద్యోగాలు లేవనే అమానంతో ఆత్మహత్య చేసుకున్నారన్నారు. సిఎం జగన్‌పై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని అలిపిరి పోలీసులకు వినతిపత్రంతో కూడిన ఫిర్యాదు అందజేశారు.

# పక్క రాష్ట్రాల మేనిఫెస్టోలోనూ మన పథకాలే

## ఒంగోలులో సామాజిక, సాధికార బస్సుయాత్ర - ఒరిస్సా, తమిళనాడు, కర్ణాటక ప్రజలు ఏపీలో కలవాలన్న ఆకాంక్ష : ఎంపి కృష్ణయ్య

**ఒంగోలు, ప్రభాతవార్తప్రతినిధి** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్రకు అనూహ్యస్పందన లభిస్తుంది. ఒంగోలు జిల్లా కేంద్రంలో బుధవారం జరిగిన సామాజిక బస్సు యాత్రకు ప్రజలు పోటెత్తారు. జై జగన్ అంటూ నినాదాలతో ఒంగోలు పట్టణం మార్మోగింది. వేలాది ప్రజల వ ధ్య సాగిన ఈ బస్సు యాత్ర జనసంద్రంగా మారింది. పండుగ వాతావరణాన్ని తలపించేలా ఆధ్యంతం ఇసుకేస్తే రాలనంత జనం మధ్య బస్సు యాత్ర విజయవంతమైంది. మహిళలు పెద్దఎత్తున తరలివచ్చి జగనన్నకు ఆశీస్సులు అందించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జీలతో సాగిన ఈ బస్సు యాత్ర చరిత్రపుటంలోకి లికించబడింది. అనంతరం జరిగిన బహిరంగ సభలో మంత్రులు, రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్యే ప్రసంగించారు. పేదప్రజలందరిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడమే జగనన్న లక్ష్యమని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని స్పష్టం చేశారు. సామాజిక సాధికార అంటే పేదవాడి ఇంటికి కార్పొరేట్ వైద్యం అందించడమేనని, ప్రతి పథకం పేదవాని ముంగిటకు చేర్చుచూ దేశంలోనే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆదర్శంగా నిలిచారని అన్నారు. రాష్ట్రంలో పేదవాడి బాగోగులు, పేద వాడి సంతోషమే ధ్యేయంగా పరిపాలన సాగిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. వైద్య రంగానికి పెద్ద పీట వేస్తూ జగనన్న ఆరోగ్యసురక్ష ద్వారా ప్రతి ఇంటికి వైద్యులను పంపిస్తూ ఆరోగ్య పరీక్షలు చేయించి వ్యాధులను గుర్తించి తద్వారా వైద్యం అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో జగనన్నకు అండగా నిలిచి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని, రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జున స్పష్టం చేశారు. రాష్ట్ర చరిత్రలో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలకు చంద్రబాబు అన్యాయం చేసి అసమానతలు, అఘాయిత్యాలు, దాడులు చేయించాడని, ఈ వర్గాలను జగనన్న తన గుండెల్లో పెట్టుకుని వారి జీవితాల్లో వెలుగు నింపారని అన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాల్లో సామాజిక విప్లవానికి జగన్‌మోహన్‌రెడ్డి తెరతీశారని అన్నారు. పేదవారి పక్షాన జగనన్న నిలిచారని, గుడ్డకాచిముఖంపై వేయాలని చూస్తున్న చంద్రబాబు కూడా ఏ ఆసుపత్రి వెళ్లి వైద్యం చేయించుకున్న జగనన్న డబ్బులు ఇస్తున్నారని అన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలకు 2.40లక్షల కోట్లు డీబీటీ ద్వారా పేద ప్రజలకు పంపిణీ చేసి అగ్రతాంబూలం వేశారని అన్నారు. నాలుగున్నర ఏళ్ల నుంచి ఒక నిజం పాలిస్తుంది. సామాజిక విప్లవం ఢమరిల్లుతోంది, మోసగాడు చంద్రబాబును నమ్మొద్దు అని హితవు పలికారు. రెండు దశాబ్దాల తరువాత ఏపీలోని బడుగు, బలహీన వర్గాల పిల్లలు విదేశాలకు వెళ్లే విధంగా జగనన్న అనేక పథకాలు తీసుకువచ్చారని ఎంపీ కృష్ణయ్య కొనియాడారు. వెనుకబడిన వర్గాలు పైకి రావాలనే ఆకాంక్షలతోనే సీఎం జగన్ పేదలకు ఆస్తులు ఇస్తున్న ఏకైక నాయకుడిగా చరిత్రలో నిలిచారని అన్నారు. తాను వివిధ రాష్ట్రాల్లో పర్యటిస్తున్నప్పుడు ఆ రాష్ట్ర ప్రజలు ఏపీలో అమలు చేస్తున్న పథకాలు విని ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.
రాష్ట్ర విద్యావ్యవస్థ దేశానికి ఆదర్శమన్నారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆపద్బాందవుడిగా నిలిచారని రాష్ట్ర మంత్రి ఆదిమూలపు సురేష్ స్పష్టం చేశారు.
ఒకరికి కుటుంబంలో కుటుంబ పెద్దగా కుటుంబాన్ని బాగోగులు చూసుకునే పెద్దదిక్కుగా ఈనాడు నిలిచాడని అన్నారు.

# 100 కోట్లతో కోదాడ అభివృద్ధి

## రోడ్డు షోలో తెలంగాణ మంత్రి కెటిఆర్

**కోదాడ రూరల్, ప్రభాతవార్త :** కోదాడ నియోజకవర్గంలో మరొకసారి గులాబీ జెండా ఎగరాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలి. పార్టీ మ్యానిఫెస్టోలో పేర్కొన్న అంశాలను ప్రజలకు వివరించాలి. డబ్బుల సంచులతో ఓటర్లను మభ్యపెట్టి లబ్ధిపొందాలని ప్రయత్నిస్తున్న నాయకులను అడ్డుకోవాలి. మల్లయ్యయాదవ్‌ను కోదాడలో గెలిపిస్తే బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే రూ.100కోట్లతో అభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు రాష్ట్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. బుధవారం కోదాడలో ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన రోడ్డు షోలో ఆయన పాల్గొని మాట్లాడారు. 24 గంటలు విద్యుత్ ఇవ్వడం లేదని కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలని కోరారు. ఎక్కడ కరెంటు రావడం లేదో కాంగ్రెస్ నాయకులు జానారెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నలమద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వీ.చందర్‌రావులు తెలియజేయాలన్నారు. లేనిపక్షంలో తమ వెంట వస్తే కరెంటు వచ్చేది .. రానిది చూపిస్తామని సవాల్ విసిరారు. మ్యానిఫెస్టోలో పేర్కొన్న అంశాలన్ని అధికారంలోకి రాగానే ఒక్కటొక్కటిగా పరిష్కరిస్తామన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత రూ.400ల గ్యాస్ సిలిండర్‌ను రూ.1200లకు పెంచిందని, ప్రజలపై మోయలేని భారం మోపిందన్నారు. బీజేపీ ఒరగపెట్టింది ఏమీ లేదన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు కేసిఆర్‌తోనే సాధ్యపడుతుందన్నారు. కోదాడ బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ .. కోదాడలో పాలిటెక్నిక్ కళాశాల, నర్సింగ్ కళాశాల, స్పోర్ట్స్ స్టేడియంను మంజూరు చేయాలని మంత్రి కేటీఆర్‌ను కోరగా అధికారంలోకి రాగానే మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. మల్లయ్యయాదవ్‌ను గెలిపించాలని కేటీఆర్ కోరారు. అధికారంలోకి రాగానే హనుమంతరెడ్డి, శశిధర్‌రెడ్డికి రాష్ట్ర స్థాయిలో సముచిత ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. కోదాడలో బీసీ నాయకులను ఎదగకుండా అడ్డుకునేందుకు కొందరు బడా నాయకులు కుట్రలు పన్నుతున్నందున తిప్పికొట్టాలన్నారు. ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ప్రజలు ఆశీర్వదించాలన్నారు. రైతు భీమాతో రైతులకు ఎంతో ప్రయోజనం కలిగిందన్నారు. ప్రధాని నరేంద్రమోడీ అబద్ధపు మాటలతో ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఢిల్లీ టూరిస్టులు చెప్తున్న మాటలు విని మోసపోవద్దన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. 24 గంటల కరెంటు కావాలా, 3 గంటల కరెంటు కావాలా ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు. ఎన్నికలప్పుడు వచ్చే నాయకులు కావాలా, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండే నాయకులు కావాలా ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు. రోడ్ షోకు పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు, బీఆర్ఎస్ నాయకుడు హనుమంతరెడ్డి శశిధర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ శిరీష లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# బిసిలను దగా చేయటం తప్ప చేసిందేమిటి?

## - సొంతరాష్ట్రంలో బిసిలను గాలికొదిలేసిన ఆర్.కృష్ణయ్య

## - సిఎం జగన్‌కు టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర లేఖ

**అమరావతి, నవంబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధి:** సొంత రాష్ట్రంలోని బిసిలను ఆర్.కృష్ణయ్య గాలికొదిలేశారని, ఆయనొక్కడి వ్యక్తిగత లబ్ధికోసం మీ కుట్రలోపావుగా మారిన ఎపి బిసిల్లో ఐక్యత చెడగొట్టేలాదిగ ఆయన జారారని పేర్కొంటూ టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర సిఎం జగన్‌కు రాసిన లేఖలోపేర్కొన్నారు. నాలుగున్నరేళ్ల పాలనలో బిసిలకు అన్యాయం, దగా తప్పచేసిందేంటి? అని ప్రశ్నించారు. రాష్ట్రంలోని బిసిలు దిగువ ఇచ్చిన అంశాలకు ఆర్.కృష్ణయ్యగానీ, సిఎం జగన్‌రెడ్డిగానీ సమాధానం చెప్పగలరా? అని ప్రశ్నించారు.. కొల్ల రవీంద్ర తన లేఖలో పేర్కొన్న అంశాలు ఇలా ఉన్నాయి. రూ. 75,760 కోట్ల బిసి సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్లించటం, ఆదరణ లాంటి 30కిపైగా బిసి సంక్షేమ పథకాలు రద్దు, రిజర్వేషన్లు 34శాతం నుంచి 24శాతానికి తగ్గించి 16,800 రాజ్యాంగబద్ధ పదవులు దూరం చేయటం, 14 లక్షల ఎకరాల అసైన్డ్ భూముల కబ్జా, అందులోఅత్యధిక భాగం బిసిలవే అని తెలిపారు.. 60వేలకు పైగా బిసి బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీచేయలేకపోవటం, 74 మంది బిసిలు హత్యగావించబడటం, వేల మందిపై తప్పుడు కేసులు పెట్టి, దాడులు చేసి వేధించటం, 13 బిసి భవనాలు, 1187 కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలను నిలిపివేయటంపై సమాధానం చెప్పాలన్నారు.. అదేవిధంగా బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ రద్దుకు సుప్రీం కోర్టుకు వెళ్లి చీవాట్లు తినటం, విదేశీ విద్య, పెళ్లికానుకలు, చంద్రబీమా వంటి పథకాలను రద్దుచేయటంపై సమాధానంచెప్పాలని కొల్లు రవీంద్ర తన లేఖలో డిమాండ్ చేశారు.. మద్యం ధరలు పెంచి నాసిరకమైన మద్యం పోసి 35లక్షల మంది ఆరోగ్యాన్ని పాడుచేసి, 30వేలమంది ప్రాణాలు తీసివారి భారనయల మంగళ్యాలు తెంచారన్నారు. మద్యం బాధితుల్లో అధికులు బిసీలేనని అన్నారు. ధరలు, చార్జీల బాదుడతో ఒక్కో కుటుంబంపై రూ.2.80 లక్షల భారం వేయటం, రాష్ట్ర మ్యాచింగ్ గ్రాంట్స్



ఇవ్వకపోవటంతో కేంద్రం నిధులు రూ.16వేల కోట్లు పోయాయని, అదేవిధంగా 16 యూనివర్సిటీల్లో వీసీలుగా ఒక్కరే బిసి, మిగలిన వాటిలోసొంత సామాజిక వర్గంతో నింపటం, నామినేటెడ్ పదవుల్లో 90శాతం సొంత వర్గానికే ఇవ్వటం, సలహాదారుల్లో ఒక్క బిసి కూడ లేకుండా చేయటం, అమరావతిలో 10 ఎకరాల్లో జ్యోతిరావు పూలే విగ్రహం, మెమోరియల్ ఏర్పాటును రద్దుచేయటం, 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసినా, నిధులు ఇవ్వకుండా ఉత్సవ విగ్రహాలుగా మార్చటం, టిడిపికి చెందిన బిసి నేతలు అచ్చెన్నా యుడు, యనమల, చింతకాయల అయ్యన్న పాత్రుడు, కిమిడి కళావెంకట్రావు, కొల్లు రవీంద్ర, బీదా రవీంద్రయాదవ్, కాలవ శ్రీనివాసులు, బండారు సత్యనారాయణవర్తిలు ఉన్నారు.

# జనసేన కీలక నేతలు వైకాంగ్రెస్‌లో చేరిక

**విజయవాడ,నవంబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేనలో కీలక నేతలుగా వ్యవహరించిన ఆ పార్టీ కేంద్ర కార్యాలయ ఇంచార్జీ పసుపులేటి సందీప్, రాయలసీమ ప్రాంతీయ ఇంచార్జి పద్మావతిలు ఆ పార్టీని విడిచిపెట్టారు, బుధవారం వారు వైకాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి సమక్షంవలో అధికార వైకాంగ్రెస్‌లో లాంఛనంగా చేరారు. వారికి పార్టీ కండువా సజ్జల కప్పారు. సాధారంగా వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ పవన్ ఒక స్వార్థపరుడని, తన అవసరాల కోసం ఎందరినో బలిచేసారని ఆరోపించారు. హైదారాబాద్ భూకబ్జాలో కేసులలో ఏ1గా ఉన్న వ్యక్తిని జనసేన కమిటీలో పవన్ పెట్టారన్నారు. రాజకీయాల్లో మాట తప్పి, టీడీపీ కోసమే పని చేస్తున్నారన్నారు. టీడీపీ పంచన చేరి జనసేనను నమ్ముకున్న తమలాంటి వారిని ఆయన మోసం చేసారన్నారు. పార్టీలో రుక్మిణి అంటే పవన్‌కు భయం పవన్‌దన్నారు. నాదెండ్ల మనోహర్ ఎంత కుట్ర స్వాభావో, అతని పట్ల పవన్ వైఖరి అలా ఉంటుందన్నారు, ఆయన అసెంబ్లీకి వెళ్ళడం పవన్‌కు ఇష్టం లేదన్నారు.

# న్యాయవాద వృత్తికే కళంకం తెచ్చిన 'పొన్నవోలు' తీరు

## -టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య విమర్శ

**అమరావతి, నవంబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధి:** పొన్నవోలు సుధాకర్ తీరు న్యాయవాద వృత్తికే కళంకం వచ్చేలా వ్యవహరిస్తున్నారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఆరోపించారు. అసలే కోతి, ఆపై కల్లుతాగి గంతులేస్తున్నట్టుగా ఆయన వ్యవహారం ఉందని రామయ్య వ్యాఖ్యానించారు. బుధవారం తెదేపా జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పొన్నవోలు తన పరిధి దాటి మాట్లాడుతున్నారనానరు. ఏ అడ్వకేట్ జనరల్ కూడా బహిరంగంగా ప్రెస్‌మీట్ పెట్టి మాట్లాడం తాను చూడలేదన్నారు. అసలు ఏజీ వద్ద ఖాళీ పెట్టి ఉంటే దాని తాళం మాత్రం ఏఏజీ వద్ద ఉందన్నారు. అడ్వకేట్ జనరల్‌కు మన రాజ్యాంగంలో ఉన్నత స్థానాన్ని కల్పించారి, 175 మంది ఎమ్మెల్యేలు ఉంటే 176వ ఎమ్మెల్యేగా ఉంటారన్నారు. ప్రభుత్వానికి న్యాయపరమైన వ్యవహారాలను శాసన సభలో కూర్చొని తెలియజేసే అత్యున్నత అవకాశాన్ని రాజ్యాంగం కల్పిస్తే, ఈయన బహిరంగంగా ప్రెస్‌మీట్‌లుపెట్టి కరడుగట్టిన వైకాపా కార్యకర్తలా మాట్లాడుతున్నారన్నారు.. ఏఏజీ ప్రెస్‌మీట్ పెట్టటానికి నిందితుడికి శిక్ష పెట్టటానికి ఏం సంబంధం ఉందని నిలదీశారు.. సంజయ్‌కు గైడ్‌లైన్స్ ఇవ్వాల్సింది పోయి ప్రెస్‌మీట్‌లు



పెడుతున్నారని అన్నారు. ఏజీ శ్రీరామ్‌కు పదవిని అలంకరణగా ఇచ్చి తన కాళ్ల దగ్గర కూర్చునే, తన జేబులో వ్యక్తి అయిన పొన్నవోలుకి ఏఏజీ పదవిని జగన్ కట్టబెట్టారని పేర్కొన్నారు. ప్రజలు జీతం ఇస్తుంటే, జగన్‌కు, వైకాపా పార్టీకి సేవ చేయటం, హైదరాబాద్, ఢిల్లీకి వెళ్లి ప్రెస్‌మీట్‌లు పెట్టటానికి ఏ అధికారం ఉంది? అంటూ వర్ల రామయ్య ప్రశ్నించారు. ఎంతో మంది మహానుభావులు అడ్వకేట్ జనరల్‌గా చేశారని, కానీ ఇంత దిగజారుడుతనంగా వ్యవహరించలేదనానరు. 'పొన్నవోలు' ప్రతి నాట్యానికి ఖరీదు కడుతున్నామని, ఆయన తప్పుడు కేసుల్లో కొట్టేసిందంతా కక్కిస్తామని ఇది గుర్తుంచుకోవాలని వర్ల రామయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు.

# దిక్కుతోచని స్థితిలో వైఎస్సార్సీ

## - రోజూ స్వచ్ఛందంగా లక్షలాదిమంది భవిష్యత్ గ్యారెంటీ రిజిస్ట్రేషన్లు

## - రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు



అమరావతి, నవంబర్ 22, ప్రభాతవార్త ప్రతి నిధి: తెలుగుదేశం పార్టీ చేపట్టిన 'భవిష్యత్‌కు గ్యారెంటీ' కార్యక్రమానికి వస్తున్న ప్రజాదరణ, స్వచ్ఛందంగా ముందుకొచ్చి రిజిస్ట్రేషన్లు చేసుకుంటుంటే బులుగు మందకు నిద్ర కరువైందని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.. మొన్నటి వరకు గడపగడపూ వెళ్లిన వైకాపా నేతల్ని ప్రజలు ప్రశ్నలు, నిలదీతలతో ఉక్కపోత పుట్టించారన్నారు.. కానీ టిడిపి నేతల వద్దకు స్వచ్ఛదంగా వచ్చి రిజిస్ట్రేషన్ చేసుకోవటంతో అసహనంతో పిచ్చిపట్టినట్టు వ్యవహరిస్తు న్నారన్నారు. తెలుగు దేశం ప్రభుత్వం వచ్చాక ఏ కుటుంబానికి ఏయే పథకాల ద్వారా ఎంత లబ్ధి చేకూరుస్తామో చెబుతున్నామన్నారు..'మహాశకినత' పథకంలో భాగంగా ఆడబిడ్డ నిధిగా మహిళలకు నెలకు రూ.1500, 'తల్లికి వందనం'తో ఇంట్లో ఎంత మంది పిల్లలుంటే అందరికీ ఏటా రూ.15వేలు,దీపం' పథకంతో ఏటా మూడు వంట గ్యాస్ సిలిండర్లు ఉచితంగా, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, యువగళం కింద నిరుద్యోగ భృతితోపాటు 20లక్షల ఉద్యోగాలు, రైతులకు అన్నదాత పథకం కింద ఏటా రూ.20వేలు, ఇంటింటికీ మంచినీటి కుళాయి, బిసిలకు రక్షణ చట్టంపై అవగాహన కల్పిస్తుంటే వైకాపా ముఠాకు ఎందుకంత కోపం? అని అచ్చెన్నాయుడు ప్రశ్నించారు.. ప్రజలకు చేసే మేలు గురించి చెబు తుంటే ఎందుకు జగన్‌రెడ్డికి ఇంత అక్కసు? అని ప్రశ్నించారు.. ఇంకెన్నాళ్లు ఇలాంటి తప్పుడు ప్రచారాతో కాలం నెట్టుకొస్తారని నిలదీశారు.. తెలుగుదేశం పార్టీ నేతలు పార్టీ మేనిఫెస్టోని వివరిస్తూ రిజిస్ట్రేషన్లు చేస్తున్నారే తప్ప, ఎక్కడా ప్రజలవ్యక్తిగత సమాచారం సేకరించటం లేదన్నారు. కానీ జగన్‌రెడ్డి ముఠా వలంటీర్ల ద్వారా కుటుంబంలోని ప్రతిఒక్కరి వ్యక్తిగత విషయాలు సైతం సేకరిస్తున్నారన్నారు.. వారి కుటుంబంలో వివాహేతర సంబంధాలు ఏమైనా ఉన్నాయా? అని తెలుసుకుంటూ వారిని బ్లాక్‌మెయిల్ చేసేయత్నం చేస్తున్నారన్నారు.. ఈ సమాచారం మొత్తాన్ని పీల్డ్ ఆపరేటింగ్ ఏజెన్సీ ద్వారా రామ్ ఇన్ఫోటెక్ కంపెనీకి రూ.270 కోట్ల ప్రజల సొమ్ము దోచిపెట్టి మరీ తరలిస్తున్నారని అన్నారు.. ఇలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడతున్నారని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.. 'బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ'కి ప్రజల్లో ఆదరణ పెరుగుతుండటంతో జగన్‌రెడ్డి ముఠా వెన్నులో వణుకు మొదలైందన్నారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేసే తప్పుడు పార్టీని 2024 ఎన్నికల తర్వాత బంగాళాఖాతంలో కలిపేయటం తథ్యం అని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# విజయవాడ డివిజన్‌లో పలు రైళ్లు రద్దు

**విజయవాడ,నవంబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని విజయవాడ రైల్వే డివిజన్‌లో భద్రతా పనుల కారణంగా పలు రైళ్ళు రద్దయ్యాయి. నవంబర్27నుంచి డిసెంబర్4వ తేది వరకు రైళ్ళను రద్దు చేస్తున్నట్లు విజయవాడ రైల్వే డివిజన్ అధికారులు ప్రకటించారు. నవంబర్27 నుంచి డిసెంబర్ 3 వరకు రద్దయిన రైళ్ళు ఇవే, గుంటూరు - రాయగడ ఎక్స్‌ప్రెస్(17243), గుంటూరు- విశాఖ సింహాద్రి ఎక్స్‌ప్రెస్(172239), మచిలీపట్టణం- విశాఖ ఎక్స్‌ప్రెస్(17219),. కాకినాడ- విశాఖ మెమూ స్పెషల్(17267), నవంబర్ 28 నుంచి డిసెంబర్ 4 వరకు రద్దైన రైళ్ళు ఇవే, రాయగడ- గుంటూరు ఎక్స్‌ప్రెస్(17244),. విశాఖ- గుంటూరు సింహాద్రి ఎక్స్‌ప్రెస్(17240) విశాఖ- మచిలీపట్టణం ఎక్స్‌ప్రెస్(17220), లు ఉన్నాయి. నవంబరు 27,28,29 డిసెంబర్1,2 తేదిల్లో వరో రెండు రైళ్ళను విజయవాడ రైల్వే డివిజన్ రద్దు చేసింది. విజయవాడ- విశాఖ(22702), విశాఖ- విజయవాడ ఉదయ్ ఎక్స్‌ప్రెస్(22701) వాటిలో ఉన్నాయని డివిజన్ మేనేజర్ తెలిపారు. విజయవాడ డివిజన్ పరిధిలో భద్రత, మరమ్మత్తుల పనులు, ట్రాక్ విస్తరణ పనులు ముమ్మరం చేసారు.



# కృష్ణా జిలాల పంపిణీ నూతన విధి విధానాలపై వాయిదా

**విజయవాడ,నవంబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జిలాల పంపిణీ నూతన విధి విధానాలు అంశంపై విచారణను ట్రిబ్యునల్ రెండు నెలలు వాయిదా వేసింది, బుధ, గురువారాల్లో విచారణ జరగాల్పిఉంది. అయితే స్టేట్‌మెంట్ ఆఫ్ కేస్ ఫైల్ చేయాలని ఆదేశిస్తూ ట్రిబ్యునల్ ఆంధ్రా, తెలంగాణా రాష్ట్రాలను బుధవారం ఆదేశించింది. ఈ కేసు విచారణను వచ్చే ఏడాది జనవరి 22వ తేదికి వాయిదా వేసింది, తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పనుఃపంపిణీపై ట్రైబ్యునల్ విచాంణ చేయాల్సి ఉంది. అక్టోబరు 6వ తేదదిన కేంద్రం జారీ చేసిన విధి, విధానాలపై ఇరువర్గాల వాదనలు వింటూ విచారణ జరపాల్పిఉంది, ఈ క్రమంలో కేంద్రం జారీ చేసిన గెజిట్‌పై ఏపీ ప్రభుత్వం భారత సర్వోన్నత న్యాయస్ధానాన్ని ఆశ్రయించింది. అయితే సుప్రీంకోర్టు స్టే ఇవ్వకపోవడంత కృష్ణా ట్రైబ్యునల్‌ను ఆశ్రయించింది, ఈ అంశంపై సుప్రీం కోర్టు ఈ నెల29న ఆంధ్రప్రభుత్వం వేసిన పిటిషన్‌పై విచారణకు రానుంది.

# సామాజిక సాధికారత వైఎస్సార్సీతోనే సాధ్యం

**- వెనుకబడిన వర్గాలను రాజ్యాధికారం వైపు నడిపిన నేత సిఎం జగన్ - డిప్యూటీ సిఎం అంజాద్ బాషా**

**- సామాజిక న్యాయం,అణగారిన వర్గాల అభ్యున్నతి జగనన్న పాలనలోనే చూస్తున్నాం - డిప్యూటీ సిఎం నారాయణస్వామి**



మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి

బనగానపల్లె,నవంబర్22,ప్రభాతవార్త: సామాజిక సాధికారిక సాధించడం వైసీపీ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రులు పేర్కొన్నారు.బుధవారం బనగానపల్లె పట్టణంలో బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో సామాజిక సాధికారిక బస్సు యాత్రను నిర్వహించారు.బనగానపల్లె పట్టణంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రులు అంజాద్‌బాషా, నారాయణ స్వామి, ఎంపిలు గురుమూర్తి,పోచా బ్రహ్మానందరెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి,ఎమ్మెల్సీ మధుసూదన్,జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలు పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా పెట్రోల్‌బంకు కూడలిలో నిర్వహించిన సభలో ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి మాట్లాడుతూ ఈ సమావేశానికి తరలివచ్చిన ప్రజలను బట్టి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పై ఎంత అభిమానం ఉందో తెలుస్తుందన్నారు.రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ గెలిపించుకోవాలని అలాగే కాటసాని రామిరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని కోరారు.అన్ని సామాజిక వర్గాలకు నా య్యయం చేస్తూ అందరిని కలుపుకుపోయే ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని అభినందించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు,ప్రజల ఆకాంక్షల మేరకు ఇతర అనేక అమలు చేస్తున్నారని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నారని తెలిపారు.మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కులసామాజిక యాత్ర చేస్తుంటే జగన్‌మోహన్‌రెడ్డి సామాజిక సాధికారయాత్రతో అన్ని వర్గాలను కలుపుకుపోతున్నారని తెలిపారు.చంద్రబాబు నాయుడు 45 సంవత్సరాల రాజకీయ అనుభవం,14 సంవత్స రాలు ముఖ్యమంత్రి పదవి అనుభవించి స్వలాభం కోసమే కృషి చేశారని,బడుగు,బలహీన వర్గాలను ఆదుకోలేదని విమర్శించారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 52నెలల కాలంలో అన్ని వర్గాలను ఆదుకున్నారని తెలిపారు.మనమంతా జగనన్న కుటుంబానికి చెందినవారమని చెప్పుకుంటుంటే ఎంతో గర్వంగా ఉంటుందని చెప్పారు.జగనన్న సామాజిక సాధికారిత అంటే చంద్రబాబు నాయుడు నా కుల సామాజిక సాధికారత అని ఆలోచించే వ్యక్తి అని చెప్పారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాలు అభివృద్ధిలోకి వచ్చేందుకు రాజకీయ,సామాజిక, ఆర్థిక,విద్య,వైద్యం వంటి రంగాల్లో హద్దులు లేకుండా అవకాశాలు కలి ్పంచారన్నారు.విద్యా రంగంలో ఆయన తెచ్చిన విప్లవాత్మక మార్పులు పేద పిల్లలకు,అణగారిన కుటుంబాల పిల్లలకు ఎంతగా ఉపయోగపడుతున్నాయో అందరికి తెలిసిన విషయమేనన్నారు.డబ్బున్న వారి పిల్లలకు తీసిపోని రీతిలో ఈనాడు మన పిల్లలు చదువుతున్నారంటే ఎంతో గర్వించాల్సిన విషయమని పేర్కొన్నారు.అలాగే వైద్యం రంగంలోను పేదలకు గణనీయమైన వైద్యసేవలు అందున్నాయని తెలిపారు. కుట్రలు,కుతంత్రాలు, రాజకీయం చేసే చంద్రబాబు నక్క లాంటివారని తెలిపారు.అయితే పేదల సంక్షేమం కోసం ఎందాకైనా వెళ్లే సింహం లాంటి వ్యక్తి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు.బనగానపల్లె నియోజకవర్గంలోనే టీబీటీ ద్వారా నేరుగా 1,83,197 మంది బీసీ లబ్ధిదారులకు రూ.409.30కోట్లు అందాయన్నారు.95,737 మంది ఎస్సీ లబ్ధిదారులకు రూ.306.44కోట్లు,14,956మంది ఎస్టీ లబ్ధిదారులకు రూ.24.85కోట్లు అందాయన్నారు.ఏ ఒక్కరు పేదలుగా మిలిగిపోకూడదన్న లక్ష్యంతోనే సంక్షేమ ఫలాలు నేరుగా పారదర్శకంగా ఇంటింటికి చేర్చిన దిగ్రేట్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు.అనంతరం ఉపముఖ్యమంత్రి అంజాద్‌బాషా మాట్లాడుతూ బనగానపల్లె జనసంద్రమైందని నియోజకవర్గ ప్రజలందరు ఇక్కడే ఉన్నట్లుందని తెలిపారు.జగనన్న సైనికులమైన బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీలమైన మేం జగనన్న కటౌట్ పెట్టుకుని వచ్చాం ఆమాత్రానికే ఇంత మంది వచ్చారంటే ఇక జగనన్న వస్తే ఎలాంటి ఉంటుందో ఊహించలేమన్నారు .దేశానికి స్వాతంత్ర్యం 76ఏళ్ల అవుతుందని సామాజిక సాధికారిత నినాదంగానే ఉండిపోయిందన్నారు.

అన్ని రాష్ట్రాల్లో ఎందరో ముఖ్యమంత్రులు వచ్చారు పోయారు కాని ఎవరు అణగారిన వర్గాల గురించి ఆలోచించలేదన్నారు.

## డ్రగ్స్ అడ్డాలుగా మెడికల్ కళాశాలలు

**టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్**

**అమరావతి, నవంబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజల ఆరోగ్యాలు కాపాడే భావి డాక్టర్లు గంజాయికి బానిసలై ఉన్మాదులుగా మారి కొట్టుకుని ఆసుపత్రిలో పేషెంట్లు అయ్యారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వ్యాఖ్యానించారు.. మెడికల్ కాలేజీలు డ్రగ్స్ అడ్డాలుగా మారాయని అన్నారు.కర్నూలు, ఒంగోలు మెడికల్ కాలేజీల్లో గంజాయి బ్యాచ్‌ల దాడులతో స్పష్టమైందన్నారు.. మత్తుకి బానిసైన కొంతమంది మెడికోల హింసా ప్రవర్తన చూశాక రాష్ట్రంలో పరిస్థితిపై భయమేస్తోందన్నారు.. స్కూల్లో విద్యార్థులు గంజాయికి బానిసవంటం యువగళం పాదయాత్రలో చూశానన్నారు..యువత భవిత నాశనం అవుతుందనే ఆందోళనతో ఎపిలో విచ్చలవిడిగా సాగుతున్న డ్రగ్స్ దందాలు కట్టడి చేయాలని ప్రధానమంత్రికి లేఖ రాశానని తెలిపారు.. అయినా ఏపిలో గంజాయి తీవ్రత మరింత పెరిగిందన్నారు. డ్రగ్స్ వద్దని చెప్పాల్సిన కొంతమంది వైద్య విద్యార్థులే డ్రగ్స్‌కి అడిక్ట్ అయ్యారంటే చాలా ఘోరమైన పరిస్థితి అని పేర్కొన్నారు. పాలకులు పట్టించుకోరని అన్నారు. ప్రజలే డ్రగ్స్ మహమ్మారిపై యుద్ధం చేయాలన్నారు. మీకు తెలుగు దేశం పార్టీ అండగా నిలుస్తుందన్నారు.. పిల్లలు మత్తుకు బానిసలు కాకుండా కాపాడుకుందామని విజ్ఞప్తి చేశారు.

## సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌పై సెబ్ పోలీసులను దాడిని ఖండిస్తున్నాం: అచ్చెన్నాయుడు

**అమరావతి, నవంబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధి:** అనంతపురంలో సాఫ్ట్‌వేరన ఇంజనీర్ చంద్రశేఖర్‌రెడినడపై తాడిపత్రి సెబ్‌పోలీసులు దాడిని ఖండిస్తున్నామని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. అక్రమ మద్యం సరఫరా చేసే వారిని వదిలి అమాయకులపై ప్రతాపం చూపటం ఏంటని ప్రశ్నించారు. నిందితుడు ఎవరో తెలియకుండా పోలీసులు దాడిచేసి గాయపర్చటం సెబ్ పనితీరుకు అద్ధం పడుతోందన్నారు..

# సామాజిక సాధికారతకు ఇది నిదర్శనం



బస్సు యాత్రకు అశేష సంఖ్యలో హాజరైన ప్రజలు

>> బహిరంగ సభలో రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్ మాట్లాడుతూ జగన్ ఒక నిజం... చంద్రబాబు ఓ అబద్ధం... బాల కార్మిక వ్యవస్థను రూపుమాపిన దివ్య ఔషధం జగనన్న అమ్మఒడి అని అన్నారు. సామాజిక సాధికారత అనే మాట చెప్పడానికి జగన్‌కు తప్ప దేశంలో మరే నేతకు అర్హత లేదన్నారు. అణగారిన వర్గాలకు ఆలోచన చేసే శక్తి లేదన్నది చంద్రబాబు భావన అని మండిపడ్డారు. మోసానికి ఒక రూపం, అబద్ధానికి ఒక రూపం చంద్రబాబు అని విమర్శించారు. అనుభవం కలిగిన నేతనంటూ ప్రజలను చంద్రబాబు మోసం చేస్తాడని, బీసీ అప్పులు తీర్చేస్తానని, ఇంటికో ఉద్యోగం, మహిళలను డ్వాక్రా రుణాలు కట్టిస్తానని మాయమాటలు చెప్పి మోసం చేసిన నాయకుడు చంద్రబాబు అని మండిపడ్డారు. నిజం అంటే జగన్, అబద్ధం అంటే చంద్రబాబు అని నినదించారు. మత్స్యకారులకు కష్టం వస్తే గంటలో చెక్కులు పంపిణీ చేయించిన నేత జగన్ నిజమైన నేత అయితే మోసాలతో కాలం వెళ్లబుచ్చే అబద్ధం చంద్రబాబు అన్నారు. అబద్ధం 14 ఏళ్ల ప్రజలని పట్టి పీడిస్తే, నిజం రూపంలో కలలను సాకారం చేస్తున్న జగన్ మనకు ముద్దు అని పేర్కొన్నారు. పేదరికం నిర్మూలించడానికి వచ్చిన అవతార రూపమే జగన్ అని అభివర్ణించారు. అమ్మఒడి అనే ఔషధం వేసి బాల కార్మిక వ్యవస్థను రూపు మాపిన స్ఫూర్తి దాయక నేత జగన్ అన్నారు. మరోసారి సీఎంగా జగన్ గెలుపు ఉత్తరాంధ్ర నుంచే ఆరంభం కావాలన్నారు.

స్పీకర్ తమ్మినేని సీతారామ్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్లుగా రాజ్యాంగం ప్రకారం వెనుకబడిన వర్గాల అభ్యున్నతి జరగాల్సి ఉన్నా సాధ్యం కాలేని పరిస్థితిలో రాజ్యాంగానికి గౌరవం లేని దుస్థితిలో, తన నాలుగున్నరేళ్ల పాలనలో అణగారిన వర్గాల కోసం ఆలోచన చేసి సామాజిక సాధికారతకు చోదక శక్తిగా జగన్ నిలిచారన్నారు. కాలువలు, రోడ్లు ,భవనాలు నిర్మిస్తే క అభివృద్ధా, ప్రజల జీవితాల్లో వెలుగులు నింపి వారిని ఆర్థికంగా బలోపేతం చేయడం అభివృద్ధా అన్నది చెప్పాలని కోరారు. ప్రజల డబ్బును చంద్రబాబు తమ ఖాతాల్లో వేసుకున్నారని, జగన్ బడుగు, బలహీన వర్గాల చేయూతనిచ్చేలా వారిఖాతాల్లో వేస్తున్నారన్నారు. వెనుకబడిన వర్గాల ఆత్మ గౌరవమే ఈ సామాజిక సాధికార యాత్రని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని ఎన్నో పార్టీలు పాలించినా సరే ఇంత జవాబుదారీతనం, పారదర్శకత ఎన్నడూ లేదని సీఎం గా జగన్ హయాంలో ఎటువంటి మధ్యవర్తులు, అవినీతి లేకుండా నేరుగా అర్హులకు లబ్ధి చేకూరుస్తున్నారన్నారు. జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేయడం ద్వారా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఇచ్చిన గౌరవం నిలుపుకోవాలని పిలుపునిచ్చారు. మత్స్యశాఖ మంత్రి సీదరి అప్పలరాజు మాట్లాడుతూ, అభివృద్ధిలో వెనుకబడిపోయిన ఉత్తరాంధ్ర ప్రజలు ఇకనైనా మేల్కొనాలని పిలుపునిచ్చారు. ఉత్తరాంధ్ర నుంచి ఉపాధి కోసం వలస పోకుండా విశాఖలో ఓడ రేవును నిర్మాణం చేపడుతున్నారని వివరించారు. అమరావతి రైతులు తమస్వార్థం కోసం ఉద్యమాలు చేస్తున్నారని, రాజధాని ఉంటే తమ భూములకు రేట్లు పెరుగుతాయని, వ్యాపారాలు వస్తాయని పోరాటాలు చేస్తున్నారని, ఉత్తరాంధ్ర ప్రజల అభివృద్ధి కోసం జగన్ విశాఖను ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ ప్రకటిస్తే చంద్రబాబు ఇక్కడ మాఫియాలు పెరిగిపోతాయని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.ఉత్తరాంధ్రను అవమానించేలా చంద్రబాబు మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. విశాఖను ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ చేస్తూ ఉత్తరాంధ్రకు జగన్ గొప్పవరం ఇచ్చారని, ఆయన్ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని పిలుపునిచ్చారు. ఒక మత్స్యకారుడిని పార్లమెంట్‌కు పంపి ఆత్మగౌరవాన్ని జగన్ చాటి చెప్పారని, వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును ఓడించేది కూడా ఓ మత్స్యకారుడైన కుప్పం నాయకుడు భరత్ కావడం ఖాయమన్నారు. ఫిషింగ్ హార్బర్‌లో బోటు అగ్ని ప్రమాదం జరిగితే సీఎం జగన్ అండగా నిలిచి తక్షణ సాయాన్ని ప్రకటించారన్నారు. మత్స్యకారులకు డబ్బు సాయం చేస్తానన్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తన సినిమాల ద్వారా వచ్చిన డబ్బు కాకుండా టిడిపి నుంచి తీసుకున్న ప్యాకేజీ డబ్బు ఇస్తారని మత్స్యకారులు ఎవరూ తీసుకోవద్దని పిలుపునిచ్చారు.

**రాజ్యసభ సీట్లను చంద్రబాబు అమ్ముకుంటే, జగన్ తనని నమ్ముకున్న వారికి ఇచ్చారు...**

రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ మాట్లాడుతూ, ప్రజలందరిని సరి సమానంగా చూడాలని పరితపించే సిఎం జగన్ సామాజిక సాధికారతను ప్రతిష్టాత్మకంగా చేపట్టారన్నారు. ప్రతీ పేదవాడిని ఆర్థికంగా బలంగా నిలబెట్టేందుకు దమ్ముతో ధైర్యంగా రాజకీయంగా తలెత్తుకుని తిరిగేలా నిర్ణయం తీసుకున్న ఎకైక ముఖ్యమంత్రిజగన్ మాత్రమేనని ఉద్ఘాటించారు. పేదల జీవన స్థితిగతులను మార్చేందుకు సంక్షేమం చేపట్టి భారతదేశానికి నాంది పలికిన ఘనత జగన్‌దేనన్నారు. గత పాలకులు రాజ్యసభ సీట్లు అమ్ముకుంటే సీఎం జగన్ తనను నమ్ముకున్న వర్గాలకు కేటాయించారని, 9 రాజ్యసభ స్థానాల్లో 4 బీసీలకు కేటాయించిన చరిత్ర జగన్‌దని గుర్తు చేశారు. ఓటు బ్యాంక్ రాజకీయాలు చంద్రబాబు చేస్తే, కష్టాల్లో ఉన్న వారిని ఆదుకునేందుకు ముందడుగు జగన్ వేస్తున్నారన్నారు. విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ, మత్స్యకారుడునైన నన్ను సిఎం మూడోసారి ముఖ్యమంత్రి చేడానికి సంకల్పించారని, ముఖ్యమంత్రి పిలుపు మేరకు వచ్చే ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. సామాజిక సాధికారతను తన భుజస్కందాలపై జగన్ వేసుకుని అమలు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి ఆశీస్సుల మేరకు నియోజకవర్గంలో ప్రజలకు ఏ కష్టం వచ్చినా సరే తక్షణమే పరిష్కరించే బాధ్యత తనదేనంటూ ప్రజల సమక్షంలో ప్రమాణం చేశారు. వక్ఫ్ బోర్డు చైర్మన్ ఖాదర్ భాషా మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు ఏమైనా సరే ఫర్వాలేదు తనవాళ్లు బాగుంటే చాలు అనుకునే వ్యక్తి చంద్రబాబు అయితే అందరూ బాగుండాలి అందులో తానూండాలి అనుకునేవ్యక్తి సీఎం జగన్ అని కొనియాడారు. ముస్లిం, మైనార్టీల సంక్షేమం కోసం నిరంతరం ఆలోచన చేసేది వైఎస్సార్సీ ప్రభుత్వమేనని వ్యాఖ్యానించారు. ముస్లింలకు షాదీ తోఫా అప్పట్లో కేవలం రూ.50 వేలు ఇస్తే, జగన్ లక్ష రూపాయలు చేశారని, ఇమామ్‌లకు రూ.5 నుంచి 10 వేలు చేశారని, వక్ఫ్ బోర్డు ఆస్తుల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకున్నందుకు జగన్‌నే తమ నమ్మకమని ఉద్ఘాటించారు. హాజ్ యాత్రకు కూడా విశేషంగా ఆర్థిక సాయం చేస్తూ చేయూతనిస్తున్నారని కొనియాడారు.

## బిజెపికి అశ్వత్థామరెడ్డి రాజీనామా

**హైదరాబాద్, నవంబరు 22 ప్రభాతవార్త:** వనపర్తి అసెంబ్లీ స్థానాన్ని ఆశించిన టిఎస్‌ఆర్‌టిసి ఎం యూ చైర్మన్ అశ్వత్థా మరెడ్డి బిజెపికి రాజీనామా చేవారు. తనరాజీనామా లేఖను బిజెపి రాష్ట్ర అధ్య క్షులు కిష న్‌రెడ్డికి పంపించారు.వనపర్తి టికెట్‌ను తనకు ఇచ్చినట్లే ఇచ్చి చివరిక్షణంలో అనుజ్ఞరెడ్డికి బిజెపి అధిష్ఠానం ఖరారు చేసింది. దీంతో వ మనస్థాపానికి గురై తాను రాజీ నామా చేస్తున్నట్లు ప్రకటించారు.తనభవి ష్యత్తు కార్యాచరణ ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు.

## ఎన్నికల్లో ఓటమి భయంతోనే కెసిఆర్ కుట్ర రాజకీయాలు: వైఎస్ షర్మిల

**హైదరాబాద్, నవంబరు 22 ప్రభాతవార్త:** ఎన్నికల ఓటమి భయంతోనే కెసిఆర్ కుట్ర రాజకీయాలకు తెరలేపుతున్నారని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు.

# కేంద్ర ప్రభుత్వ ఆరోగ్యపథకం సిజిహెచ్ఎస్‌లోకి విజయవాడ ఎయిమ్స్

విజయవాడ,నవంబరు22, ప్రభాతవార్తప్రతినిధి: విజయవాడ(మంగళగిరి)లోని ఎయిమ్స్‌ను కేంద్ర ప్రభుత్వ ఆరోగ్యపథకం సీజీహెచ్ఎస్‌లోకి తీసుకుని వస్తూ హైదరాబాద్‌లోని అడిషనల్ డైరెక్టర్ కార్యాలయం ఉత్తర్వు జారీ చేసింది.ఆంధ్రప్రదేశ్ సెంట్రల ఎక్సైజ్ పెన్షనర్ అసోసియేషన్ నాయకులు టి.వివేకానంద,గద్దె తిలక్‌లు ఈ విషయాన్ని ఒక ప్రకటనలో వివరించారు.ఇటీవల విజయవాడ వచ్చిన సీజీహెచ్ఎస్ అడిషనల్ డైరెక్టర్ జి.లక్ష్మయ్యకు తమ సంఘం చేసిన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని ఎయిమ్స్‌ను సీజీహెచ్ఎస్ ఎంప్యానల్డ్ ఆసుపత్రిగా ప్రకటించడం హర్షణీయమన్నారు.సీజీహెచ్ఎస్ కార్డున్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు,ఫించనుదారులు,స్వాతంత్ర్య సమరయోధులు లబ్దిపొందుతారని తెలిపారు. కార్డు ఉంటే ఏపీ వాసులు ఎయిమ్స్ సేవలు వినియోగించుకోవచ్చునని వెల్లడించారు.విజయవాడ ఎయిమ్స్‌లో పలు ఆధునిక వైద్యసేవలను అందిస్తున్నారు.ఆస్పత్రిలో కూడా పూర్తి వైద్యసేవలు అందుబాటులో ఉన్నట్లు ఎయిమ్స్ వైద్యాధికారులు స్పష్టం చేస్తున్నారు.అతని స్వల్ప ప్యాకేజీ మీదుగా అన్ని రకాల వైద్యసేవలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయ.మధుమేహం,క్యాన్సర్,హృద్రోగం,చర్మవ్యాధులు ఇతరంశాలకు ఇక్కడ వైద్యసేవలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.ఎయిమ్స్‌ను సీజీహెచ్ఎస్ ఎంప్యానల్డ్ ఆసుపత్రిగా ప్రకటించడం వలన పలు శారీరక,ఆరోగ్య సమస్యలకు సంబంధించి పెన్షనర్‌లకు ప్రయోజనం లభిస్తుంది.

### నకిలీ వేలి ముద్రలతో ప్రైవేటు బ్యాంకు ఖాతాదారులకు టోకరా

# రూ. 10 లక్షలు కాజేసిన ఆరుగురు కేటుగాళ్ల అరెస్టు

**హైదరాబాద్, నవంబర్ 22, ప్రభాతవార్త:** ఆధార్ కార్డ్‌తో పాటు సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో భూదస్తా వేజు పత్రాలను తెలివిగా కాజేసి వాటిలో వున్న వారి వేలి ముద్రలకు నకిలీ వేలి ముద్రలను తయారు చేస్తూ వారి బ్యాంకు ఖాతాలోని నగదు ను ఆన్‌లైన్ ద్వారా కాజేస్తున్న కేటుగాళ్ల ఉదం తమిది. దీనికి సంబంధించి ఆరుగురు కేటుగాళ్లను సిసిఎస్ పోలీసులు అరెస్టు చేసి ఐదు లక్షల రూ పాయలను జప్తుచేశారు. దీనికి సంబంధించిన వివ రాలను సిసిఎస్ జాయింట్ సిపి గజారావు భూపాల్ బుధవారం మీడియాకు వెల్లడించారు. ముంబాయికేంద్రంగా పనిచేస్తున్న ఫినో పేమెంట్స్ బ్యాంకుకు సికింద్రాబాద్‌లో ఓ కార్యాలయం వుంది. ఈ కార్యాలయంలో బ్యాం కింగ్ సర్వీస్ సేవలను అందించేందుకు కె.శ్రీనే అనే వ్యక్తి లైసెన్స్ పొందాడు. ఆన్‌లైన్ ద్వారా సేవలను అందించడం ఇతని విధి. ఇందుకోసం బ్యాంకు అధికారులు ఇతనికి ఒక యూజర్ ఐడి ఇచ్చారు. అయితే శ్రీను తన యూజర్ ఐడిని దుర్వినియో గం చేయడంతో పాటు పదిమంది నేరగాళ్లతో చేతులు కలిపి తనకు లైసెన్స్ ఇచ్చిన బ్యాంకులో ఆన్‌లైన్ లావాదేవీలు నిర్వహించే ఖాతాదారుల వివరాలుతెలుసుకున్నాడు. అనంతరం వీరి ఆధార్ కార్డులను సంపాదించడంతో పాటు ఇందులో కొందరి భూదస్తా వేజులను సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల నుంచి సంపాదించాడు. వీటి ద్వారా కొందరి వేలి ముద్రలను నకిలీవి తయారు చేశాడు. ఇందుకోసం అందుబాటులో వున్న టెక్నాలజిని వాడాడు. దీని తరువాత నకిలీ వేలి ముద్రల ఆధారంగా శ్రీను తనకు పరిచయం వున్న అసదరన్, ఉదయ్ కిరణ్, మహమ్మద్ ఇయాజ్, నరేంద్ర, శివకృష్ణలతో కలిసి ఫినో పేమెంట్స్ బ్యాంకు ఖాతాదారుల ఆన్‌లైన్ లావాదేవీలు నిర్వహించి పది లక్షల రూపాయలు కాజేశాడు. గత సెప్టెంబర్‌లో ఈ గోల్‌మాల్ జరి గింది. దీనిపై బ్యాంకు అధికారులు సిసిఎస్ సైబర్ క్రైం పోలీసులకు పిర్యాదు చేయగా దీనిపై విచారణ చేబట్టిన పోలీసులు ఈ గోల్‌మాల్‌కు శ్రీను అతని ముఠా కార ణమని తేల్చింది. వీరిని బుధవారం నాడు అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి నకిలీ వేలి ముద్రలను తయారు చేసేందుకు వాడిన వస్తువులను జప్తు చేశారు. ఈ కేసులో మరో ముగ్గురు నిందితులు పట్టుబడాల్సి వుంది. ఇదే సమయంలో ఈ ముఠా కాజేసిన పది లక్షల రూపాయలలో ఐదు లక్షల రూపాయలను ఖాతా దారులకు అందేలా చేయడంలో పోలీసులు సఫల మయ్యారు. మిగతా సొమ్మును జప్తు చేసేందుకు యత్నిస్తున్నారు.




నకిలీ వేలి ముద్రలతో ప్రైవేటు బ్యాంకు ఖాతాదారులకు టోకరా వేసిన నేరగాళ్ల నుంచి జప్తు చేసుకున్న వస్తువులను చూపుతున్న సిసిఎస్ జాయింట్ సిపి గజారావు భూపాల్

# వాహనదారులకు కొత్త నిబంధనలు: ఉల్లంఘిస్తే భారీ జరిమానా, జైలు శిక్ష

**హైదరాబాద్, నవంబర్ 22, ప్రభాతవార్త :** దేశంలో భారీ సంఖ్యలో వాహనాలు పెరిగిపోతున్నాయి. దీంతో రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు కూడా అదే స్థాయిలో పెరిగిపోతున్నాయి. ఈ నేపథ్యంలో నిబంధనల్లో సైతం భారీ మార్పులు చోటు చేసుకుంటున్నాయి. డ్రైవింగ్ చేస్తున్న సమయంలో వాహనదారుడు ఐదు రకాల డాక్యుమెంట్లను తప్పనిసరిగా కలిగి ఉండాలని కొత్త నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. ఈ కొత్త నిబంధనను పాటించడంలో విఫలమైతే రూ.15 వేల వరకూ భారీ జరిమానా విధించే అవకాశం ఉంది. ఇం దులో మొదటిది ప్రతీ వాహనదారుడు తప్పని సరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగిఉండాలి. బాధ్య తాయుతమైన డ్రైవింగ్‌కు మూల స్థంభమైన డ్రైవింగ్ లైసెన్స్ లేని పక్షంలో రూ.5000 వేలు జరిమానా విధించడం జరుగుతుంది. దీంతో పాటు మరో ముఖ్యమైన డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (ఆర్‌సి).ఈ సర్టిఫికెట్ లేని వాహనదా రులు వాహన నిబంధనల ఉల్లంఘనల కింద రూ.10వేలు జరిమానాగా చెల్లించాల్సి ఉంటుంది. దీంతో పాటు ఆరు నెలల వరకు జైలు శిక్ష సైతం విధించే అవకాశం ఉంటుంది. ఈ నిబంధన పున రావృతమైన పక్షంలో రూ.15 వేల జరిమానాతో పాటు రెండేళ్ల వరకు జైలు శిక్ష విధించడానికి అవ కాశాలు ఉన్నాయి. డ్రైవింగ్ లైసెన్స్ ఆర్సీ తో పాటు వాహన బీమా సర్టిఫికెట్ కలిగి ఉండటం కూడా తప్పనిసరి. రహదారిపై ఏదైనా అనుకోని సం ఘటన జరిగినప్పుడు ఇదిఆర్థిక కవరేజీని ఇస్తుంది. కొత్త నిబంధన ప్రకారం కాలుష్య నియంత్రణ కోసం అవసరమైన సర్టిఫికెట్‌ను వాహనదారుడు కలిగి ఉండాలి. తనిఖీల సమయంలో పీయూసీ సర్టిఫికెట్ లేని పక్షంలో వాహనదారుడు రూ.10 వేల జరిమానాతో పాటు ఆరు నెలల జైలు శిక్ష విధించాల్సి ఉంటుంది. చివరగా అత్యవసర సమ యాల్లో కీలకమైన సమాచారాన్ని అందించే ఆధార్ కార్డు, పాస్‌పోర్టు లేదా మరేదైనా చెల్లుబాటయ్యే వ్యక్తిగత గుర్తింపు పత్రాలను తీసుకెళ్లాలనీ, ట్రాఫిక్ విభాగం అధికారులు సూచిస్తున్నారు. ఈ నిబం ధనలకు కట్టుబడి ఉండటం ద్వారా డ్రైవర్లు సురక్షితమైన రహదారులకు సహకరించడంతో పాటు నాన్ కాంప్లయింట్‌కు సంబంధించి గణనీ యమైన జరిమానాలను నివారించవచ్చు. ట్రాఫిక్ నిబంధనల్లో మార్పులు చోటుచేసుకుంటున్నప్పుడు వాహనదారులు రోడ్లపైకి వచ్చే సమయంలో అవసరమైన పత్రాలను కలిగిఉన్నట్లు నిర్ధారించుకో వాలనీ, దీంతో జరిమానాల నుంచి తప్పించుకోవ చ్చని పేర్కొంటున్నారు.ఈ కఠినమైన నియమాల ను అమలు చేయడంవల్ల రహదారి భద్రతను నివారించడమే కాకుండా సంఘంలో బాధ్యతను కలిగిఉండటాన్ని సైతంగుర్తుచేస్తుందనీ,ఈ నిబంధ నలను కచ్చితంగా పాటించడం ద్వారా భారీ జరి మానాలనుంచి తప్పించుకోవచ్చని సూచిస్తున్నారు.

## ఎన్నికల బరిలో విద్యా సంస్థల యజమానులు

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** తెలం గాణ రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం ఊపందుకుంది. రాష్ట్రంలో 119 శాసన సభ స్థానాలు ఉండగా.. వాటి కోసం సుమారు 2290మంది పోటీ పడుతున్నారు. సాధారణంగా ఎన్నికల్లో రాజకీయాల్లో ఉన్న వారు పోటీ చేస్తారు. కానీ ఈ మధ్య కాలంలో రాజకీయాల్లోకి వ్యాపారవేత్తలతోపాటు విద్యా సంస్థల యజమా నులు కూడా ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. తెలం గాణ రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో పలు విద్యా సంస్థల యజమానులు పోటీ చేస్తున్నారు. జనగాం అసెంబ్లీ నియోజకవర్గంలో పోటీలో ఉన్న ఇద్దరు వ్యక్తులు విద్యా సంస్థలకు చెందిన వ్యక్తులు కావడం విశేషం. ప్రధాన పార్టీలుగా ఉన్న అధికార బీఆర్ఎస్ పార్టీకి చెందిన అభ్యర్థితోపాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థి కూడా విద్యా సంస్థ యజమానే. అధికార పార్టీకి చెందిన వ్యక్తికి డిగ్రీ కాలేజీల నుంచి ఇంజనీరింగ్ కాలేజీలుఉన్నాయి. అలాగే ప్రైవేటు యూనివర్సి టీని ఏర్పాటు చేశారు. దాంతోపాటు ఈ మధ్యనే మెడికల్ యూనివర్సిటీకి కూడా అనుమతి వచ్చింది. అలాగే కల్వకుర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీలో ఉన్న వ్యక్తికి స్కూల్స్ నుంచి ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్ కాలేలున్నాయి. అలాగే మేడ్చల్ నియోజకవర్గంలో పోటీలో ఉన్న మంత్రి అధికార పార్టీ తరపున పోటీలో ఉన్న అభ్యర్థి కూడా విద్యా సంస్థకు చెందిన వ్యక్తి. ఆయనకు మెడికల్ కాలేజీలతో పాటు, ఇంజనీరింగ్ కాలేజీలు ఉండటంతోపాటు డిగ్రీ కాలేజీల నుంచి పీజీ కాలేజీల వరకు పదుల సంఖ్యలో ఉన్నాయి. ప్రైవేటు యూనివర్సిటీని సైతం ఏర్పాటు చేసుకున్నారు.

# వివేక్ వెంకటస్వామిపై ఫెమా ఉల్లంఘన కేసు

**విశాఖ ఇండస్ట్రీస్, ఎంఎస్ సెక్యూరిటీ మధ్య రూ. 100 కోట్ల లావాదేవీలు:ఇడి ప్రకటన**

**హైదరాబాద్, నవంబర్ 22, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చెన్నూరు నియో జికవర్గం నుంచి ఆ పార్టీ అభ్యర్థిగా పోటీచేస్తున్న వివేక్ వెంకట స్వామిపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) ఫెమా ఉల్లం ఘన కింద కేసు నమోదు చేసింది. వివేక్ వెం కటస్వామి ఇల్లు, కార్యాయాలపై మంగళవారం నిర్వహించిన సోదాలపై ఈడీ అధికారులు బుధవారం ప్రకటన విడుదలచేసి అనేక వివరా లను వెల్లడించారు. వివేక్ వెంకటస్వామికి చెందిన విశాఖ ఇండస్ట్రీస్ కంపెనీ నుంచి విజిలెన్స్ సెక్యూరిటీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు ఈ నెల 13వ తేదీన ఎనిమిది కోట్ల రూపాయలు బ్యాంకు ద్వారా వెళ్లినట్లు ఈడీ తెలిపింది వాస్తవా నికి ఎ నిమిది కోట్ల రూపాయలు విశాఖ ఇండస్ట్రీస్‌కు చెందిన వేనని, విజిలెన్స్ సెక్యూరిటీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థది కాదని ఈడీ పేర్కొంది. విశాఖ ఇండస్ట్రీస్, విజిలె న్స్ సెక్యూ రిటీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు బాకీ వున్నందు వల్లే ఎనిమిది కోట్ల రూపాయలు పంపినట్లు విశాఖ ఇండస్ట్రీస్ చెప్పడం అబద్ధమని ఈడీ తెలిపింది. వాస్తవా నికి విజిలెన్స్ సెక్యూరిటీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆదాయం 20 లక్షల రూపాయలేనని, ఆస్తులు, అప్పులు కలిపి 64 కోట్ల రూపాయలతో బ్యాలెన్స్ షీట్ తయారు చేశారని, ఇదే సమయంలో కంపెనీ లావాదేవీలు మాత్రం 200 కోట్ల రూపాయలకు పైగా వుందని తేలిందని ఈడీ తెలిపింది.ఈ కంపెనీని వివేక్ వెం కటస్వామి నియంత్రిస్తున్నారని, ఈ క్రమం లోనే విజిలెన్స్ సెక్యూరిటీసర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌కం పెనీ ఫెమా నిబంధనలు ఉల్లంఘించిందని ఈడీ తెలిపింది. వాస్తవానికి విజిలెన్స్ సెక్యూరిటీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు యశ్వంత్ రియల్టర్స్ మాతృ సంస్థగా తేలిందని, ఈసంస్థ రియల్టర్స్‌లో విదేశీయుల షేర్లు ఎక్కువగా వున్నా యని ఈడీ తెలిపింది. వివేక్ వెంకట స్వామి ఫెమా నిబంధనలు ఉల్లంఘించి విదేశం లో సంస్థను ఏర్పాటుచేశారని, తమ దాడుల్లో భారీగా ఎలక్ట్రానిక్ పరికరాలు, డాక్యుమెంట్లు లభించా యని వీటిని జప్తు చేశామని ఈడీ వెల్లడించింది.

## ఎన్నికల బరిలో విద్యా సంస్థల యజమానులు

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** తెలం గాణ రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం ఊపందుకుంది. రాష్ట్రంలో 119 శాసన సభ స్థానాలు ఉండగా.. వాటి కోసం సుమారు 2290మంది పోటీ పడుతున్నారు. సాధారణంగా ఎన్నికల్లో రాజకీయాల్లో ఉన్న వారు పోటీ చేస్తారు. కానీ ఈ మధ్య కాలంలో రాజకీయాల్లోకి వ్యాపారవేత్తలతోపాటు విద్యా సంస్థల యజమా నులు కూడా ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. తెలం గాణ రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో పలు విద్యా సంస్థల యజమానులు పోటీ చేస్తున్నారు. జనగాం అసెంబ్లీ నియోజకవర్గంలో పోటీలో ఉన్న ఇద్దరు వ్యక్తులు విద్యా సంస్థలకు చెందిన వ్యక్తులు కావడం విశేషం. ప్రధాన పార్టీలుగా ఉన్న అధికార బీఆర్ఎస్ పార్టీకి చెందిన అభ్యర్థితోపాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థి కూడా విద్యా సంస్థ యజమానే. అధికార పార్టీకి చెందిన వ్యక్తికి డిగ్రీ కాలేజీల నుంచి ఇంజనీరింగ్ కాలేజీలుఉన్నాయి. అలాగే ప్రైవేటు యూనివర్సి టీని ఏర్పాటు చేశారు. దాంతోపాటు ఈ మధ్యనే మెడికల్ యూనివర్సిటీకి కూడా అనుమతి వచ్చింది. అలాగే కల్వకుర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీలో ఉన్న వ్యక్తికి స్కూల్స్ నుంచి ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్ కాలేలున్నాయి.

# 48 ఏళ్ల నటప్రస్థానం..



విలక్షణ నటుడు, కలెక్షన్‌కింగ్, నటప్రపూర్ణ మోహన్‌బాబు సినిమా రంగంలోకి వచ్చి 48 ఏళ్లు అవుతోంది. నటుడిగా ఆయన ఈ 48 ఏళ్ల కెరీర్‌లో ఎన్నెన్నో రికార్డులు నెలకొల్పారు. ఎన్నో అవార్డులను అందుకున్నారు. తన నటనతో తెలుగు ప్రేక్షకులపై చెరగని ముద్ర వేశారు. ఆయన తన సినీ ప్రయాణంలో ఎన్నో ఒడిదుడుకులు, ఎత్తుపల్లాలను చూశారు. భక్తవత్సలం నాయుడు కాస్త తెలుగు ఇండస్ట్రీకి వచ్చిమోహన్‌బాబుగా మారారు. 70వ దశకంలో ఆయన నట ప్రస్థానం మొదలైంది.. ఆరంభంలో అందరి మాదిరిగానే అవమానాలు, కష్టాలు, సవాళ్లు ఎదురయ్యాయి.. ఆయన అకుంఠిత భావం, కష్టపడే మనస్థత్వం, అంకితభావంతో ఎదిగారు. ఆయన నాడు వేసిన పునాదులపై ముందు వారి ఘనత చెక్కు చెదరని భవనంలా నిలబడింది. తనదైన రీతిలో డైలాగులు చెప్పటం, విలక్షణంగా నటించటం, నవ్వించటం, ఏడిపించటం, విలనిజంలో కొత్తదనం చూపించటంతో అతికొద్దికాలంలోనే తెలుగులో స్టార్‌గా ఎదిగారు. శ్రీలక్ష్మీ ప్రసన్న పిక్చర్స్ బ్యానర్‌పై ఎన్నెన్నో బ్లాక్‌బస్టర్ హిట్ చిత్రాలను నిర్మించారు.. నిర్మాతగా అరుదైన రికార్డులను సొంతం చేసుకున్నారు. సినీ పరిశ్రమకు చేసిన సేవలకు గుర్తింపుగా గౌరవ డాక్టరేట్, 'పద్మశ్రీ' అవార్డులను అందుకున్నారు.

## నేడు మెగాస్టార్‌చే 'బబుల్‌గమ్' సెకండ్ సింగిల్



రోషన్ కనకాల తొలి చిత్రం 'బబుల్ గమ్' రవికాంత్ పేరేపు దర్శకత్వంలో విడుదల కానుంది.. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కుఅద్భుతమైన స్పందన వచ్చింది. శ్రీచరణ్ పాకాల ఈచిత్రం కోసం చార్ట్‌బస్టర్ ఆల్బమ్ కంపోజ్ చేశారు. ఫస్ట్‌సింగిల్ హబీబీకి మంచి స్పందన ఇపుడు సెండ్ సింగిల్ రిలీజ్ చేయబోతున్నారు. మెగాస్టార్ చిరంజీవి నవంబర్ 23న ఇజ్జత్ సింగ్‌ను లాంచ్ చేయనున్నారు. సాంగ్ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో రోషన్ కనకాల స్టన్నింగ్ లుక్‌లో ఆకట్టుకున్నారు. దర్శకుడు రవికాంత్ మనసునిహత్తుకునే జెన్జీ ప్రేమకథతో ప్రేక్షకులను కట్టిపడేసేలా ఈచిత్రాన్ని రూపొందించారు. మానస చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది.. సరికొత్త రొమాంటిక్ జర్నీతో ప్రేక్షకులను ఆకట్టుకోనుంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిసి మహేశ్వరి మూవీస్ నిర్మిస్తున్న ఈచిత్రం డిసెంబర్ 29న ప్రేక్షకుల ముందుకు రానుంది.

## సైంధవ్.. న్యూ ఏజ్ ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్: 'విక్టరీ' వెంకటేష్

విక్టరీ వెంకటేష్ 75వ చిత్రం సైంధవ్... 2024లో విడుదల అవుతున్న ఈచిత్రం పాన్‌ఇండియా స్థాయిలో రూపొందుతోంది.. శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్నారు. సంక్రాంతికి ఈచిత్రం విడుదలకానుంది.. టీజర్‌కు జాతీయస్థాయిలో మంచిస్పందన వచ్చింది.. తాజాగా ఫస్ట్‌సింగిల్ రాంగ్ యూసేజ్‌ను సిఎంఆర్ కాలేజీల్లో నిర్వహించిన ఈవెంట్స్‌లోలాంచ్ చేశారు.. సాంగ్ లాంచ్ ఈవెంట్స్‌లో భారీగా ప్రజలు, ప్రేక్షకులు హాజరయ్యారు. అనంతరం వెంకటేష్ మాట్లాడారు.. 35 ఏళ్లుగా సినీ ప్రయాణం కొనసాగుతోందన్నారు. నా మొదటి చిత్రం వచ్చినపుడు ఇక్కడ ఉన్న



విద్యార్థులు, పేరెంట్స్ చూసుంటారని అన్నారు. వాళ్లకు నా సినిమా నచ్చాయన్నారు. ఇపుడు మీ జనరేషన్ వచ్చింది.. మీ అందరికీ నా చిత్రాలు నచ్చటం చాలా ఆనందంగా ఉందన్నారు. దర్శకుడు శైలేష్ కొలను అద్భుతంగా తెరకెక్కించారని, తనతో వర్క్‌చేయటం చాలా ఎంజాయ్ చేశానని అన్నారు. ఈసినిమా ఒక ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ అని అన్నారు. జనవరి 13న సినిమా విడుదల అవుతుందన్నారు. తప్పకుండా ఆదరిస్తారనే నమ్మకం ఉందన్నారు. దర్శకుడు మాట్లాడుతూ, ఒక లెజండరీ యాక్టర్ 75వ చిత్రం ఎలా ఉండాలో అలా తీయటం జరిగిందన్నారు. నిర్మాత వెంకట్ బోయనపల్లి మాట్లాడుతూ, సైంధవ్ వెంకీ 75.. జనవరి 13న విడుదల కానుందని తెలిపారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు సంతోష్ నారాయణన్, డిఒపి మణికందన్ మాట్లాడారు. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై నిర్మిస్తున్నారు. శ్రద్ధా శ్రీనాథ్, రుహానిశర్మ, ఆండ్రియా జెరిమియా, బేబి సారా నటిస్తున్నారు.

## పొలిటికల్ సెటైర్‌కాదు.. సిస్టమ్‌లో జరిగేది చూపించాం: శ్రీకాంత్

రాహుల్ విజయ్, శివానిరాజశేఖర్ లీడ్ రోల్స్‌లో తేజ మార్ని తెరకెక్కించిన చిత్రం కోటబొమ్మాళి పిఎస్. శ్రీకాంత్, వరలక్ష్మిశరత్‌కుమార్ కీలకపాత్రల్లో నటించారు.. గీతా ఆర్ట్స్2 బ్యానర్‌పై బన్నీవాస్, విద్యాకొప్పినీడి నిర్మించారు. నవంబర్ 24న ఈచిత్రం విడుదలకానుంది.. ఈనేపథ్యంలో శ్రీకాంత్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.. ఇదొక డిఫరెంట్ మూవీ. ఎక్కడైనా పోలీసులు క్రిమినల్స్‌ను చేజ్‌చేసి పట్టుకుంటారు. కానీ ఇందులో పోలీసు చేజెస్ పోలీస్ కథ.. పొలిటీషియన్స్ ,పోలీసులను ఎలా వాడుకుంటారు? దానివల్ల పోలీసులకు ఎదురైన ఇబ్బందులు ఏంటి?, అనేది మెయిన్ కాన్సెప్ట్. ఓటు బ్యాంకింగ్ కోసం కులాలను మతాలను,రాజకీయ నాయకులు ఏ విధంగా వాడుకుంటారు అనేది ఇందులో స్పష్టంగా చూపించారు. సిస్టమ్‌ల జరిగేది మాత్రమే చూపించారు.. కానీ పొలిటికల్‌గా ఎలాంటి సెటైర్ ఉండదు.. దర్శకుడు తేజ ఈ సబ్జెకును బాగాడీల్ చేశారు. తను కథ చెబుతున్నపుడే థ్రిల్ అయ్యాను. శ్రీకాకుళం బ్యాక్‌డ్రాప్‌లో ఉంటుంది.. స్టోరీ స్క్రీన్‌ప్లే చాలా ఎగ్జయిటింగ్‌గా ఉంటుంది.. సినిమా ఎక్కడా బోర్ కొట్టనివ్వదు.. హెడ్ కానిస్టేబుల్ పాత్రలో నేను నటించాను.. దీనికోసం శ్రీకాకుళం స్లాంగ్ కూడ నేర్చుకున్నాను.. నేను రాహుల్ విజయ్, శివాని మా ముగ్గురి పాత్రల మధ్య కథ తిరుగుతూఉంటుంది.. వరలక్ష్మిశరత్‌కుమార్ మాపై అధికారిగాఉండే పాత్ర చేశారు. మమల్ని పట్టుకోవాలని చూస్తారామె.. ఇందులోచక్కటి ఫ్యామిలీ డ్రామా కూడ ఉంటుంది.. మిడిల్ క్లాస్ కానిస్టేబుల్ ఇంట్లో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయో అనేది ఉంటుంది. పెర్ఫామెన్స్‌కు చాలా స్కోప్ ఉన్న పాత్రచేశాను. ఇందులో చూసిన లొకేషన్స్ ఎక్కడా చూడలేదు.. బాగా డెప్త్‌గా వెళ్లి మరీ షూట్ చేశాం. లింగిడి లింగిడి సాంగ్ రిలీజ్ అయిన తర్వాత సినిమాపై బజ్ బాగా పెరిగింది. సక్సెస్ అవుతుందనే కాన్ఫిడెన్స్ మా అందరిలో ఉంది. ప్రస్తుతం రామ్‌చరణ్‌తో గేమ్ చేంజర్, ఎన్టీఆర్‌తో దేవర చిత్రాలతోపాటు మోహన్‌లాల్, మా అబ్బాయి రోషన్ నటిస్తున్న చిత్రంలో కీలకపాత్ర పోషిస్తున్నా.






## కష్టమంతా మర్చిపోయా: హన్సిక

బబ్లీ బ్యూటీ హన్సిక ప్రధాన పాత్రలో నటించిన చిత్రం మైనేమ్ ఈజ్ శృతి... శ్రీనివాస్‌ఓంకార్ దర్శకత్వం వహించారు. వైష్ణవి ఆర్ట్స్ పతాకంపై బురుగు రమ్య ప్రభాకర్ నిర్మించారు. స్కిన్ మాఫియా నేపథ్యంలో తెరకెక్కిన ఈచిత్రం ఈనెల 17న విడుదలై ఘన విజయంఅందుకుంది.. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో సక్సెస్‌మీట్ నిర్వహించారు.. హన్సిక మాట్లాడుతూ, ఈసినిమాను ఇంత పెద్ద సక్సెస్ చేసిన ప్రేక్షకులకుధన్యవాదాలు అన్నారు. నిర్మాత, దర్శకుడు ఎంతో కష్టపడ్డారో




తెలుసని, ఇది జెన్యూన్ ఫీమేల్ సెంట్రిక్ ఫిల్మ్ అన్నారు.. వస్తున్న టాప్ రేటింగ్స్ ..పడిన కష్టమంతా మర్చిపోయేలా చేసిందన్నారు.. ఇలాంటి మంచి చిత్రాన్నితీసిన దర్శకుడితో వర్క్‌చేయటం హ్యాపీగా ఉందన్నారు. మేకర్స్ మా అందరితో మరిన్ని బ్లాక్‌బస్టర్ చిత్రాలు చేయాలని కోరుకుంటున్నానని చెప్పారు. కార్యక్రమంలో నిర్మాత మాట్లాడుతూ, ఇప్పటి వరకు ఇలాంటి నేపథ్యంలో సినిమా రాలేదన్నారు. దర్శకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈసినిమాకు మంచి రివ్యూలు, రేటింగ్‌లు రావటం ఆనందంగా ఉందన్నారు.

## ఇలాంటి క్లైమాక్స్ చూసుండరు: హీరో తేజ్

తేజ్ బొమ్మదేవర నటించిన తాజాచిత్రం మాధవే మధుసూదన.. రిషికి లోక్రే హీరోయిన్‌గా నటించింది. ఈచిత్రం ఈనెల 24న విడుదల కానుంది.. ఈసందర్భంగా హీరో తేజ్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.. బిబిఏ కంప్లీట్ చేశాను. విదేశాలకు వెళ్లి ఎంబిఏ చేద్దామని అనుకున్నా... కానీ కరోనా వల్ల కుదలేదు.. ఆ టైంలో నాన్నగారు ఈ కథను రెడీచేసుకున్నారు. ఆయనతోపాటు నేను కూడ ట్రావెల్ చేశాను. ఎంతో మంది వద్దకు వెళ్లి కథ చెప్పాం.. కానీ సెట్ అవ్వలేదు చివరకు నాన్న నన్నే అడిగారు. నటనలో శిక్షణ తీసుకుని ఇందులో హీరోగా నటించా. కెమెరామెన్‌కూడ మాకు బంధువే..ఆయన ఎన్నో సలహాలు ఇచ్చారు. ఆయన ఇచ్చిన సలహాలు సూచనలు ఎంతో ఉపయోగపడ్డాయి.. ప్రీ క్లైమాక్స్ షూట్ కోసం చాలా ప్రిపేర్ అయ్యాను.. ఆ సీన్ చేసిన తర్వాత నాకు చాలాకాన్ఫిడెన్స్ పెరిగింది. మహేష్‌బాబు గారంటే చాలా ఇష్టం. ఆయన ఇంటెన్స్ యాక్టింగ్ అంటేనాకు విపరీతంగా ఇష్టం.. నాగార్జున గారంటే మాకు గౌరవం..వారి వల్లే మేం ఈస్థాయిలో ఉన్నాం. ఇది చాలా మంచి కథ.. తెలుగులోఇది కొత్త జానర్‌లా అన్పిస్తుంది. క్లైమాక్స్ అందరినీ టచ్ చేస్తుంది.. ఇంతవరకు ఇలాంటి క్లైమాక్స్ చూసి ఉండరు. లవ్, థ్రిల్, కామెడీ ఇలా అన్ని అంశాలను జోడించి తెరకెక్కిన చిత్రమిది. హీరోయిన్ చక్కగా నటించింది. ఆమె ముంబై నుంచి వచ్చారు. హీరోలు ఒకపుడు స్పీచ్‌లు ఇస్తే ఏదో అనుకునేవాడ్ని.. కానీ హీరోలు పడే కష్టం ఎలా ఉంటుందోఇపుడు అర్థమైంది.. ఎంతో కష్టపడితేగానీ హీరోలుగా నిలబడలేరని తెలిసింది. ముమ్ముందు ఎలాంటి పాత్రలు వచ్చినా చేస్తాను. హీరోఆ అయినా, క్యారెక్టర్లు వచ్చినా చేస్తాను.



## 'కాలింగ్ సహస్ర' ట్రైలర్ లాంచ్

సుడిగాలి సుధీర్ హీరోగా నటించిన తాజా చిత్రం కాలింగ్ సహస్ర.. షాడో మీడియా ప్రొడక్షన్స్, రాధా ఆర్ట్స్ పతాకాలపై అరుణ్ విక్కిరాలా దర్శకత్వం వహించారు.. విజేష్ తయాల్, చిరంజీవి పమిడి, వెంకటేశ్వర్లు కాటూరినిర్మిస్తున్నారు. సుధీర్ సరసన డాలీషా హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రాన్ని డిసెంబర్ 1న గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు. ఈసందర్భంగా ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. అనంతరం చిత్ర యూనిట్‌మీడియాతో మాట్లాడింది.. సుధీర్ మాట్లాడుతూ, నేను ఈ కథను చాలాఏళ్ల క్రితం విన్నానని, సాఫ్ట్‌వేర్ సుధీర్ కంటే ముందే ఈ కథను విన్నానని తెలిపారు. సస్పెన్స్ థ్రిల్లర్‌గా రాబోతోందని తెలిపారు.. ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటుందని అనుకుంటున్నానని తెలిపారు.దర్శకుడు అరుణ్ విక్కిరాలా, నిర్మాత విజేష్ తయాల్, నిర్మాత బెక్కం వేణుగోపాల్, హీరోయిన్ డాలీషా, మోహిత్, మార్క్ కే రాబిన్, శశికిరణ్, నిరంజన్ మాట్లాడారు.



## ఫిల్మ్ అకాడమీ సర్టిఫికెట్ల ప్రదానం

సత్యాస్ ఫిల్మ్ అకాడమీ ప్రతిభావంతులైన విద్యార్థుల యాక్టింగ్ కోర్సు కంప్లీషన్ సర్టిఫికెషన్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమాన్ని నిర్వహించింది.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బేబి చిత్ర దర్శకుడు సాయిరాజేష్ నీలం పాల్గొన్నారు. ఓసీ మూవీ డైరెక్టర్ విష్ణు బొంపల్లి, నటు డు హరీష్ బోంపల్లి సహా సినీరంగానికి చెందిన సినీ డ్యాన్స్ డైరెక్టర్లు ప్రముఖులు పాల్గొన్నారు. విశిష్ట అతిథిగా నటుడు కోటి హాజరయ్యారు.. సౌమ్య, శైలజ తదితరుల హాజరయ్యారు. సత్యాస్ ఫిల్మ్ అకాడమీ సిఇఒ సత్య మాస్టర్, టీం తదితరులు పాల్గొన్నారు.




## నాగచైతన్య 'తండేల్' ఫస్ట్‌లుక్

యువ సామ్రాట్ నాగచైతన్య, దర్శకుడు చందూమొండేటిల క్రేజీ ప్రాజెక్టు ఎన్‌సి 23 గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ సమర్పణలోబన్నీ వాస్ నిర్మాణంలో డిసెంబర్‌లో ప్రారంభం కానుంది.. నాగచైతన్య మునుపెన్నడూ చూడని అవతార్‌లో కన్పించనున్నారు. నాగచైతన్య పుట్టినరోజు సందర్భంగా ఒకముందు మేకర్స్ పెద్ద ట్రీట్ ఇచ్చారు. తండేల్ అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను అనౌన్స్‌చేసి ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. తండేల్ అంటే శక్తివంతమైన, ఆకర్షణీయమైన , ఏకాగ్రత అని అర్థం.. ఒక వ్యక్తికి నిజమైన ప్యాషన్ ఉంటే దాని కోసం



ఏదైనా చేయగల సంకల్పం ఉండటం. నాగచైతన్య ఈచిత్రం కోసం మత్స్యకారునిగా నటించటానికి బీస్ట్ మోడ్‌కి మారారు. కండలు తిరిగిన దేహం కోసం కొన్ని నెలలుగా హార్డ్‌వర్క్‌చేశారు. యదార్థ సంఘటనల ఆధారంగా రూపొందనున్న ఈచిత్రం షూటింగ్ ఎక్కువ భాగం ఒరిజినల్ లొకేషన్స్ లోనే జరగనుంది. సాయిపల్లవి హీరోయిన్‌గా నటిస్తోంది. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. డిసెంబర్‌లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.

## అజయ్ భూపతికి పెద్దఫ్యాన్‌ని విశ్వక్‌సేన్

న్యూ ఏజ్ ఫిలిం మేకర్ అజయ్ భూపతి దర్శకత్వంలో పాయల్ రాజ్‌పుత్ నటించినచిత్రం మంగళవారం.. నవంబర్ 17న విడుదలచేశారు. అజయ్ భూపతికి చెందిన ఎ క్రియేటివ్ వర్క్స్, నిర్మాణ భాగస్వామయ్యంతో ముద్ర మీడియా వర్క్స్ పతాకంపై స్వాతిరెడ్డి గునుపాటి, ఎం.సురేష్ వర్మ నిర్మించారు. ఈ సినిమా సూపర్‌హిట్ టాక్ సొంతం చేసుకుంది.. ఈసందర్భంగా సక్సెస్‌సెలబ్రేషన్స్‌కు ప్రముఖ నటుడు విశ్వక్‌సేన్ ముఖ్యఅతిథిగా మాట్లాడారు.. రెండున్నర గంటలు నిజాయితీగా చెప్పే దర్శకుడు అజయ్‌భూపతి అని అన్నారు. ఆయన దర్శకత్వానికి నేను ప్యాన్ అని




అన్నారు.. త్వరలో సినిమా చేద్దాం అన్నారు. పాయల్ బాగాచేశారన్నారు. ఫిమేల్ ఓరియెంటెడ్ సినిమాలు ఇంత క్వాలిటీగా తీయాలంటే నిర్మాతలు దొరకటం తక్కువ అని అన్నారు. చిత్ర నిర్మాతలు హ్యాట్సాఫ్ అని అన్నారు. టీం అందరికీ కంగ్రాట్స్ అని అన్నారు. అజయ్ భూపతి మాట్లాడుతూ, మహిళలు చూడాల్సిన సినిమా అని అందరూ అంటున్నారని, ఇది నిజంగా హ్యాపీగా ఉందన్నారు. నాకు హెల్ప్‌చేసిన అందరికీ ధన్యవాదాలు అనిపేర్కొనాననరు.మా నిర్మాతలు లేకపోతే నేనుఇంత క్వాలిటీ సినిమా చేసేవాడిని కాదన్నారు. కార్యక్రమంలోబివిఎస్ రవి, సిరాశ్రీ, తరుణ్ భాస్కర్, సురేష్ వర్మ, హీరోయిన్ పాయల్ రాజ్‌పుత్, ప్రియదర్శి, నటులు రవీంద్ర విజయ్, అజయ్ ఘోష్, శ్రీతేజ్, శ్రవణ్‌రెడ్డి, కారీనతక్, లక్ష్మణ్, గేయరచయిత గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రం

**తేజ్ బొమ్మదేవర, రిషికి లోక్రే జంటగా నటించిన చిత్రం మాధవే మధుసూదన.. ఈచిత్రాన్ని సాయి రత్న క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మిస్తూ దర్శకత్వం హించారు బొమ్మదేవర రామచంద్రరావు.. ఈమూవీని బొమ్మదేవర శ్రీదేవి సమర్పిస్తున్నారు. ఈనెల 24న మాధవే మధుసూదన సినిమా థియేటర్లలో విడుదల కానుంది.. ఈసందర్భంగా దర్శక, నిర్మాత బొమ్మదేవర రామచంద్రరావు మీడియాతో మాట్లాడారు..**

**మేకప్‌మెన్‌గా పనిచేసిన మీరు దర్శకుడిగా,నిర్మాతగా ఎలా మారారు?**

మన్మథుడు సినిమా టైంలోనాగార్జున గారికి నేను దర్శకుడిని కావాలని అనుకుంటున్నట్టు ఆయనకు చెప్పా.. నీ మెంటాలిటీకి దర్శకుడుఅంటే కష్టం కానీ, నిర్మాతగా ట్రై చెయ్ అని సలహా ఇచ్చారాయన.. సూపర్ సినిమా టైంలో అనుష్కగారికి మేకప్ వేస్తూ. మీరు పెద్ద హీరోయిన్ అవుతారు.. అపుడు నాకు డేట్స్ ఇవ్వాలని అన్నాను.



అలా చాలామందిని అడిగాను.. కానీ అనుష్క మాటను నిలబెట్టుకున్నారు.

**మాధవే మధుసూదన సినిమాకు హీరోగా ఫస్ట్‌చాయిస్ ఎవర్ని అనుకున్నారు?**

చాలా మంది హీరోలను అడిగాను..కానీ మేకప్‌మెన్ నుంచి దర్శకుడు, నిర్మాతగా మారుతున్నాను అంటే చాలా మంది నమ్మరు.. వేరే వాళ్లతో రిస్క్ ఎందుకుని మా అబ్బాయిని అడిగితే హీరోగా చేస్తానని అన్నాడు. ఓ ఏడాది ట్రైనింగ్ ఇప్పించి హీరోగా పెట్టుకున్నాను.. ఎక్కడా కొత్తకుర్రాడు నటించినట్టుగా అన్పించదు.. మా అబ్బాయిని హీరోగా పెడదామని అయితే సినిమాను స్టార్ట్‌చేయలేదు.

**మీకు ఎదురైన సవాళ్లు ఏంటి?**

స్క్రీన్ మీద ఏం చూపించాలనేది దర్శకుడికి తెలుస్తుంది.. అదే టైంలో బడ్జెట్ గురించి నిర్మాత టెన్షన్ పడుతుంటాడు. కానీ ఇకనకడ ఆ రెండూ నేనే. ముందే ఓ బడ్జెటన అనుకున్నాను.. అంత లోనే తీశాను.. ఏడాదిన్నర స్క్రిప్టు మీద కూర్చున్నాను.. కావాల్సిందే రాసుకున్నా. కావాల్సిందే తీశాను.

**ఈ కథ మూలం ఎక్కడ పుట్టింది?**

ఆజాద్ సినిమా టైంలో నాగార్జునగారి కోసం నేను కాచిగూడ రైల్వేస్టేషన్‌లో వెయిట్ చేస్తున్నాను.. ఆయన వచ్చారని ఎవరోఅన్నారు. పరిగెత్తుకుంటూ వెళ్లి చూశాను. కానీ ఆయన రాలేదు. అలా ఓ మనిషి కోసం వెయిట్ చేస్తూ.. ఉంటే.. వాళ్లు రాకపోతే ఆ బాధ ఎలా ఉంటుందనే ఆలోచనలోంచే ఈ కథ పుట్టింది.. వెయిట్ చేసి వెయిట్ చేసి రాకపోవటం.. 24ఏళ్ల తర్వాత ఆ మనిషి వస్తే పరిస్థితి ఏంటి? అన్నది ఈసినిమాలో చూపించాం.

**ఫ్యామిలీ ఆడియెన్స్ చూసేలా ఉంటుందా?**

కుటుంబం అంతా కలిసి చేసేలాఈచిత్రం ఉంటుంది.. అలాంటి సినిమానే తీశాను.

**మీ ఈసినిమాకు నాగార్జున, అక్కినేని ఫ్యామిలీ, ఇండస్ట్రీ నుంచి ఎలాంటి సపోర్ట్ ఉంది?**

నాగార్జునగారు ముందు నుంచీ నాకు సపోర్ట్ చేస్తూనే ఉన్నారు. నాగచైతన్య, అఖిల్, మంచు విష్ణు, బ్రహ్మానందం చాలా ఎంతో మంది సహాయం చేయటం వల్లే సినిమా ఇక్కడి దాకా వచ్చింది.

# బీడుభూమిలో ఔషధమొక్కల సాగు..



తనకెదురయినచేదు అనుభవం మరొకరికి ఎదురవ్వకూడదనుకుంది రీవాసూద్. భర్త క్యాన్సర్‌తో బాధ పడటం చూశాక. స్వచ్ఛమైన ఆహారం కోసం వ్యవసాయ బాట పట్టా రామె. బీడు భూమిలో ఔషధ మొక్కల సాగు చేసి.. ఫార్మాస్యుటి కల్స్ సంస్థలకు ఆ ఉత్పత్తులందిస్తున్నారు. ఆరు పదులు నిండితే ఇక విశ్రాంతి తీసుకోవచ్చును కుంటారంతా. ఢిల్లీకి చెందిన 65 ఏళ్ల రీవాసూద్ మాత్రం ఇందుకు భిన్నం. భర్త డాక్టర్ రాజీవ్ సూద్ 2012 క్యాన్సర్‌కు గురైనప్పుడు రసాయనపూరిత ఆహారం కూడా ఇందుకు ఒక కారణమని వైద్యులు చెప్పారు. అప్పటి నుంచి భర్తకు సేంద్రియ పద్ధతిలో సాగుచేసిన ఆహారాన్ని వడ్డించేవారీమె. ఆయన ఆరోగ్యం కుదుటపడిన తర్వాత సేంద్రియ వ్యవసాయం చేయాలని సొంతూరు హిమాచల్‌ప్రదేశ్‌కు చేరుకున్నారు.

**అంతర పంటగా ఔషధాలు....** చాలా ప్రయత్నాల తర్వాత 30 ఎకరాల బీడు భూమి దొరికింది రీవాసూద్‌కి. అందులో ఏం పండిస్తావ్? అంటూ ఎగతాళి చేశారంతా. మాది రైతు కుటుంబమనే ధైర్యమే నన్ను ముందుకు నడిపించింది. ఆవుపేడ, మూత్రం వంటి సహజ ఎరువులు చల్లి నేలను సారవంతం చేశా. సర్పగంధ, శతావరి, వస, వైజయంతి మొక్కలనెలా పెంచాలో తెలుసుకున్నా. చుట్టుపక్కల కాక్టస్ పెరగడం చూసి, అక్కడ డ్రాగన్ ఫ్రూట్స్‌ని ప్రధాన పంటగా వేశా. అందులో అంతరపంటగా ఔషధమొక్కల పెంపకం మొదలుపెట్టా'నంటారు రీవా. చుట్టుపక్కల గ్రామాల్లో ఒటిపోయిన ఆవులను కొనుగోలు చేసి వాటి పేడ, మూత్రంతో ఎరువు చేసేవారు. వ్యవసాయ విశ్వవిద్యాలయాలకెళ్లి సర్పగంధ, మునగ, అశ్వగంధ, స్టీవియా, తులసి విత్తనాలను సేకరించి 2018లో మొదటి పంట వేస్తే.. అశ్వగంధ ఆరు నెలలకేచేతికొచ్చింది. సర్పగంధ, శతావరి వేర్లు ముదరడానికి రెండున్నరేళ్లు పట్టింది. ఈ ఔషధమొక్కల ఆకులు, వేర్ల పొడిని ఫార్మా సంస్థలకు అందించడం మొదలు పెట్టా'నంటారీమె.

**లాభాలతో....** సాధారణ పంట కన్నా రెట్టింపు లాభం ఈ ఔషధమొక్కలతో వస్తుందంటారు రీవా. 'సొంతంగా ఎరువులు, వర్మీ కంపోస్ట్ తయారీతోపాటు స్థానిక పాల వ్యాపారుల వద్ద మజ్జిగ కొనుగోలు చేసి దాన్ని పంటకు స్ప్రేగా వినియోగిస్తాం. పసుపు, వేప, కరివేపాకు పంట వేసి వాటినే పురుగుల మందుల తయారీకి వాడతాం. ఇతర రైతులకు లాభంపై అవగాహన కలిగించడానికి ఔషధమొక్కల నర్సరీ ప్రారంభించాం. నేషనల్ మెడిసినల్ ప్లాంట్స్ బోర్డు, నాబార్డు ద్వారా వచ్చే రైతులకు వీటిని విక్రయిస్తున్నాం. దేశవ్యాప్తంగా పలు ఫార్మాస్యుటికల్ సంస్థలకు ముడిసరకు నందిస్తున్నాం. గతేడాది మా వార్షికాదాయం రూ.50 లక్షలు అనే రీవా సేంద్రియ వ్యవసాయం చేసే ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. ❑



# జయహో మాతా !



ఇద్దరు మహనీయులను గూర్చి, ఆ ఇద్దరూ ఒకే దివ్య శక్తి వేర్వేరు రూపాలలో, ఆయా ప్రాంతాల్లోని జనులను ధర్మ మార్గాన సంచరించేటట్టు చేసిందని వెలువడిన గ్రంథాలు -అందులోను ఆంగ్లంలో ఉండవచ్చును, ఉండకపోవచ్చును. మచిలీపట్నం నివాసి శ్రీ ఓ.వి.జి. సుబ్రహ్మణ్యం గారు షిరిడీ సాయి బాబాను, జిల్లెళ్లమూడి అమ్మను గూర్చి, సాయి ది మదర్ అండ్ అనసూయ, ది అమ్మ అనే అద్వితీయ రచన చేశారు. ఆ ఇద్దరూ సర్వ దేవతామూర్తులుగా - ఎవరు ఏ రూపంలో భావిస్తే ఆ రూపంలో భక్తులకు సాక్షాత్కరించారు. ఇద్దరికి అన్నదానమంటే అమితప్రేమ తమను నమ్మిన ఆర్తుల బాధను తామే అనుభవించి, ఆర్తులను బాధావిముక్తులను చేసిన సంఘనలు ఆ ఇరువురి జీవితాల్లో పుష్కలంగా ఉన్నాయి. ఇద్దరూ పంచ భూతాలపైన వారికి గల అప్రతిహతమైన అధికారాన్ని సందర్భోచితంగా చూపారు. ఇద్దరూ దర్శన మాత్రం చేతనే ఇహ పర సుఖాలను, రెండు చేతులా ఆశ్రితులకు పంచారు. తేడాలు లేకపోలేదు - అందులో ఒక తేడా - జిల్లెళ్లమూడి అమ్మ వివాహితురాలు. పెళ్ళిలో పెద్దపులి లేదని రుజువు చేసి, లోకానికి అభయం ప్రసాదించటానికి వివాహం చేసుకొని భర్తతో, సంతానంలో కలిగే కష్ట,సుఖాల కెరటాలపై ఊయలలూగుతూ, లోకాన్నంతా కన్న బిడ్డగా ప్రేమించి పరమ ఉన్నతిని పొందారు. ఇక సాయిబాబా బ్రహ్మచారిగా ఉండి, విశ్వాన్నే స్వకుటుంబంగా ఎంచుకుని, సర్వజనుల యోగక్షేమాలకు తన యావజ్జీవితాన్ని నిర్విశేషంగా సమర్పించారు. ఒకసారి సాయిబాబా తనకోసం చేయించుకొనిన రొట్టెలను కుక్కకు పెట్టారు. జిల్లెళ్ళమూడు అమ్మ తనకు ఇచ్చిన ఆరు పూరీలను సంతోషంగా గంతులు వేసుకుంటూ వెళ్ళి వాటిని ఆకలితో అంటరాని వారికి పెట్టింది. వాళ్లు తింటే తాను తిన్నట్టే! అమ్మ మార్చి 28, 1923న జన్మించింది. జయహోమాత శ్రీ అనసూయ రాజరాజేశ్వరి శ్రీ పరాత్పరి.

- యం.పి.సాయినాథ్

ఆధ్యాత్మికం

## చెలి చిట్కా



విటమిన్ పుష్కలంగా లభించే నిమ్మజాతి పండ్లు, కాయ గూరలు ఎక్కువగా తీసుకుంటే మనకు ఎదురయ్యే ఆరోగ్య సమస్యలకు చెక్ పెట్టొచ్చు. ❑

# ప్రేమించిన వ్యక్తితో పెళ్లి చేయండి !

## వ్యధ



ప్రశ్న : ఉన్నత లక్ష్యాలు ఉన్న కొందరు అమ్మాయిలు ప్రేమ విషయంలో దిగజారి పోతు న్నారు. బాగా చదువుకుని మంచి ఉద్యోగంలో స్థిరపడటం మానేసి పోకిరి గాళ్లను ప్రేమించ డం చూస్తే ఆశ్చర్యం వేస్తోంది. లంగా, ఓనీల కోసం నాలుగు షాపుల్లో గంటల తరబడి వెదికెవారు దారిన పోయే వాడిని చటుక్కున ప్రేమించేస్తు న్నారు.కనిపెంచిన తల్లితండ్రుల కంటే ప్రేమించిన వాడే ముఖ్యం అంటున్నారు. ప్రేమించిన వాడు తాగుబోతు, తిరుగుబోతు, కూనీకోరు అయినా వెనక వేసుకొస్తున్నారు. ఈ దోరణికి కారణం ఏమిటో అర్థం కావడం లేదు.గతంలో ప్రేమ గుడ్డిది అనేవారు. ఇప్పుడు కొందరిని చూస్తే ప్రేమ ఒక పిచ్చి అనాల్సి వస్తోంది. నా స్నేహితురాలి కూతురు ఎంబిఎ చదివింది. వయస్సు 22 సంవత్సరాలు ఒక మంచి కంపెనీలో హెచ్‌ఆర్ విభాగంలో ఉద్యోగ అవకాశం వచ్చింది. అమ్మాయి చాలా చలాకీగా ఉంటుంది. ఇంగ్లీషులో చక్కగా మాట్లాడుతుంది. చూడటానికి ఆకర్షనీయంగా ఉంటుంది. చదువు మార్కులు, నైపుణ్యాలతో పాటు అన్ని అంశాలు చూసి ఉద్యోగానికి ఎంపిక చేశారు. అయితే ఉద్యోగంలో చేరడానికి మూడు రోజుల ముందే ఒక అబ్బాయితో కలిసి ఇల్లు విడిచివెళ్లి పోయింది. ఆమె తల్లితండ్రులు రెండు రోజులు తెలిసిన చోటంతా వెదికి ఆఖరికి పోలీసుస్టేషన్‌లో కేసుపెట్టారు. అయినా ప్రయోజనం లేక పోయింది. మూడు నెలల తరువాత ఆమె స్నేహితురాలి ద్వారా జాడ తెలిసింది. ఆమె, మరొక అబ్బాయి కలిసి బెంగుళూరులోని స్నేహితుని గదిలో ఉన్నారు. అక్కడే ఉద్యోగ ప్రయత్నాలు చేసుకుంటున్నారు. అబ్బాయి తనతో తీసుకెళ్లిన 25 వేల రూపాయలు ఖర్చుకాగానే అమ్మాయి మెడలో ఉన్న బంగారు గొలుసు లక్ష రూపాయలకు అమ్మేశారు. అబ్బాయి డిగ్రీ వరకు చదువుకున్నాడు. తాగుడు, తిరుగుడు అలవాటు ఉంది. ఒక హత్యకేసులో నిందితునిగా ఉన్నాడు. అతని తల్లిదండ్రులు మార్కెట్‌లో కూరగాయల కొట్టు నడుపుతున్నారు. అన్ని విషయాలు తెలుసుకున్న అమ్మాయి తల్లితండ్రులు పోలీసుల సహాయంతో ఇద్దరిని తీసుకొచ్చారు. పోలీస్ స్టేషన్‌లో కౌన్సెలింగ్ చేసి ఎవరి ఇంటికి వారిని పంపేశారు. హత్యకేసులో బెయిలు మీద ఉన్న అబ్బాయిని కొంత భయపెట్టి మందలించి ఇంటికి పంపేశారు. అయితే అమ్మాయి అతను లేకుండా తాను బతకలేను అంటున్నది. ఎప్పటికైనా అతన్నే పెళ్ళి చేసుకుంటాను అంటూ మొండిగా వాదిస్తోంది. అతని వ్యక్తిగత విషయాలు అన్నీ తనకు తెలుసని అయినా అతనే కావాలని పట్టుపడుతున్నది అబ్బాయి మాత్రం ఆమె తన వెంటబడినందున ఆదరించానని చెప్పాడు. ఇప్పటికే ఇలాంటి అమ్మాయిలు నలుగురితో గడిపానని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పాడు. అమ్మాయి వస్తే కాదనను, రాకపోతే బతిమలాడను అంటున్నాడు. అమ్మాయికి అబ్బాయి నిర్లక్ష్య దొరణి గూర్చి చెప్పినా వినడం లేదు. మరొక మంచి సం బంధం చూసి పెళ్లిచేద్దామన్నా సహకరించడం లేదు. అమ్మాయి తల్లికూతురి మీద ఉన్న ప్రేమతో కోర్కెలు తీర్చు కోడానికి ఎవరితో అయినా తిరుగు, పెళ్లి మాత్రం ఉద్యోగం సంపాదన ఉన్నవాడిని చూసి చేస్తామని అనునయిస్తోంది. అయినా ఆమె వినడం లేదు. ఆమె తల్లి ప్రభావం కూడా ఆమెపై కొంత ఉందేమో అనిపిస్తోంది. ఆమె కూడ తాగు బోతైన భర్తతో సఖ్యత లేక తాను ఉద్యోగం చేస్తున్న ఆఫీసులోని ఒకరితో వివాహేతర సంబంధం పెట్టుకుని ఉంది. ఈ దశలో అమ్మాయిని ప్రేమిచిన అతనికే ఇచ్చి పెళ్లి చేయడం మంచిదా లేక ఆమె మనసు మార్చి మరొకరితో పెళ్లి చేయడం మంచిదా? ఆమెను మార్చడానికి వీలౌతుందా తెలుప గలరు.

- ఒక సోదరి, మదనపల్లి



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

జవాబు : అమ్మా, మీరు అన్నట్టు కొందరు అమ్మాయిలు ప్రేమ పేరుతో జీవితాలను నరకప్రాయం చేసుకుంటున్న సంఘటనలు ఉన్నాయి. ఇలాంటి వారు సమాజంలో ఒక శాతం కంటే తక్కువే ఉంటారు. ఇప్పటి అమ్మాయిల్లో అధిక శాతం ఏరి, కోరి, ఎంపిక చేసుకుని పెళ్లి చేసుకుంటున్నారు. పెళ్లి ఆలస్యం అయినా తగిన అబ్బాయి కోసం అన్వేషిస్తున్నారు. అయితే కొద్దిమంది అమ్మాయిలు మాత్రం వ్యామోహానికి గురై దారి తప్పుతున్నారు. దీనికి ప్రధానకారణం హార్మోన్లు అన్నది నా అభిప్రాయం. కొందరిలో శృంగారకోర్కెలు కలిగించే హార్మోన్లు ఎక్కువగా ఉత్పత్తి కావడం వల్ల వ్యామోహంతో తప్పులు చేస్తుంటారు. మంచి తెలివి తేటలు లక్ష్యాలు ఉన్నప్పటికి వ్యామోగం వల్ల వివేకం నశించి దారి తప్పుతుంటారు. అలాగే పెరిగిన వాతావరణం, పెంపకం, స్నేహితుల ప్రభావం, పరిసరాల ప్రభావం, వ్యక్తిత్వం, మానసిక ఆరోగ్యం లాంటి అంశాలు ప్రభావితం చేస్తుంటాయి. యవ్వనంలోకి అడుగు పెడుతున్న అమ్మాయి ప్రవర్తనను పరిశీలిస్తే ముందే పసిగట్టవచ్చు. తల్లిదండ్రులు గమనించి సరిదిద్దవచ్చు అయితే ఇప్పటి తీరికలేని జీవితాల వల్ల కొందరు తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్త తీసుకోలేక పోతున్నారు. ఇక మీరు తెలిసిన అమ్మాయి విషయాన్ని పరిశీలిస్తే ఆమెలో ఉద్వేగ, ప్రవర్తనాలోపాలు ఉన్నాయని భావించాలి. దీనికి ఆమె వ్యక్తిత్వం, హార్మోన్లు కారణంగా చెప్పవచ్చు. ఆమెపై తల్లి ప్రభావాన్ని కాదనలేము. ఆవు చేలో మేస్తే దూడ గట్టున వేసుందా అన్నట్టు తల్లి ప్రవర్తన చూసి కూతరు దారితప్పి ఉండవచ్చు. ఆమెకు కౌన్సెలింగ్ చేసి కోర్కెలు తగ్గించి వివేకం కల్పించవచ్చు. మనసు మార్చి మరొక పెళ్లికి ఒప్పించవచ్చు. అయితే ఒక అబ్బాయితో వెళ్ళి పోయి మూడు నెలల కలసి ఉన్న అమ్మాయి మనసు మార్చి మరొకరితో పెళ్లి చేయడం ధర్మం కాదనిపిస్తోంది. మేజర్ అయిన అమ్మాయి ఇష్టపడిన వ్యక్తికి పెళ్ళాడవచ్చని చట్టం చెపుతుంది. భారతీయ సాంప్రదాయం ప్రకారం ఆమెకు మరొకరితో వివాహం చేయడం అనైతికం అనిపిస్తుంది. కాబట్టి ప్రేమించిన వ్యక్తికి ఇచ్చి పెళ్లి చేయండి. ❑

# కీళ్లనొప్పులు రాకూడదంటే..



ఒమెకా 3 తక్కువగా తీసుకునే వారిలో కీళ్ల బిగుసుకుపోవడం, వాపు వంటి సమస్యలు కనిపిస్తాయి. సాల్మన్, ట్రౌట్, మాక్రెల్, సార్డినెస్ వంటి చేపలు ఎక్కువగా తినాలి. వీటిలో ఒమెగా 3 ఫ్యాటీయాసిడ్స్ పుష్కలంగా లభిస్తాయి.

- ఒకవేళ మీరు శాకాహారులైతే వాలనట్స్, అవిసెలు, ఫిష్ ఆయిల్ సప్లిమెంట్స్‌ను తీసుకోవాలి.
- విటమిన్ సి ఎక్కుగా తీసుకోవాలి. స్ట్రాబెర్రీలు, ఆరెంజ్, కివి, పైనాపిల్, క్యాలిఫ్లవర్ బ్రొకోలి, క్యాబేజీ వంటివి ఎక్కువగా తినాలి.
- పండ్లు, కూరగా యలు ఎక్కుగా తినడ ల్ల ఆస్టియో ఆర్థరైటిస్‌పై పోరాడే శక్తి లభిస్తుంది.
- ధాన్యాలు, పండ్లు, కూరగయాల్లో కూడా తక్కువ ఫ్యాట్ ఉండే ఆహారా పదార్థాలను తీసుక్నుట్లయితే కీళ్లనొప్పులు వచ్చే అవకాశాలు చాలా తగ్గుతాయి.
- యాంటీ ఇనఫ్లమేటరీ మందుల్లో ఉపయెగించే కెమికల్స్ అల్లంలో ఉంటాయి. కాబట్టి అల్లంటీ ఎక్కువగా తాగాలి. ఆహారపదార్థాల్లోనూ వాడాలి. పసుపులో కూడా కీళ్లలో వాపును తగ్గించే గుణం ఉంది. ❑

# అందమైన పట్టు ప్యాంటు



గతంలో వివాహాది శుభకార్యాలకు మాత్రమే పట్టు చీరల్లో తళుక్కుమనే యువత ఇప్పుడు రిసెప్షన్, సాయంకాలం పార్టీలంటూ.. సందర్భమేదైనా.. పట్టు అందాలతో మెరిసిపోతున్నారు. బనారస్ ప్లీటెడ్ ప్యాంటు, చందేరీ టైట్‌ఫిట్ ప్యాంటు, పైథానీ సూట్ ప్యాంటు వంటివి చూడ్డానికి సంప్రదాయ లుక్‌తో ఉన్నా ఆధునిక ఫ్యాషన్‌లో భాగమవుతున్నాయి. చూడచక్కగా ఉన్న ఈ దుస్తులపై మీరూ ఓ కన్నేసేయండి మరి..














# కళ్లకు కాటుక మంచిది..



వేడుకేదైనా సొగసైన కళ్లకు కాటుక అద్దితే కానీ అలంకరణ పూర్తి అయినట్లు అనిపించదు కదా! ఇది కళ్ల అందాన్ని మాత్రమే పెంచదు. వాటి ఆరోగ్యాన్నీ సంరక్షిస్తుదని తెలుసా ?

- కాటుక కళ్లకు తేమను, చల్లదనాన్ని అందిస్తుంది. కంటిలోకి చేరిన మలినాలను తొలగించడంలోనూ సాయపడుతుంది. అయితే రసాయనాలతో చేసిన వాటిని కాకుండా సేంద్రియ రకాలనుఎంచుకోవాలి.
- సాధారణంగా సంప్రదాయ కాటుకను ఆముదంతో తయారు చేస్తారు. దీనిలో ఉండే విటమిన్ ఇ కంటి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. కనురెప్పలు ఒత్తుగా పెఇరగేలా చేస్తుంది. కంటిపై ఏర్పడే ఒత్తిడినీ తగ్గిస్తుంది.
- ఆర్గానిక్ కాటుకలో వాడే కర్పూరంలో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలుంటాయి. ఇవి మేకప్ కారణంగా కళ్లకు వచ్చే ఇన్‌ఫెక్షన్లను నివారిస్తారు.
- కంప్యూటర్ తెరను ఎక్కువగా చూడటం. చదవడం..లాంటివన్నీ కళ్లపై ఒత్తిడిని పెంచేవే. సరిగా నిద్రపోకపోయినా కళ్ల ఎర్రబడటం, ఉబ్బడం లాంటివి జరుగుతాయి. ఈ సమస్యలన్నింటికీ కాటుక పరిష్కారంలా పనిచేయడమే కాదు.కంటి కండరాలనుదృఢంగానూ మారుస్తుంది.
- ఆయుర్వేద పద్ధతిలో తయారు చేసిన కాటుకలో నెయ్యినీ ఉపయోగిస్తారు. ఇది కంటి కింద నల్లటి వలయాలను దూరం చేస్తుంది. ❑

# మీ దుస్తులు భద్రమేనా !

అమ్మాయిల మనసుకు నచ్చిన దుస్తులను ఖరీదెంతైనా కొనేస్తుంది. తీరా రెండుసార్లు ఉతికేసరికి పాడైపోయాయంటూ పక్కన పడేస్తుంది. దుస్తుల మన్నిక మన వాడకంపై కూడా ఆధారపడి ఉంటుందంటున్నారు నిపుణులు.

డ్రెస్ కొనేటప్పుడు దాన్ని శుభ్రపరిచే విధానాన్ని సూచిస్తూ ట్యాగ్ ఉంటుంది. కొన్నింటికి ఐరన్, డ్రైయిన్ ఎలా చేయాలో కూడా ప్రింట్ కనిపిస్తుంది. అలాంటి వివరాలు లేకపోయినా కొనేటప్పుడు వాటినెలా శుభ్రం చేయాలో అడిగి తెలుసుకోవాలి. కొన్నిరకాల దుస్తులను వాషింగ్‌మెషిన్‌లో వేయకూడదు. అలాగే మురికి పోతుందని తెలుసు కాటన్ దుస్తులు లేదా దుప్పట్లను వేడినీటిలో నాబెడుతుంటాం.



కొన్నిరకాల వస్త్రాలను చన్నీళ్లతోనే ఉతకాల్సి ఉంటుంది. వీటిని పాటిస్తేనే దీర్ఘకాలం మన్నుతాయి.

- మరక పడితే.. వివాహాది శుభకార్యాలు, పండుగలకు ధరించే ఖరీదైన దుస్తులపై అనుకోకుండా మరకలు పడతాయి. వెంటనే మొత్తం డ్రెస్ లేదా చీరను వాష్ చేయడానికి సిద్ధపడకూడదు. మరక ఉన్న ప్రాంతాన్ని మాత్రం స్టెయిన్ రిమూవర్‌తో ముందుగా శుభ్రం చేయడానికి ప్రయత్నించాలి. ఆ తర్వాత దుస్తులకు తగినట్లుగా వాషింగ్ మంచిది. లేదంటే మొత్తం వస్త్రమంతా రసాయనాలు లేదా డిటర్జెంట్‌బారిన పడే ప్రమాదం ఉంది. దీంతో మన్నిక తగ్గుతుంది.
- కలిపి కాకుండా .. చున్నీ, దుపట్టా, షాల్స్, టాప్స్‌లో కొన్ని రకాల ఉతికే ప్రతిసారీ రంగు దిగుతూనే ఉంటాయి. అన్నింటినీ కలిపి ఒకేసారి ఉతికితే ఒక వర్ణం మరొకదానికి అంటే ప్రమాదం ఉంది. అందుకే వర్ణాలను కలిపి లేదా విడివిడిగా ఉతకడం మంచి పద్ధతి.

సర్దడంలో.. వార్డ్‌రోబ్‌లో దుస్తులను కిక్కొరిసినట్లుగా కాకుండా గాలి తగిలేలా సర్దితే ఎక్కువ రోజులు మన్నుతాయి. బరువుగా ఉండే పార్టీవేర్స్, సూట్స్, బ్లేజర్స్ వంటి వాటిని దీర్ఘకాలం హ్యాంగర్‌లకు తగిలించి ఉంచేస్తే కొంతకాలానికి సాగిపోయినట్లుగా వాటి ఆకారాన్ని కోల్పోతాయి. హ్యాంగర్ హుక్ ఉన్నచోట వస్త్రం బలహీనమై చిరిగే ప్రమాదం ఉంది. ఇక పట్టుచీరలు, ఫ్యాన్సీ చీరలనుంచడానికి ఇప్పుడు ప్రత్యేకంగా కవర్లు దొరుకుతున్నాయి. అలాగే పట్టుచీరలెక్కువ కాలం మన్నికగా ఉండాలంటే మెత్తని కాటన్ వస్త్రంలో చుట్టి భద్రపరిస్తే చాలు. ❑




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot No.37, 38 Industrial Estate, Ramanjaneyapuram, Kadapa-516002. Phone : 2764 4999. Fax: 040-27642512, RNINo. 64846, Editor : *Damerla Sai Baba, *responsible for selection of news under the PRB Act.